శ్రీ ఎం. కోదండరెడ్డి.- ఈ విషయం ఆ జిల్లాలో ఉన్న అన్ని స్టూడెంట్ ఆర్గనైజేషన్స్ కండెమ్ చేశారు. ప్రదర్శనలు చేశారు. ప్రభుత్వ దృష్టికి తెచ్చారు ఫస్ట్ సెప్టెంబర్‌న ఈ ఇన్సిడెంట్ జరిగింది. ఈ రోజు 13వ తేదీ. ఏ చర్య ఇంతవరకూ తీసుకోలేదు. ఒక సందర్భంగా నేను గుంటూరు వెళ్లాను. వెళ్లినప్పుడు ఈ విషయం గురించి, అమ్మాయి మరణం గురించి, జరిగిన అన్యాయం గురించి నా దృష్టికి వచ్చింది. ఆ కళాశాలలో ఎన్నో సంవత్సరాల నుంచి జరుగుతున్న అన్యాయాలను పట్టించుకునేవారు లేరు. ఎస్.కె ఆర్.డి.ఆర్. కళాశాల ప్రిన్సిపల్ అధికారం మా చేతిలో ఉంది, మేము ఏమయినా చేస్తామని గర్వంగా మాట్లాడుతూ ఈ రకంగా బెదిరిస్తున్నారు. ఇప్పుడే కాదు, పూర్వం కూడా ఆ కళాశాలలో ఎన్నో ఇలాంటి సంఘటనలు జరిగాయి. పేపర్ కటింగ్స్ తమకు పంపిస్తున్నాను. స్టూడెంట్స్ ఆర్గనైజేషన్స్ స్పందించారు. ఇప్పటివరకూ ఆ జిల్లాలో ప్రదర్శనలు, ధర్నాలు చేశారు. కళాశాల మేనేజ్‌మెంట్‌కు చెప్పారు. వారు పట్టించుకోలేదు. దీనిని న్యాయం చేయమని తమరిని కోరుతున్నాను. ఈ రకంగా అమాయకురాలైన అమ్మాయి భవిష్యత్తు ఉన్న అమ్మాయి ప్రాణం పోవడం జరిగింది. ఆ అమ్మాయి డైరీలో ఈ బాధలన్నీ భరించలేక చనిపోతున్నానని వ్రాసుకుంది. ఆ అమ్మాయిని టీజింగ్ చేసేవారట. సురేంద్రనాథ్, చంద్రబాబు అన్న ఇద్దరు విద్యార్థులు రెండు సంవత్సరాలుగా జడపట్టి లాగడం, రాళ్లు వేయడం, హాస్టల్‌లో ఉన్నా, బయటకు వెళ్లినా, తల్లిదండ్రుల దగ్గరకు పోవడానికి బస్‌లో ప్రయాణం చేస్తున్నా ఎక్కడ పడితే అక్కడ టీజ్ చేశారు. అవమానం చేశారు. ఆ అవమానం భరించలేక ప్రిన్సిపాల్‌కు చెప్పినా వారు పట్టించుకోలేదు. అందువల్ల ఈ అఘాయిత్యానికి తలపడింది. అందువల్ల తమరికి మనవిచేసేది కేసు రిజిస్టర్ చేసి దీని వెనుక ఎవరయితే ఉన్నారో ఆ ప్రిన్సిపాల్‌గారిపైన,

విద్యార్థులపైన కఠినమైన చర్య తీసుకుని, చట్టపరంగా కేసు నమోదు చేయించి పంపించే చర్య తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ పేపర్ కటింగ్స్ తమకు పంపుతున్నాను.

(పేపర్లు అధ్యక్షుల వారికి అందజేయడమైనది).

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది ఇంవార్మెంట్ విషయం. హోం మినిస్టర్‌గారిని చెప్పమనండి. అమాయకురాలైన అమ్మాయి ప్రాణాలు పోయాయి.

మిస్టర్ స్పీకర్:- ఇటీజ్ లెఫ్ట్ టు ది మినిస్టర్.

శ్రీ ఎ. మాదవరెడ్డి:- అధ్యక్షా, తమరు ఇంవార్మెంట్ విషయం అని చెప్పిన దానికి స్పందించి చెబుతున్నాను. సంబంధిత అధికారులతో మాట్లాడి సమాచారం తెప్పించుకొని తగిన యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- ప్రిన్సిపాల్‌గారిమీద చర్య తీసుకుంటారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇందులో ఎవరికి సంబంధం ఉంటే వారిపైన చర్య తీసుకుంటాము.

శ్రీ వి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్త ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ జనవరిలో అధికారంలోకి వచ్చాక జీవిత ఖైదీలకు సంబంధించి మా విజ్ఞప్తి మన్నించి జి.ఓ.ఎం.ఎస్.నెం. 194, 195 - 30.6.95న ఇష్యూ చేశారు. ఆనాడు శాసనసభలో వేదికమీద చర్చ జరిగిననాడు రామారావుగారు నాయకత్వంలో ఉన్నారు. అప్పుడు విజ్ఞప్తి చేసిన సందర్భంగా స్పందించారు. రెమిషన్‌తో కలిపి 10 సంవత్సరాలు జైలు జీవితం పూర్తిచేసిన వారికి అలాగే 65 సంవత్సరాలు నిండి ముసలి వయసులో నయం కాని జబ్బులతో ఎవరైతే ఉంటారో అటువంటి వారిని విడుదల చేయమని, వారికి క్షమాభిక్ష పెట్టమని విజ్ఞప్తి చేశాము. ప్రభుత్వం స్పందించి జి.ఓ. తెచ్చింది. అన్‌ఫార్చ్యునేట్లీ ఇతర అనేక విషయాలలో క్రింద అధికారులలో ఎలా స్పందన లేదో అదే విధంగా ఈ జి.ఓ. విషయంలో కూడా స్పందన లేకుండా పోయింది. హైకోర్టు 16.2.95న తీర్పు ఇచ్చింది. ఎయచేసి మంత్రిగారిని నోట్ చేసుకోమని కోరుతున్నాను. 17.1.95న జి.ఓ. 3,4 కు సంబంధించి హైకోర్టుకు ఖైదీల పక్షాన వెళితే ఖైదీలకు అనుకూలంగా రెమిషన్‌తో కలిపి 10 సంవత్సరాలు జీవిత శిక్ష అనుభవించిన వారిని విడుదల చేయాలని హైకోర్టు ఆర్డరు ఇచ్చింది.

10.20 ఉ. | కాని, దురదృష్టవశాత్తూ అమలు చేయడంలేదు. కొత్త జీ.వోలు, ఇన్‌ది లైట్ ఆఫ్‌ది హైకోర్టు జడ్జిమెంటు ఇంప్లిమెంటు చేసి వుంటే కొన్ని వందలమంది ఖైదీలు ఎవరు అయితే 10 ఏళ్ళు, 7 ఏళ్ళు శిక్షలు అనుభవించినవారు, అలాగే 65 ఏళ్ళు, 70ఏళ్ళ వయస్సు వచ్చినవారు విడుదల అయి బాహ్య ప్రపంచంలో నిజమైన జీవితాన్ని గడిపేవారు. వారికి అవకాశం దొరికింది. దీనికి సంబంధించిన వారు కొన్ని వందలమంది వున్నారు. హైకోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వ్యవహరించలేదు. ఇప్పుడు చంద్రబాబుగారి నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడింది. మరొకసారి మీద్వారా

వారికి అప్పీలు చేస్తున్నాను. హైకోర్టు జడ్జిమెంటును దృష్టిలో పెట్టుకుని మీరు జీవోలను ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నించాలి. రెమిషన్‌తో సహా కొన్ని వందల మంది జీవిత ఖైదీలు ఏ జైళ్లలోనైనా వున్నా మానవతా దృక్పథంతో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అవకాశం కల్పించిన వారవుతారు. నాకు తెలిసినమేరకు యీ ప్రభుత్వం స్పందించాలి. ముఖ్యమంత్రిగారిని కూడా అడుగుతున్నాను. ఆయన సభలో వుంటే బాగుండె. దురదృష్టవశాత్తూ వారు లేరు. అయినాసరె, హోంమినిస్టరుగారు, సీనియర్ మినిస్టర్లు ఉన్నారు. వారు అయినాసరే చెప్పాలి. నేను పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. మెమొరాండం ముఖ్యమంత్రిగారికి కూడా ఇచ్చాము. హౌసుద్వారా, మీద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. హైకోర్టు తీర్పును జీవోలను (నెం. 194-195) ఇంప్లిమెంటు చేయడానికి, రెమిషన్‌ను కూడా కలిపి శిక్షను ఆలోచించడానికి ప్రయత్నం చేయాలని హోం మినిస్టరుగారిని, ప్రభుత్వాన్ని తిరిగి కోరుతున్నాను. ఐ వాంట్ సమ్ రియాక్షన్ ఫ్రంది గరవ్నమెంటు.

శ్రీ ఎ. మాధవరెడ్డి.– గౌరవ నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా ప్రభుత్వం ఇచ్చిన జీవోలు హైకోర్టు ఆర్డర్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నీ పరిశీలించి లీగల్ ఆఫీసర్లతో డిస్కస్ చేసి తప్పకుండా న్యాయం చేస్తాము.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:– అన్నీ తప్పకుండా పరిశీలిస్తామంటున్నారు.

శ్రీ ఎ మాధవరెడ్డి:– తప్పకుండా పరిశీలిస్తాము పారిపోయేవారం కాదు. మాట నిలబెట్టుకుంటాము.

శ్రీ పి [illegible]నార్ధన్‌రెడ్డి:– [illegible] కు 130 శాసనసభ్యులున్నా మేము 5 సంవత్సరాలు పరిపాలించాము. [illegible]రికి ప్రజ[illegible] 20 [illegible] ఎన్నుకుని, మీరు అధికారం చేయండని 5 సంవత్సరాలకు చే[illegible] [illegible]గుకుడు అని రామారావును ఇంటికి పంపించి యీ [illegible] గురించి మాటలు చెప్పుతున్నారా? 5 ఏళ్ళు మేము పరిపాలించాము. మీరు 5 ఏళ్ళలో 9 మాసాలు నిండకుండానే ఏమైందో ఏమో – అబార్షన్ అయిందో, ఏమైందో గాని నాకు తెలియదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవ శాసనసభ్యులు, జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు మేము ప్రజాస్వామ్య పద్ధతిలో...

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఓపిగ్గా వుండాలని హోం మినిస్టరుగారికి చెప్పండి. కోదండరెడ్డిగారు జీరో అవర్‌లో రెయిజ్ చేయడం జరిగింది. రాధికారెడ్డి అనేటక అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం, అందుకు కొంతమంది బాధ్యులు అని – శ్రీ పి. సురేందర్, శ్రీ చంద్రబాబు అనే వ్యక్తులు బాధ్యులని చెప్పడం జరిగింది. అది ఫస్టు సెప్టెంబరునాడు జరిగినా ఇప్పటివరకూ ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేదు. నాగేశ్వరరావుగారు అడిగిన దానికి కూడా చెప్పడంలేదు. మీద్వారా ఏమిటంటే యీ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. వుంటే, అక్కడ ఉన్న విద్యార్థులను కాపాడాలంటే, దానిపై [illegible]

చేయించండి? విషయం బయటపడుతుంది. మీరు ఎంక్వయిరీ వేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు. ధైర్యం వుంటే ఎంక్వయిరీ వేయండి? మీరు బాధ్యులైన వారిని రక్షిస్తున్నారు. సిబిసిఐడి ఎంక్వయిరీ పెట్టమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– శ్రీ జనార్ధనరెడ్డిగారు యీ ప్రభుత్వం న్యాయం చేయడం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నది. ఇది జీరో అవర్. నేను కూడా సమస్యల దృష్టికి తీసుకు వస్తున్నాను. వెంటనే సరైన సమాధానం సమాచారం లేదు. తెప్పించుకుని తగిన న్యాయం చేస్తాను. ఒకసారి గుర్తుంచుకోవాలి. వారు 5 సంవత్సరాలు ప్రభుత్వంలో ఉన్నారు. జీరో అవర్‌లో కన్‌సరన్డ్ మినిస్టరు ఎప్పుడూ లేడు. ఎప్పుడూ లేరని గుర్తుంచుకోవాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సభకు రేపు తెలియచేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:– జీరో అవర్‌లో ఎప్పుడు అయినా జనార్ధనరెడ్డిగారూ కూర్చున్నారా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి–:– జవాబు చెప్పమనండి. దయచేసి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. ఇది సీరియస్ ఇష్యూ. వేరే విద్యార్థులు లీవు పెట్టి వెళ్లిపోయారు సార్. రేపు అయినా సరే చెప్పండి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మీరు కూడా 5 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. అయినా యీ ప్రభుత్వం పనిచేయాలనే ఆలోచనతో వున్నది. న్యాయం చేయాలనే ఆలోచనతో ఉంది. శ్రీ కోదండరెడ్డి, శ్రీ పి. నాగేశ్వరరావుగారు చెప్పిన తరువాత వివరాలతో సహా సమాచారం తెప్పించుకుని తగిన న్యాయం చేస్తానని చెప్పాను. దానిమీద పొలిటికల్ స్పీచ్ ఎందుకు చెప్పాలి. 5 సంవత్సరాలలో ఐదుగురు ముఖ్యమంత్రులు మీరు మార్చుకున్నారు. మా గురించి మాట్లాడకూడదు. ప్రజాస్వామ్య పద్ధతిలో మేము ముఖ్యమంత్రిని ఎన్నుకున్నాము. మీరు సీల్డు కవరు వస్తే ఎన్నుకునే పద్ధతి ఉంటే, అవన్నీ మర్చిపోయి మాట్లాడితే ఎట్లా?....మేము న్యాయం చేస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– 9 నెలలకే ఒక ముఖ్యమంత్రి మారారు. నాలుగు నెలలకు ఇంకో ముఖ్యమంత్రి అవుతాడో రేపు అవుతాడో తెలియదు. మళ్లీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఏ ముఖ్యమంత్రి వుంటారో?... రేపు చెప్పమనండి, మీద్వారా కోరుతున్నాను. ఇది ఇంపార్టెంటు ఇష్యూ.

మిస్టర్ స్పీకర్:– ఫస్ట్‌థింగ్ టుమారో.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– దానిమీద స్టేట్‌మెంటు ఇస్తాను మీకు...

(ఇంటరప్షన్స్)

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):– ఇప్పుడు, వ్యవసాయ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్‌మెంటువారు మా సత్తెనపల్లి ఏరియాలో ఎంటియు 2067 రకం విత్తనాలను

సరఫరా చేశారు. యీ విత్తనాలు అనేక గ్రామాలలో మొలకెత్తలేదు. ఒకటి, పెద్ద మక్కెన, లక్కరాజుపేట, గార్లపాలెంలలో రైతులు ఆందోళన చేయడం జరిగింది. ఈ విత్తనాలు కొన్న రైతులు భారీ నష్టానికి గురైనారు. విత్తనాలు మొలకెత్తనందువలన పంట నష్టం విపరీతంగా జరిగింది. దీనిని కలెక్టరుగారి దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. అయినప్పటికీ ఏరకమైన చర్యలు తీసుకోలేదు. అందుకని ఏరకమైన చర్యలు తీసుకుంటా రనేది ఒకటి, రెండవది, గవర్నమెంటు ఏమైనా నష్టపరిహారం చెల్లిస్తుందా? జవాబు యివ్వాలని కోరుతున్నాను.

వ్యవసాయశాఖమంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):- నోట్ చేసుకున్నాను. వివరాలు యిస్తే తప్పకుండా తగిన చర్య తీసుకుంటాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, యిది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన విషయం. అందులో నెంబరు టు ఎవరో తెలియదు ఇంకా. ఎవరు నోట్ చేసుకుంటారు? మా కోరిక ఏమిటంటే, ముఖ్యమంత్రిగారి దృష్టికి పోవాలి. అధ్యక్షా, నూతన, ఆర్థిక సరళీకృత విధానంవల్లగానీ, అదేవిధంగా డిస్ఇన్వెస్ట్మెంటు ఇన్ పబ్లిక్ సెక్టార్వల్లగాని ప్రైవెటైజేషన్ ఆఫ్ పబ్లిక్ సెక్టారువల్లగాని ప్రభుత్వరంగ సంస్థల్లో కొన్ని మూతపడ్డాయి. కొన్ని మూత పడబోతున్నాయి. ఆ మేరకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మూతపడ్డ సంస్థల్లో రిపబ్లిక్ ఫోర్జు, ఎ.పి. మెరిన్ అండ్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్, (ఎలక్ట్రానిక్స్) ఆల్విన్ వాచ్ డివిజన్, ఇవన్నీ మూతపడ్డాయి. కొన్ని మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. దీనివల్ల వేలాదిమంది ఉద్యోగస్థులు బజారులో పడే ప్రమాదం ఉన్నది. ఈనాడు లక్షలాది మంది ప్రజలు నిరుద్యోగానికి బలి అయ్యేటటువంటి ప్రమాదకర వాతావరణం ఆంధ్ర రాష్ట్రంలో వున్నది. వీరందరినీ రిహాబిలిటేట్ చేయాలి. మళ్ళీ వీరికి ప్రభుత్వ ఉద్యోగంలో గాని, ఇతర ప్రైవేటు సంస్థల్లోగాని ఉద్యోగాలు కల్పించాలి. ఒక చట్టం ఉన్నది. ఎ.పి. స్టేట్ రెగ్యులేషన ఆఫ ఎప్పాయింటుమెంట్సు ఇన పబ్లిక్ సర్వీసెస్ అండ రిహాబిలిటేషన్ ఆఫ్ స్టాఫింగ్ పాటర్న్ ఏక్టు ఆఫ్ 1994.

10.30 ఉ. ఈ యొక్క సెక్షన్ 4 వలన డిస్ప్లేస్ కాబడిన ఎంప్లాయీస్ను పరిరక్షించడానికి ప్రభుత్వోద్యోగాలు యివ్వడానికి అవకాశం లేకుండా పోతోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజాజీగారు సెప్టెంబర్ 5, 1995నాడు ఒక క్లారిఫికేషన్ యిస్తూ మెమోను యిష్యూ చేశారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ నుండి సంబంధిత అధికారులకు ఆ మెమో యిష్యూ చేయబడింది. ఆ మెమోలో యాక్ట్లోని సెక్షన్ 4 ప్రకారం డిస్ప్లేస్ ఎంప్లాయీస్ను ఎవరినీ ప్రభుత్వంలో గానీ, ప్రభుత్వరంగ సంస్థలలో గాని తీసుకోవడానికి వీలులేదు అని పేర్కొనడం జరిగింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ద్వారా రిక్రూట్ అయ్యే వ్యక్తులకు వర్తించే నిబంధనలే వీరికి కూడా వర్తింపచేయాలని మెమో ఇచ్చారు. అందువలన యాక్ట్లోని సెక్షన్ 4 ను సవరిస్తూ మరో చట్టం లేదా సవరణ ఈ శాసనసభలో చేస్తే తప్ప, ఈ విధంగా డిస్ప్లేస్ అయిన ఎంప్లాయీస్ను ప్రభుత్వం ఉద్యోగాలలోకి తీసుకోవాలన్నా, తీసుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ఇది చాలా ప్రధాన విషయం. ఎవరైతే లక్షలాదిమంది ఉద్యోగులు ప్రభుత్వ రంగ

సంస్థల నుండి, సిక్ యూనిట్స్ నుండి తీసివేయబడ్డారో, తీసివేయబడుతున్నారో, ఆ కుటుంబాలలోని వ్యక్తుల బాధ వర్ణనాతీతంగా వుంది· వారి భవిష్యత్తు ప్రశ్నార్థకమయినా, అగమ్యగోచరంగా ఉంది· కాబట్టి వెంటనే ఈ విషయంలో స్పందించి చట్టానికి సవరణ తీసుకురావలసిందిగా కోరుతున్నాను· డిస్ప్లేస్డ్ ఎంప్లాయీస్‌ను ఉద్యోగాలలోకి తీసుకోవాలంటే ఆ సవరణ చేసిన తరువాత మాత్రమే సాధ్యమవుతుంది· సవరణ ద్వారా మాత్రమే వారిని రిహాబిలిటేట్ చేయడానికి వీలవుతుంది· ఆ యొక్క ఉద్యోగుల భవిష్యత్తుకు సంబంధించి అశోకగజపతిరాజుగారు సరియగు సమాధానం చెప్పి ప్రజల్లో నమ్మకం కలిగించాలని కోరుతున్నాను· రాష్ట్ర శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో జీరో అవర్‌లో ఒక అంశం ప్రస్తావనకు తీసుకురావడం జరిగినప్పుడు, సంబంధిత మంత్రిగారు స్పందించి తగు సమాధానం యివ్వవలసిందిగా కోరుతున్నాను· శాసనసభ ద్వారా మంత్రిగారు స్పష్టమైన హామీ యివ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను·

Sri P. Ashok Gajapahi Raju:- Speaker Sir, my friend Mr. Vidyasagara Rao has raised a very important point. Our industrial policy is still under finalisatior. If there are any more suggestions from his or if any other Member would like to give any suggestions, they are most welcome to give them in writing. We will consider them. We will formulate the policy and come back to this House.

Sri Ch. Vidyasagar Rao:- No, Sir, my point is not that, Sir. అధ్యక్షా, ఆ యిండస్ట్రియల్ పాలసీ గురించి చెప్పమనండి· మనమే రిక్రూట్‌మెంట్ విషయంలో చట్టం తెచ్చాము· సెక్షన్ 4 దానికి అవరోధంగా ఉంది· అందువల్ల దాన్ని సవరించాలి· It is a fact on record.

Sri P. Ashok Gajapathi Raju:- I understand that point also. It is very sensitive point. It affects the weaker sections. We will have to think about it.

Sri Ch. Vidyasagar Rao:- You must give assurance to the lakhs of people.

Sri P. Ashok Gajapathi Raju:- We will not be removing the reservations. Please do not think that. It is a sensitive point. We will discuss and come back.

Sri Ch. Vidyasagar Rao:- Will you please convene a meeting in the Hon'ble Chief Minister's Chamber?

Sri P. Ashok Gajapathi Raju - Sir, through you I request all the Hon'ble Members to give in writing what all the suggestions they want to make. If you want to arrange a meeting also we will arrange. There is no problem on that.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, తమద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇది లక్షలాది మంది జీవితాలకు సంబంధించిన విషయం కనుక మంత్రిగారిని హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను. చట్టంలోని నిబంధనల లోపం వల్ల వారిని తీసుకోలేకపోతున్నారు. దాన్ని సవరించాలి. You are interested to take them. But because of Section 4 confusion is created. I request you to please convene a meeting with the Floor Leaders.

Sri P. Ashok Gajapathi Raju:- It will be done.

Mr. Speaker:- One announcement please. There is a dispute with regard to a word used by the Minister for Legislative Affairs, i.e., xxx as to whether it is parliamentary or unparliamentary. I am to inform the House that after verification I will expunge if it is xxx unparliamentary.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, please give me an opportunity of withdrawing the word, instead of expunging it. I have been a longstanding parliamentarian. In the heat of the moment if I said something, I want to withdraw it with your kind permission.

Mr. Speaker:- If it is withdrawn, there is no question of expunction.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I withdraw the word.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్ష మహాశయా, ముఖ్యమంత్రిగారు హౌస్‌లో లేరు. కనీసం ఫైనాన్స్ మినిస్టర్‌గారయినా నోట్ చేసుకుంటే బాగుంటుంది. హైదరాబాదు నగర కార్పొరేషన్‌కు కమీషనర్ కానివ్వండి, స్పెషల్ ఆఫీసర్ కానివ్వండి గత మూడు నెలలుగా లేరు. మొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రెస్ కాన్ఫరెన్సులో వారిని నియమిస్తామని ప్రకటన చేశారు. కేవలం కమీషనర్‌గారిని నియమించినంత మాత్రాన సరిపోదు ఎం.సి.హెచ్.లో ఫండ్స్ లేవు. అందువల్ల సరిపడనంతగా ఫండ్స్ రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు సరిపడ ఫండ్స్ కూడా లేవు. ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్ కొరకురు. 100 కోట్లు యివ్వడానికైనా సిద్ధంగా వున్నట్లుగా ఎనౌన్స్ చేశారు

xxx Withdrawn by the Minister.

ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్‌కొరకు కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అధారిటీ ఉంది. గత ఒక సంవత్సరంగా అక్కడ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి అపాయింట్‌మెంట్స్ లేవు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రిటైర్ అయిన తరువాత ఆ స్థానాన్ని యింకా భర్తీ చేయలేదు. కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల కొరత కారణంగా మూతపడే స్థితిలో ఉంది. ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్ పని ఆగిపోయి వుంది. యం.సి.హెచ్. కి సరిపడ నిధులు రిలీజ్ చేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా కులీ కుతుబ్‌షా అథారిటీకి మంచి కార్యదక్షతగల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ను నియమించి, ఆగిపోయిన పనులను ప్రారంభించడం కోసం తక్షణమే రు. 10 కోట్లు రిలీజ్ చేయవలసిందిగాను, ఇందుకు సంబంధించి హౌస్‌లో ప్రకటన చేయవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

Sri P. Ashok Gajpathi Raju:- Speaker Sir, the suggestions made by the Hon'ble Member are noted. We will be attending to them immediately.

Sri Asaduddin Owaisi:- Hon'ble Speaker Sir, our party very much welcomes the Hon'ble Chief Minister's statement made yesterday that he was going to appoint a Special Officer to oversee the development of the Old City. Sir, there is a representation of minorities in the Police force as well as in various Departments of the Government. The previous Leader of the House said on the Floor of the House that the cases, against minority people booked in 1990-91 and the cases against minority people who were innocent and booked under TADA will be reveiwed immediately and the cases against them would be closed. So far no concrete policy has come out. I request the Hon'ble Home Minister to make sure that the cases which were booked during communal riots in 1990-91 are closed. Sir, the Central Government has recommended that a TADA Revies Committee will be formed and that Committee will review the cases, and that innocent people will be released. I request the Hon'ble Home Minister to make sure that this is done and if possible to make a statement also on this point.

Sri A. Madhava Reddy:- Noted, Sir.

Mr. Speaker:- He has noted down.

Sri Asaduddin Owaisi:- Last time also it was noted, Sir.

Mr. Speaker:- Now a new Minister has come. Personality has changed.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- అధ్యక్షా, ఇది హోం శాఖామంత్రిగారికి సంబంధించిన విషయం. అధ్యక్షా, నిన్న నేను సభలో గన్‌మెన్ విషయం ప్రస్తావించి, శాసనసభ్యులకు రక్షణ కల్పించవలసిందిగా తమరిని కోరాను. "కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక కూడా ఊడిందట" అన్న విధంగా పరిస్థితి తయారయింది. నిన్న శాసన సభ నుండి నేను బయటకు వస్తూ ఉంటే మా గన్‌మెన్ చేతిలో వెపన్ కనబడలేదు. వెపన్ ఎందుకు లేదు అని నేను అడిగితే చిన్న వెపన్ యిచ్చినట్లుగా అతడు నాకు చెప్పాడు. అతనికి 9 యం.యం. పిస్టల్ ఇచ్చారట. యస్.పి.గారిని క్లారిఫికేషన్ అడిగితే కరీంనగర్‌లో ఒక గన్‌మెన్ దగ్గరినుండి తుపాకిని దుండగులు ఎత్తుకుపోయారని, అందుకని చిన్న వెపన్స్ యిచ్చినట్లుగా తెలిపారు. రేపటి నుండి చిన్న వెపన్స్ కూడ తీసివేసి లాఠీలు యిచ్చే పరిస్థితి వస్తుందేమో. నాకేమీ అర్థం కావడం లేదు. దయచేసి నాకు రక్షణ కల్పించవలసిదిగా కోరుతున్నాను.

10.40 ఉ. | నాకు ఇచ్చిన గన్‌మ్యాన్‌కు తిరిగి 9 ఎం.ఎం. వెపన్ ఇవ్వాలని, తద్వారా నాకు రక్షణ కల్పించాలనే ఆ బాధ్యత మీమీద ఉందని గుర్తు చేస్తున్నాను. ఇప్పటికే మాకు ఇచ్చిన సెక్యూరిటీని తగ్గించినా, ఉన్న సెక్యూరిటీతో సంతృప్తి పడి ప్రజల దగ్గరకు వెళ్ళుతున్నాం. ఇప్పుడు ఈ పెద్ద వెపన్ కూనడ తీసివేస్తే, మాకు రక్షణ ఎట్లా? దయచేసి మాకు తగుస్థాయిలో రక్షణ కల్పించవలసిందిగా మీద్వారా మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు దామోదర్‌రెడ్డి కాకుండా ఇతర శాసనసభ్యులు, ప్రతిపక్ష నాయకులు గతవారం రోజుల నుండి రక్షణ కొరకు కోరుతున్నారు. వారి కోరిక మేరకు ముఖ్యమంత్రిగారు కూడ సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. అవసరాన్ని బట్టి ఏయే వెపన్స్ ఇవ్వాలో వాటిని తప్పకుండా ఇచ్చి, గౌరవ శాసనసభ్యులందరికీ రక్షణ తప్పకుండా కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియచేసుకొంటున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపూర్):- అధ్యక్షా, 10వ తేదీ, ఆదివారం నర్సాపురం డిపోకు చెందిన బస్సు ఓ.ఎన్.జి.సి. క్రేన్ ఢీకొన్న ప్రమాదంలో 11 మంది మరణించడం జరిగింది. మరణించిన వారికి ప్రభుత్వం 50వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, 50 వేల రూ.లను లక్ష రూపాయలకు పెంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఆ ప్రమాదంలో బస్ డ్రైవర్ కూడ మరణించాడు. అతని కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కూడ కల్పించి, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని, అదే విధంగా గాయపడిన వారికి కూడ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, బస్ కండక్టర్ కూడ తీవ్రంగా గాయపడ్డాడు కాబట్టి, అతనికి న్యాయం చేకూర్చాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, we have made a note of that suggestion. Whatever can be done will be done.

Mr. Speaker:- All papers are deemed to have been laid on the Table of the House.

సభా సమక్షములో ఉంచిన పత్రాలు

<u>A.P. Prohibition (Amendment) Ordinance, 1995</u>

A copy of the Andhra Pradesh Prohibition (Amendment) Ordinance, 1995 (A.P. Ordinance No. 12 of 1995), as required under Clause 2(a) or article 213 of the Constitution of India.

<u>A.P. Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953</u>

A copy of the amendments made to "Members of A.P. State Legislature (Provision of accommodation) Rules, 1974" issued in G.O.Ms.No. 59, Legr. (Hostels) Dept. dt. 17.7.1995, as required under Section 13(3) of A.P. Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

ప్రభుత్వ బిల్లులు

1· 1995, ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధం (సవరణ) బిల్లు·

Mr. Speaker:- I request the Minister foro Revenue to move the Motion for leave to introduce the A.P. Prohibition (Amendment) Bill, 1995.

Sri T. Devender Goud(Deputising the Chief Minister):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition (Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Padesh Prohibition (Amendment) Bill, 1995."

(Pause)

The motioin was adopted and the Bill was introduced.

## 2. 1995, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (మూడవ సవరణ) బిల్లు.

Mr. Speaker:- I request the Minister for Municipal Administration to move the motion for leave to introduce the A.P. Municipal Laws (Third Amendment) Bill, 1995.

Sri T. Seetharam:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1995."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1995."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## అర్జీల సమర్పణ

శ్రీ టి. త్రిమూర్తులు (రామచంద్రాపురం):- అధ్యక్షా, రామచంద్రపురం మున్సిపాల్టీకి చెందిన టీచర్స్ 27వ తేదీనుండి నిరాహారదీక్ష చేయబోతున్నట్లుగా నోటీసు ఇచ్చారు. వారి సమస్యలను 1994వ సంవత్సరం నుండి ప్రభుత్వ దృష్టికి చాలాసార్లు తీసుకొని వచ్చినా, వారికి ఏ రకమైన సమాధానం ప్రభుత్వం చెప్పకపోవడం చేత, వారు నిరాహారదీక్ష చేయబోతున్నట్లుగా నోటీసు ఇచ్చారు. దయచేసి వారు నిరాహారదీక్ష చేపట్టకముందే, మీరు, ముఖ్యమంత్రిగారు వారి సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ అందచేశారు).

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ వెస్ట్):- రాష్ట్రంలోగల మున్సిపాల్టీల్లోనూ, కార్పొరేషన్ల్లోనూ పనిచేసే పారిశుధ్య పనివారి సేవలను ప్రభుత్వం ఉపసంహరించినందువల్ల, రాష్ట్రంలో పారిశుధ్యం లోపించి, అనారోగ్య పరిస్థితులేర్పడ్డాయి. అలాగే, గతంలో రిటైర్ అయిన పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులనే, వారసత్వంగా ఉద్యోగంలో తీసుకొని, పనిచేయించే సాంప్రదాయం ఉండేది. అయితే ప్రభుత్వం ఆ ఉత్తరువులను ఇటీవలనే ఉపసంహరించినందున పారిశుధ్య విభాగంలో కొత్తగా ఉద్యోగంలో చేరే అవకాశం లేక అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం క్షీణించి చాల ఇబ్బందికర పరిస్థితులేర్పడ్డాయి. దీనిమీద మీరు తక్షణే చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతున్నారు.

(పిటీషన్ అందచేశారు).

## రూలు–304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు:
## (1) హైదరాబాదు నగరంలో 08–09–1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ పి. నాగేశ్వరరావు.– అధ్యక్షా, మన హైదరాబాద్ నగరం గురించి, దాని చరిత్ర గురించి మన అందరికీ తెలుసు. భాగ్యనగరంలో భిన్న మతాల వారు ఉన్నప్పటికీ, పదుల సంవత్సరాల నుండి ఏ పండుగలు వచ్చినా, చాల ప్రశాంతంగా, ఎవరి పండుగలు వారు జరుపుకొంటూ ఉండేవారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌లు అందరూ భాయి–భాయి అంటూ కలిసిమెలసి ఉండేవారు. 1960–61 సంవత్సరంలో నేను ఇక్కడ లా చదువుతున్నప్పుడు అందరూ, అన్ని మతాల వారు కలిసిమెలసి తిరిగిన పరిస్థితిని చూశాను. హిందూ, ముస్లింల మధ్య చాల ఐక్యత, సామరస్యం ఆనాడు ఉండేది. సార్, దురదృష్టవశాత్తు, 1980వ సంవత్సరం నుండి కొంతమంది ఈ ఇరువర్గాల మధ్య మనస్పర్థలు తీసుకొనివచ్చే ప్రయత్నాలు చేశారు.

గణేష్ నిమజ్జనం తరువాత ఓల్డ్ సిటీలో జరిగిన ఇన్సిడెంట్‌ను దృష్టిలో పెట్టుకొని 304 నిబంధన క్రింద ఈ విషయాన్ని తీసుకొని రావడం జరిగింది. నిన్న మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను 304 నిబంధన క్రింద తీసుకొంటామని చెప్పడం, అంతకు ముందే నేను 304 నోటీసు ఇవ్వడంవల్ల నేను ముందుగా మాట్లాడవలసిన పరిస్థితి వచ్చింది.

ఓల్డ్ సిటీలో జరిగిన ఇన్సిడెంట్స్‌వల్ల అయిదుగురు చనిపోవడం, ఇరవై తొమ్మిది మంది కత్తిపోట్లకు గురికావడం జరిగింది. అనేకమంది ప్రజలు భయభ్రాంతులతో ఉండటం, అట్లాగే మన రెస్పెక్టెడ్ ఎం.ఎల్.ఏ.లు ముఖ్యంగా ఎం.ఐ.ఎం., ఎం.బి.టి., బి.జె.పి.కి సంబంధించిన ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయడం జరిగింది. 1990వ సంవత్సరంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న టైమ్‌లో కొద్దిపాటి ఘటనలు జరిగినా, తరువాత అయిదేళ్ళు చాల ప్రశాంతంగా ఉంది. ఎవరి మనస్సులో ఏమి ఉన్నా, తిరిగి ఈవేళ, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో కాస్త అంతర్గత కలహాలు వచ్చిన సందర్భాన్ని, అడ్వాంటేజ్‌గా తీసుకోవాలనో ఆలోచన ఉందేమో నాకు అర్థం కాలేదు కాని, కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగాయి. ఆగష్టు 17, 18, తేదీల్లో ఒక మసీద్‌లో ఫైర్ బ్రేక్ అయిన తరువాత ఏర్పడిన పరిస్థితిని కంట్రోల్ చేయడానికి ఆనాటి ప్రభుత్వం ప్రయత్నం చేసిన తరువాత, సిరీస్ ఆఫ్ ఇన్సిడెంట్స్ జరిగాయి. పోలీస్ ఇన్‌యాక్షన్... బాగా పనిచేస్తే కాంప్లిమెంట్ చేస్తాం. నిజమే, రాత్రింబగళ్ళు, నిద్రాహారాలు లేకుండా తిండితిప్పలు లేక పనిచేస్తూంటారు...వీ విల్ కాంప్లిమెంట్ దెమ్...కాని పరిపాలకులు, అధికారంలో ఉన్నవారు తమ పార్టీ గొడవల్లో పడిపోవడంవల్ల వెంటనే సరైన చర్య తీసుకోవడానికి అవకాశం కలుగలేదు. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం సంధి దశలో ఉన్నప్పుడు, పాత ప్రభుత్వం మెజార్టీ నిరూపించుకోవలసి రావడం, రాజీనామా చేయడం, కొత్త ప్రభుత్వం రావడం, ఇంకా స్థిమిత పరిస్థితులేర్పడకపోవడం, ఈ మధ్య కాలాన్ని కావాలనే దుర్వినియోగం చేశారనే అభిప్రాయం నాకు ఉంది.

రూలు–304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు: (1) హైదరాబాదు నగరంలో 08–09–1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

నేను ఒక ఇన్సిడెంట్ మనవిచేస్తాను. 5–9–1995వ తేదీన జరిగిన ఇన్సిడెంట్‌ను, అట్లాగే గణేష్ నిమజ్జనం రోజున జరిగిన ఇన్సిడెంట్‌ను మీకు మనవిచేస్తాను. 5వ తారీఖునాడు, చంపాపేట వద్ద ఉన్న జానేమత్ మసీద్‌లోని చాందినీ భాగాన్ని ఖురానా గ్రంథాన్ని తీసుకొని ఒక డస్ట్‌బిన్‌లో పడేశారు. అదే డస్ట్‌బిన్‌లో గణేష్ ఉత్సవాలకు ఉపయోగించే పూజా సామగ్రిని కూడ పడేశారు.

10.50 ఉ. ఇది జరిగేక, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కాస్త ముందు జాగ్రత్త చర్యలు తీసుకునివుంటే పరిస్థితులు యింత దూరం ప్రయాణం చేయకుండా నివారించడానికి అవకాశం వుండేదని భావిస్తున్నారు. అట్లాగే గణేశ నిమజ్జనం గురించి కూడ చర్చ జరిగింది. చతుర్దశి 8వ తేదీ 11 గంటలకు అయిపోతుందని ఉత్సవ సభ్యులు రిక్వెస్టు చేశారని విన్నాను. 7వ తేదీన నిమజ్జనం జరిగివుంటే 8వ తేదీ శుక్రవారం నాడు ముస్లిం సోదరులు నామజు చేసుకునే పరిస్థితి ఉండేది. ఈ దుర్ఘటనలు లేకుండా వుండటానికి, మంచి వాతావరణం వుండటానికి అవకాశం వుండేదని విన్నాను. ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు దానికి అంగీకరించలేదు. నేను విన్నది, ఓవైసీవంటి గౌరవసభ్యులు ప్రేయర్సుకు పోతూవుంటే ఆయన మీద కూడా గులాబ్ చల్లేరని, ఇది దురదృష్టవశాత్తు జరిగిన సంఘటన. ఉత్సవ సమితి, పోలీసువారు కూడా నిమజ్జనం త్వరగా పూర్తి చేయాలనుకున్నా, యింకా కొన్ని విగ్రహాలు పాతబస్తీ నుంచి రాలేని పరిస్థితి కలిగింది. మరింత జాగ్రత్త వహించివుంటే యివాళ ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఐదుగురు చనిపోయి, 29 మంది కత్తిపోట్లకు గురికావడం జరిగింది. మేము ఆసుపత్రికి వెళ్లాము. 10వ తేదీన ఆయా ప్రాంతాలు తిరిగాము. ముఖ్యమంత్రిగారు మధ్యలో కలిస్తే వారితో కలిసి తిరిగాము. మొగల్‌పురా, ఈద్‌బజార్, తలాబ్‌కట్ట పర్యటించాము. అక్కడ ఉన్న ప్రజలు నిజానికి. ఈ ఘర్షణలకు యిష్టపడటం లేదు. ఈ సంఘటనలలో ముస్లిములను హిందువులు, హిందువులను ముస్లిములు కొన్నిచోట్ల కాపాడిన. సంఘటనలు విన్నాము. ఆసుపత్రిలో పేషంట్సు చెప్పారు. అమాయకులు బజారుకు వెడితే వారిపై దాడి జరిగిందని చెప్పారు. ప్రజల మధ్య ఉద్రిక్తత లేదని ఎస్టాబ్లిష్ చేయడానికి ఈ విషయం చెబుతున్నాను. హైదరాబాదు నగరంలో ప్రజల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చోటు చేసుకోడానికి ప్రజలు యిష్టపడటంలేదని చెప్పడానికి ఈ అంశం లేవనెత్తుతున్నాను. దురదృష్టవశాత్తు ఎందుకో గణేశనిమజ్జనం సందర్భంగా పుకార్లు వచ్చాయి. ఆ పుకార్లు నిజమయ్యే పరిస్థితికి డ్రిఫ్ట్ అయ్యి, ఈ చర్చ జరుగుతోంది. రాంగ్ సిగ్నల్స్ ప్రజలలోకి పోకుండా హిందూముస్లిం సోదరులకుమధ్య అన్యాయాలను తొలగించడానికి భవిష్యత్తులో మరిన్ని చర్యలు తీసుకోడానికి మరింత 'ప్రయత్నం జరిగే పరిస్థితి రావడానికి నేను మాట్లాడుతున్నాను. నాయకులున్నారు. వారు ఏ పార్టీ అన్నది నాకు అనవసరం. వాళ్లను ముందు జాగ్రత్త చర్యగా అరెస్టు చేశారని, విడుదల చేశారని, మళ్లీ అరెస్టు చేశారని, గౌరవసభ్యులు తమకే రక్షణ ఎక్కడ ఉన్నదని అడిగే పరిస్థితి వింటున్నాము. ఎవరు కరక్టో నాకు తెలియదు. ఇది ప్రీ ప్లాన్డుగా జరిగిందని మాత్రం నాకనిపిస్తోంది.

5వ తేదీన ఇది జరిగింది· అప్పటినుంచి పుకార్లు వస్తూనే ఉన్నాయి· 9, 10, 11 తేదీలలో కొన్ని సంఘటనలు జరిగాయివి· ఎవరైతే ఉద్రిక్తతను రెచ్చగొడుతున్నారో ఆ నాయకులను చూడకుండా అమాయకులైన ప్రజలపై దాడి చేయడంవల్ల పెదప్రజలు బలైపోయే పరిస్థితి వస్తోందని, యిది వుండకూడదని నేను చెబుతున్నాను· ఈ కల్‌ప్రిట్స్ ఎంత పెద్దవాళ్ళైనా, ఏ పొలిటికల్ పార్టీకి చెందినవారైనా వారిని మెర్సిలెస్‌గా డీల్ చేయాలి· పదే పదే ఓట్లు పడతాయో, పడవో అనే అభిప్రాయంతో కాకుండా మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టే వాళ్ళను, భాగ్యనగర ప్రజలను యిబ్బంది పెట్టేవాళ్ళను శిక్షించాలి· రిక్షాతొక్కేవాడిని, మూటలు మోసుకునే కూలీవాళ్ళను అడ్డుకునే విధంగా కర్ఫ్యూ పెట్టడానికి కారణమైన కల్‌ప్రిట్స్‌ను వారు ఏ మతానికి చెందినవారైనప్పటికీ, ఏ విధమైన పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ వున్నవారైనప్పటికీ మెర్సిలెస్‌గా డీల్‌చేసే పరిస్థితి వుంటే తప్ప యివి చక్కబడవనీ, మెతక వైఖరి అవలంభిస్తే మరింత ప్రమాదకరంగా మారే పరిస్థితి వస్తుందని చెబుతున్నాను· మా పార్టీ తరఫున ఈ జరిగిన సంఘటనలను ఖండిస్తూ, అక్కడా యిక్కడా యిరువర్గాలకు చెందిన మృతులకు, అమాయకులకు జోహార్లు అర్పిస్తూ, త్వరగా నార్మల్సీ రావడం కోసం అన్ని పార్టీలు ఒక తీర్మానం ప్రవేశపెట్టి, హైదరాబాదు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియజేయాలని, అదే విధంగా చిత్తశుద్ధిలేని ఆఫీసర్లు ఎవరైనా ఉంటే వారిపై తగు యాక్షను తీసుకోడానికి ప్రయత్నంచేయాలని కోరుతున్నాను· ప్రభుత్వం యిప్పుడే వచ్చింది· యింకా విస్తరణ కూడా జరగలేదు· ఈ హౌసు డిజల్యూషను కాకూడదనీ, ప్రశాంతవాతావరణం ఈ హైదరాబాదులో ఏర్పడి శాంతి నెలకొనే పరిస్థితికి దానిని బలపరచడానికి ఈ చర్య తీసుకుంటున్నాం· ఈ దుర్ఘటనలను ఖండించడానికి ప్రయత్నం చెయాలి· హైదరాబాదులో మతసామరస్యం నెలకొనడానికి ఈ చర్చ ఉపయోగపడాలి· అమానుల్లాఖాన్, ఓవైసీ, బద్దం బాల్‌రెడ్డి వంటి గౌరవసభ్యులు కొంతమంది తమపై దాడి జరిగిందని, అగౌరపపడ్డామని చెప్పేక అవసరమైన చర్య తీసుకోవాలని, అవసరమైతే జుడీషియల్ ఎంక్వయిరీకి కూడా మా పార్టీ డిమాండుచేస్తున్నదనీ మనవి చేస్తున్నాను· కల్‌ప్రిట్స్‌ను శిక్షించడానికి ప్రయత్నం చేస్తే నిండు మనసుతో మాపార్టీ తరఫున బల పరుస్తాము· ఆయా ప్రదేశాలకు మేము వెళ్ళాము· శాంతి సామరస్యాలు నెలకొనడానికి, మా పార్టీవైపు నుంచి తోడ్పడడానికి ఈ 304లో నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను· అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు·

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు·)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, హైదరాబాదులో భిన్నమతాల వారు సహనంతో జీవిస్తున్న పరిస్థితికి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టడానికి చర్చ జరిగితే మంచిదని నా అభిప్రాయం· నా అభిప్రాయాలు చెప్పే సందర్భంలో నిగ్రహం పాటించి కొన్ని వాస్తవ విషయాలను సభ దృష్టికి తేదలచాను· గౌరవసభ్యులు అందరూ భావించినట్లు ఈ భాగ్యనగరం భిన్న సంస్కృతుల సమ్మేళనంగా వున్నప్పటికీ, ఒకరి మతం, ఆచార వ్యవహారాలను,

ఉత్సవాలను, యింకొక మతంవారు గౌరవించే సత్సంప్రదాయం వున్న ఈ నగరంలో 11 సంవత్సరాల క్రితం దారుణ మారణహోమం జరిగింది దాని తర్వాత గత 4 – 5 సంవత్సరాలు బాగా ఉన్నప్పటికీ ఈ సంవత్సరం జరిగిన దుస్సంఘటనలు సభ్య సమాజం తలవంచుకునే పరిస్థితి కలుగజేశాయని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం మారింది. కాని పరిపాలనా యంత్రాంగం మారలేదు. ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటికీ పరిపాలనా యంత్రాంగం తన పని తాను నిర్వహించుకునే పరిస్థితి, బాధ్యత తనపై ఉంటుంది.

11.00 ఉ. నేను ఇక్కడ తమద్వారా మనవిచేసేదేమంటే జంటనగరాలతో పోలిస్తే పాతబస్తీ చాలా చిన్న ప్రాంతం. జంటనగరాలు చాలా విస్తృతంగా ఉండే ప్రాంతం. ఒక్కొక్క మతం యొక్క ఉత్సవాలు, సంప్రదాయాలు జరిగే సందర్భంలో పరిమితం అయిన ప్రాంతాలలో ఇది జరుగుతోంది. మనకు పోలీసు వ్యవస్థ ఉంది. అయినదానికీ, కానిదానికీ పోలీసులను నిందిస్తున్నాము అని ఉన్నతాధికారులు భావిస్తే, అది పొరపాటు భావన తప్ప మనం చేయగలిగింది లేదు. ఈ ప్రమాదకర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొనివుంటే, ఆ ప్రాంతంలో దుండగులు ఎవరనేది పోలీసులకు తెలిసివుంటుంది. కావలసిన పోలీసు వ్యవస్థను తీసుకొని ఈ సంవత్సరం ముందు జాగ్రత్తగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నగర పోలీసు కమీషనర్ ప్రకటించారు. ప్రమాదకరం అయిన ప్రాంతాలలో దుండగులు ఎవరో పోలీసులకు తెలియంది కాదు. కానీ విచిత్రం. వారిని ముందుగానే ఎందుకు అదుపులోకి తీసుకోలేదు? కొన్ని వాస్తవాలను మనం పరిశీలించుకుంటూ పోతే, భవిష్యత్తులో తిరిగి అటువంటి పొరబాటు చేయము. నగరంలో వున్న ఒక ఎమినెంట్ పర్సనాలిటీ ప్రకటించారు. 8వ తేదీ శుక్రవారం ముస్లింలకు ప్రార్థనాదినం. ఆ రోజు నిమజ్జనం ఎందుకు పెట్టారు? 12 గంటలలోపే రావాలంటే రంగారెడ్డి జిల్లా నుండి ఏ విధంగా వస్తారు? ఇది ఎంతవరకు ఆచరణీయం అనే విషయం మనం గమనించవలసిన అవసరం లేదా? ఆ రకంగా ఎందుకు పెట్టారు? ఈ రకంగా చేయకుండా ఉండాల్సిందని టిపి.ఆర్. విఠల్ వంటి పెద్దలు, గౌరవనీయులు చెప్పిన తరువాత కూడా మర్చిపోతే చేయ గలిగింది లేదు. అలాంటిది 12 గంటలలోపు రావాలంటే అది ఏ రకంగా సమర్థనీయం అవుతుంది? ఆ రకమయిన అనుమతి ఇవ్వడం చాలా పొరబాటని నా అభిప్రాయం. ఇంతకు ముందే 5వ తేదీన గానీ, 6వ తేదీన గానీ నిర్వహించినట్లయితే.. ఈ రకమయిన పరిస్థితి వచ్చేది కాదని గమనించవలసి ఉంది. కాబట్టి నేను ఇక్కడ మనవిచేసేది ఒకటి. ఈ రోజు ఎవరు ఎవరిమీద దాడిచేశారనే చర్చ జరగడం, ఎవరు ముందు, ఎవరు వెనుక అనే పద్ధతిలో చర్చ జరగడం, మత సంప్రదాయాలను కాపాడడానికి, ఉద్రిక్త పరిస్థితిని నివారించడానికి తోడ్పడదు. కాబట్టి దీనిని నిష్పాక్షికంగా పరిశీలించాలి. నిష్పాక్షికమయిన విచారణ జరిపించి, జుడిషియల్‌గానీ, మరేదయినా పద్ధతిలో గానీ పరిశీలించాలని మనవిచేస్తూ, ముఖ్యంగా పోలీసు యంత్రాంగం ఈ విషయంలో, శాంతిభద్రతలను కాపాడడంలో ఘోరంగా విఫలం అయిందని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదనేది వాస్తవ మైన విషయం. దుండగులు ఎవరో ప్రజలు చెబుతున్నారు. ఆ బస్తీలకు వెళితే, ఎనో

సంవత్సరాల నుండీ అన్నదమ్ములలాగా కలిసిమెలిసి ఉంటున్నామని వారు చెబుతున్నారు· జంటనగరాలలో ఇటువంటి వాతావరణం సృష్టిస్తున్నది బయటి శక్తులేనని పదే పదే పేపర్లు, ప్రజలు అంటున్నారు· మరి వారెవరో పోలీసులకు తెలియదా? గూండాల లిస్ట్ మేపెట్ట లేదా? ఇటువంటి జాగ్రత్త తీసుకోవడంలో పోలీసు యంత్రాంగం విఫలం అయిందన్న కఠిన వాస్తవం చెప్పక తప్పదు· అయితే భవిష్యత్తులో ఇటువంటి పొరపాటు జరగకుండా చూడాలి· ఈ సభ కూడా నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి అనువైన తీర్మానం చేయాలి· ప్రజాస్వామ్య వ్యవస్థలో లౌకిక రాజ్యాంగం ఆమోదించిన మన దేశంలో అన్ని మతాలు తమ ఆచారాలను, సంప్రదాయాలను, పండుగలను జరుపుకోడానికి అవకాశం ఉండే విధంగా చూడాలని మనవిచేస్తూ, అటువంటి మంచి వాతావరణం ఉండేవిధంగా తీర్మానం చేయాలని కోరుతున్నాను· ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పాతనగరానికి వెళ్ళి పరిస్థితిని గమనించి వెంటనే స్పందించిన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ, ఆ రకమయిన వాతావరణం కలిగించడంలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మనవిచేస్తున్నాను· మా పార్టీ మత సంప్రదాయాలను కాపాడడంలో మా వంతు కర్తవ్యం నిర్వహిస్తామనీ, ఈ పరిస్థితికి కారణం ఏమిటి అనేది బయటకు తేవడం కోసం సరైన విచారణ జరపాల్సిన అవసరం ఉందని మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చి నందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ పి· రామస్వామి (మహారాజ్‌గంజ్):– అధ్యక్షా, ఇది ముఖ్యమయిన విషయం కాబట్టి, ముఖ్యమంత్రిగారు తప్పకుండా సభలో ఉండాలి· వారు వినవలసిన బాధ్యత ఉంది కాబట్టి ముఖ్యమంత్రిగారిని పిలవాలని కోరుతున్నాను·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభకు లిఖిత పూర్వకమయిన సమాధానం ఇచ్చారు కాబట్టి వారు సభలో వుండాలి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మతకల్లోలాలు జరిగిన స్థలానికి ముఖ్యమంత్రిగారు వెళ్ళి చూచివచ్చారు· ఇది చాలా సీరియస్ ఇష్యూ· తెలుగుదేశం ప్రభుత్వానికి హైదరాబాద్ సిటీ అంటే పట్టకుండా ఉంటే ఎట్లా? ముఖ్యమంత్రిగారు వుండడం చాలా అవసరం· ఇంతకు ముందుగానే అమానుల్లాఖాన్‌గారు కూడా, మూడు నెలల నుండీ మునిసిపల్ కమీషనర్ లేరని చెప్పడం జరిగింది· జంటనగరాలను ఈ రీతంగా ఇబ్బంది పెడితే ఎట్లా? ముఖ్యమంత్రిగారిని పిలిపించండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకుంటున్నాను· నా సమాధానం సంతృప్తికరంగా లేకపోతే, ముఖ్యమంత్రిగారు వస్తారు· వీటన్నింటినీ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను·

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మాధవరెడ్డిగారికి ముఖ్యమంత్రిగారంత సమర్థత ఉంది. తరువాతి ముఖ్యమంత్రి వారే, కాదని అనడం లేదు. ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. మాధవరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ మాట అంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, హైదరాబాదు నగరానికి 405 సంవత్సరాల చరిత్ర ఉంది. అటువంటి చరిత్ర గల హైదరాబాద్ నగరానికి - ఇక్కడ హిందూ ముస్లింలు ఆ రోజు నుండి ఇప్పటి వరకు కలసిమెలసి ఒకే కుటుంబ సభ్యులుగా ఉంటున్నారు. మరి ఆ రోజులలో - నిజాం పరిపాలించే రోజుల నుండి కులీ కుతుబ్‌షా పరిపాలించే కాలంలో కూడా హిందువులకు ప్రధానమంత్రి పదవులు ఇచ్చినరోజులు ఉన్నాయి. అటువంటి హైదరాబాద్‌లో ఈ రోజు మతకల్లోలాలలో రక్తపాతం జరగడం అనేది ఆనవాయితీ కావడం చాలా బాధాకరమయిన విషయం. ఈ సంఘటనలో మతసంబంధమయిన కొన్ని పార్టీలు కానీ, కొన్ని మతాలకు సంబంధం వున్న వ్యక్తులను ఉసిగొల్పి గొడవలు సృష్టించడం చూచిన అధికారులు కూడా చూసి చూడనట్లు ఉన్నారనేది మాకు తెలుస్తోంది. అప్పుడు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి రామారావుగారు ఆ రోజులలో అంటే 17వ తేదీన ప్రజల ముందుకు ప్రభుత్వం అని శ్రీకాకుళం వెళ్లడం జరిగింది.

11.10 ఉ | ఆయనతోపాటు 20 మంది మంత్రులను కూడా తీసుకుని శ్రీకాకుళం వెళ్లడం జరిగింది. హోం మంత్రిగారు కూడా అక్కడే ఉన్నారు. రాజధాని నగరంలో ఉన్న ముఖ్యమైన అధికారులనూ, మంత్రులనూ తీసుకువెళ్లిన తరువాత ఇక్కడ ఉన్న శక్తులు తమను ఎవరూ అడిగేవారు లేరనే ఉద్దేశ్యంతో విజృంభించడం జరిగింది. మంత్రుల స్థాయిలోని వ్యక్తులు లేనపుడు అధికారులు కూడా పట్టనట్లే ఉంటారు. ఆగస్టు 18వ తారీఖునాడు ఇక్కడ చార్‌కమాన్ దగ్గర గల ఒక మసీదులో ఒక పవిత్రమైన పుస్తకం ఉదయం 2-30 గంటల సమయంలో కాలడం జరిగిందని చెప్పారు. అది ఎట్లా కాలిందో తెలియదు. ఆ సంఘటన జరిగినపుడు అక్కడనే ఉన్న పోలీసు స్టేషనులోని పోలీసువారు చూశారు. చూసిన వెంటనే అక్కడకు వెళ్లి దానిని ఆర్పేసి సున్నం వేయడం కూడా జరిగింది.

వినాయక చవితి, నిమజ్జనం వస్తున్నాయని అప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారికి, హోం మినిస్టర్‌గారికి తెలుసు. ఇటువంటి విషయాలకు సంబంధించి నిర్వహించబడు మీటింగులకు అన్ని పార్టీలకు చెందినవారిని ఇంతకు ముందుగల ప్రభుత్వాలు పిలుస్తూ ఉండేవి. కాని ఎన్.టి.రామారావుగారి ప్రభుత్వం కాని, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం కాని ఈ సారి ప్రత్యేకంగా లౌకికవాద పార్టీలను మీటింగుకు పిలవకుండా కొన్ని మతతత్వ పార్టీలను పిలవడం జరిగింది. అదే విధంగా పోలీసు డిపార్టుమెంటువారు కూడా అటువంటి వారినే ఎంకరేజ్ చేస్తున్నారని మీకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

18వ తారీఖు నాడు 'చార్ కమాన్' వద్ద గల మసీదులో ఈ సంఘటన చోటు చేసుకున్న తరువాత అక్కడకు దగ్గరనే ఉన్న ఎ.సి.పి. ఆఫీసుకు చుట్టుప్రక్కల ప్రాంతాల వారు వచ్చి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పినప్పటికీ పోలీసు డిపార్టుమెంటు వారు ఏమీ పట్టించుకోకుండా ఉండిపోవడం జరిగింది. వినాయక చవితి వస్తోంది. నిమజ్జనం వస్తోంది. అటువంటి ఈ తరుణంలో మతపరమైన ఘర్షణలు జరగకూడదనే ఉద్దేశ్యంతో పోలీసు అధికారులు శ్రద్ధ వహించినట్లయితే ఈ సంఘటన జరిగి ఉండేది కాదు. ఉదయం 2.30 గం.కు ఈ సంఘటన జరిగిన తరువాత పోలీసు అధికారులు సరియగు చర్యలు తీసుకోకుండా తమ పనులలో తాము నిమగ్నమై ఉండడంవల్ల ఆ రోజు సాయంత్రం 5.00 గం., 5.30 గంటల ప్రాంతంలో మతతత్వ వాదులు కొన్ని దేవాలయాలు కూల్చి వేయడం జరిగింది. ఈ సంఘటన ఎ.సి.పి. ఆఫీసు - పోలీసు స్టేషనుకు దగ్గరలోనే జరిగింది. నేనెందుకు చెబుతున్నానంటే, ఇది చాలా బాధ కలిగించే విషయం. పోలీసు డిపార్టుమెంటు ఎందుకు ఊరుకున్నది? ఎందుకు అల్లరిని కంట్రోలు చేయలేదు? అక్కడ ఉన్నవారు ఎవరైనా కాని - హిందువులు కానీ, ముస్లిములు కాని, ఆ మసీదులో అగ్నిప్రమాదం జరిగినపుడు అందుకు కారకుడైన వ్యక్తిని పట్టి శిక్షించడానికి ప్రయత్నం చేసినట్లయితే ఈ సంఘటన జరిగి ఉండేదికాదు. తదుపరి పర్యవసానాలు గురించి పోలీసువారు ఆలోచించకుండా సున్నం వేయించి మా బాధ్యత అయిపోయిందని అనుకుంటే - ఇది సమంజసమా, సమర్థనీయమా అని అడుగుతున్నాను. ఇటువంటి సంఘటన జరుగుతూ ఉంటే పోలీసులు చూస్తూ ఊరుకోవడం వల్ల అనేక అనర్థాలు జరిగాయి.

వినాయక నిమజ్జనం శుక్రవారు నాడు జరగకుండా ఉంటే బాగుండేదని కొంతమంది అన్నారు. శుక్రవారం నాడు నిమజ్జనం జరగడం ఇది మొదటిసారి కాదు. ఆ విధంగా ఇంతకుముందు కూడా జరిగాయి. పోలీసువారు కాని, ప్రభుత్వం కాని ఎప్పుడైతే 'రెస్ట్రిక్షన్స్' ఎక్కువ చేస్తారో అప్పుడు గొడవలు ఎక్కువ జరుగుతాయి. మన భారతదేశం సెక్యులర్ స్టేట్. హిందువులు కానీ, ముస్లింలు కానీ, క్రిస్టియన్లు కానీ, సిక్కులు కానీ, వారి వారి పండుగలను వారు స్వేచ్ఛగా చేసుకోవచ్చు. కాని కంట్రోలు చేసే బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. 18వ తారీఖు నాటి సంఘటనపై అప్పటి హోంమంత్రి పి. ఇంద్రారెడ్డిగారిని ముఖ్యమంత్రిగారు పంపడం జరిగింది. వారు ఏమి చర్యలు జరిపారో మాకు తెలియదు. అదలా ఉండగా సెప్టెంబరు 1వ తేదీనుంచి చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు. సెప్టెంబరు తరువాత ప్రభుత్వం ఎందుకు గట్టి చర్యలు తీసుకోలేదని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. 3వ తారీఖునాడు జరిగిన వినాయక నిమజ్జనానికి గతంలో ఎప్పుడూ లేనంతమంది పోలీసు ఫోర్సును ఈసారి వినియోగించడం జరిగింది. గత సంవత్సరంలో 7,000 మంది కానిస్టేబుల్స్‌ను వినియోగిస్తే ఈ సంవత్సరం 15,000 మంది కానిస్టేబుల్స్‌ను వినియోగించడం జరిగింది. ఈ 15,000 మంది మంది

కానిస్టేబుల్స్‌ను లీడ్ చేసేవారికి వారిని ఎట్లా వినియోగించాలి, ఆ ప్రాంతం ఏ విధంగా ఉంది, ఎక్కడెక్కడ ఎంతమందిని వినియోగించాలి అనేది తెలియదా అని అడుగుతున్నాను. మత ఘర్షణలు జరగడం అనేది ఇది మొట్టమొదటిసారి కాదు. ప్రభుత్వం దగ్గర లిస్టు ఉంది. ఎవరు బాధ్యులో కూడా వారికి తెలుసు. ఎందుకు అటువంటివారిపై ముందుగా చర్య తీసుకోలేదని మంత్రిగారిని అడుగుతున్నాను. 15,000 వేల మంది పోలీసు ఫోర్సు ఉండగా వారిని 'డిస్టర్బ్‌డ్' ఏరియాలలో ముందు జాగ్రత్త చర్యగా ఎందుకు వినియోగించ లేదు? ఇది అంతా జరగడానికి కారణం పోలీసువారి అసమర్థతే. నాకు చెప్పడానికి బాధ కలుగుతున్నప్పటికీ 8వ తారీఖునాడు జరిగిన ఒక సంఘటన మీకు తెలియజేస్తాను.

రోడ్డుమీద ఒక వ్యక్తి భార్యా పిల్లలతో కలిసి వెళుతుంటే కొంతమంది ఆ వ్యక్తిని పైకి ఎత్తి క్రిందకు విసిరివేయడం జరిగింది. అతను ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నాడు. ఆ సంఘటన పోలీసువారి ముందు జరిగినప్పటికీ వారు ఏమీ పట్టించుకోలేదు. రిక్షా త్రొక్కేవారు, పండ్లు అమ్ముకునేవారు, ఇతర చిన్న వ్యాపారాలు చేసుకునేవారు లూటీ చేయబడ్డారు. పోలీసులు ఫైరింగు చేశారు. అల్లరిమూకలు జరిపిన దాడిలో ఒక డి.ఎస్.పి. ముగ్గురు ఎస్.ఐ.లు మరి కొంతమంది కానిస్టేబుల్స్ గాయపడ్డారు. ఎంతోమంది కత్తిపోట్లకు గురికావడం జరిగింది. 8వ తారీఖునాడు ఈ విధమైన సంఘటన జరిగింది. ఆ తరువాత వినాయక నిమజ్జనం రోజున కూడా ఒక చోటు నుంచి మరొక చోటుకు పోయే లారీలను పోలీసువారు క్రొత్త మార్గాలలో పంపించడం జరిగింది. దానివల్ల కూడా కొంత టెన్షన్ కలిగింది.

15,000 వేల మంది పోలీసు సిబ్బంది ఉండగా, 9వ తారీఖునాడు కూడా కొన్ని సంఘటనలు జరిగాయి. అది కూడా కొన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోనే జరిగింది. పాత బస్తీ అంతా కాకుండా 3, 4 పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయి. మీర్‌చౌక్, సుల్తాన్‌షాహి, మేకలబండ, ఉప్పుగూడా, మొగల్‌పురా, చత్రినాక, భవానినగర్ ప్రాంతాలలో ఇటువంటి సంఘటనలు జరిగినపుడు మీకు గల ఎక్కువ మంది పోలీసు సిబ్బందిని అక్కడ పెట్టి కంట్రోలు చేసి ఉంటే బాగుండేది. ఆ విధంగా చేయకపోవడం వల్ల అనేక రకాలైన ఇబ్బందులకు ప్రజలు గురయ్యారు.

చాదర్‌ఘాట్ వద్ద, ఒక వ్యక్తి ఒక చిన్న పిల్లవాడికి 'టీ' తీసుకురమ్మని రు.100/- ఇచ్చి పంపంగా, ఆ పిల్లవాడిని మధ్యలో కొందరు వ్యక్తులు కొట్టడం జరిగింది. ఒక అరబిక్ మాస్టర్ ట్యూషన్ చెప్పడానికి వెళుతుంటే అతనిని కొట్టడం జరిగింది. ఒక వ్యక్తి వినాయక నిమజ్జనం చూస్తూ ఉంటే, ఇతనిని కత్తితో పొడవడం జరిగింది. ఇటువంటి సంఘవిద్రోహ శక్తులు ఎవరో పోలీసువారికి తెలుసు. రాజకీయంగా మంత్రులు, ముఖ్యమంత్రులూ మారుతూ ఉంటారు. కాని ప్రభుత్వ అధికారులు వారే

ఉంటారు కనుక వారిపై ఎక్కువ బాధ్యత ఉంటుంది· వారు బాధ్యతగా తమ విధులను నిర్వహించాలి· నేను, కోదండరెడ్డిగారు, నాగేందర్, ఎం·ఎల్·ఎ·గారు, కె ఎం·ఖాన్‌గారు ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి అక్కడ ఈ సంఘటన జరిగిన నేపథ్యంలో గాయపడి వైద్యం పొందుతున్నవారిని కలిసి మాట్లాడడం జరిగింది· జబ్బార్ అనే వ్యక్తి తన భార్యతో మోటార్ సైకిల్ పైన గౌలిపుర వద్ద చేపల దుకాణానికి వెళుతుంటే, కొందరు వ్యక్తులు వచ్చి, అతనిని కత్తితో పొడిచారు· అప్పుడు అక్కడే ఉన్న కొందరు స్త్రీలు తాము హిందువులే అయినప్పటికీ, భార్యా భర్తలను తమ ఇంటిలో దాచిపెట్టి రక్షించడం జరిగింది· ఆ తరువాత అటువైపు వచ్చిన పోలీసులకు వారిని అప్పగించడం జరిగింది· పాత బస్తీలోని హిందువులకు కాని, ముస్లింలకు కాని తమ ప్రాణాలు పోగొట్టుకోవాలనే ఉద్దేశ్యం లేదు·

11·20 ఉ· ఒక భిక్షగాడు అడుక్కుంటూ కూర్చుని ఉంటే అతనిని రాళ్లతోకొట్టి చంపడం జరిగింది· తరువాత ఒక రిక్షావాడు రిక్షా తొక్కుకుంటూ పోతూ ఉంటే అతన్ని పట్టుకొని కత్తితో పొడిచి చంపారు· ఇన్ని సంఘటనలు జరుగుతూ ఉంటే ప్రభుత్వం కళ్లు మూసుకుని కూర్చుని ఉండి ఎన్·టి· రామారావుగారు 31·8·95 వరకూ అధికారంలో ఉన్నారు· 1·9·95 నుండి చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చారు· ముఖ్యమంత్రిగారేమో కొన్ని రాజకీయపార్టీలు ఓట్లకోసం ఇది చేశారని అంటున్నారు· అసలు ఏ పార్టీవారు చేశారనేది ముఖ్యమంత్రిగారికి పూర్తి సమాచారం ఉంటుంది· ఆ నిజానిజాలన్నీ బయటపెట్టాలి· ఇటువంటి సంఘటనలు ఇకముందు జరగకుండా ఉండాలని మేమంతా చెప్పడం జరుగుతోంది· ఇటువంటివి జరిగినప్పుడు ప్రజాప్రతినిధులు వెళ్లి చూస్తు ఉంటారు· మేము కూడా వెళ్లి చూసినప్పుడు మమ్ములను అరెస్టు చేయడం జరిగింది· తరువాత కొద్దిమంది ఎం·ఎల్·ఏ·లను అరెస్టుచేశారు· అమానుల్లాఖాన్, ఎం·ఎల్·ఏ గారి ఇంటికి వెళ్లి వారి భార్యచేయి పట్టుకొని పోలీసులు "నువ్వు పోలీస్ స్టేషన్‌కి పద" అనడం ఏ విధంగా ఉందో ఆలోచించమని కోరుతున్నాను· ఎం·ఎల్·ఏ·లు అంటే ఈ అధికారులు ఒక నయాపైసా గౌరవంకూడా లేకుండా ప్రవర్తిస్తున్నారు· అసలు ప్రజా ప్రతినిధులతో సలహాలు తీసుకోవాలనుకొంటే అన్ని పార్టీల ప్రతినిధులను పిలిచి మాట్లాడడమో లేదా సిటీ ఎం·ఎల్·ఏ·లను పిలిచి మాట్లాడడమో చేయాలనే ఉద్దేశ్యం అధికారులకు లేదు· ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటే తమ ప్రాముఖ్యత పెరుగుతూ ఉంటుందని పోలీసు అధికారులు భావిస్తున్నారని తమకు మనవిచేస్తున్నాను· ఈ విధంగా అనేక అమాయక ప్రజలు, చిన్న చిన్న పిల్లలు కత్తిపోట్లకు బలి అయ్యారని మనవిచేస్తున్నాను· ప్రభుత్వ లెక్క ప్రకారం చనిపోయినవారి సంఖ్య ఐదని అంటున్నారు కాని 10 మంది వరకూ చనిపోయారని మాకు తెలిసిన సమాచారం· కొద్దిమంది·డెడ్ బాడీస్‌ని పోస్ట్‌మార్టంకు కూడా తీసుకువెళ్లలేదు· ఈ విధంగా 18·8·95న, 8–9–95 నుండి నిన్నటివరకూ జరుగుతూ ఉంటే హైదరాబాదు పాతపట్టణం కాలిపోయినా, మత కల్లోలాలు జరిగినా ఎంతో మంది చనిపోయినా మాకు ఏమీ పట్టలేదని, మా బలం నిరూపించుకోవాలని ఇప్పుడు అధికారంలో

ఉన్న ప్రభుత్వం వేసింది. ఆనాడు రోమ్ నగరం కాలిపోతూ ఉంటే 'నీరో' చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు ఈనాడు తెలుగుదేశం పార్టీవారు నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో విజయోత్సవాన్ని 11.9.95వ తేదీన జరుపుకోవడం జరిగింది. వారు 4 రోజుల తరువాత పెట్టుకోవచ్చు. ఒకవైపు ప్రజలు చనిపోతూ ఉంటే, వారి కుటుంబాలు శోకంతో విలపిస్తూ ఉంటే వీరు విజయోత్సవ సభను జరుపుకొని పెద్ద పెద్ద టపాకాయలు కాల్చడం జరిగింది. కాని అది వీరికి విజయోత్సవ సభ కాదు. అది వీడ్కోలు సభలాగా నాకు అనిపించింది. తమద్వారా మనవిచేసేదేమంటే, ముఖ్యమంత్రిగారికి బాధ్యత ఉంటే, నిజంగా పేద ప్రజల గురించి మైనారిటీల గురించి, బలహీన వర్గాల గురించి, యువకుల గురించి మాట్లాడే వ్యక్తి అయితే ఈ మీటింగ్ లేకున్నా ఫరవాలేదు. "తరువాత పెట్టుకుంటాను, ముందు అక్కడ జరిగిన సంఘటనలను కంట్రోల్ చేస్తానని" చెప్పాలి కానీ అలా కాకుండా ఈ విధంగా సభను జరుపుకోవడం విచారకరమయిన విషయమని మనవిచేస్తున్నాను. వినాయక చవితి రాత్రి పండుగ సందర్భంగా లైట్స్ అన్నీ వెలగాలని అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇనస్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగేది. పోలీస్ పెట్రోలింగ్ చేయాలని చెప్పడం జరిగేది. కానీ ఇప్పుడున్న లైట్స్ వెలగడం లేదు పెట్రోలింగ్ లేదు. 10వ తేదీన ముఖ్యమంత్రిగారు వెళితే రాత్రి లైట్స్ లేవని ప్రజలు చెప్పుకున్నారు. 24 గంటలు లైట్స్ వెలగాలన్నారు. నేను పాత పట్టణానికి వెళితే అక్కడ డే టైమ్‌లో లైట్స్ వెలుగుతున్నాయనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను. ఇది తుగ్లక్ పరిపాలనలాగ ఉందని చెబుతున్నారు 24 గంటలూ స్ట్రీట్‌లైట్స్ వెలగడం ఏమిటి? ఒక్కసారి హోమ్ మినిస్టర్‌గారిని వెళ్ళి చూడమనండి. ఏది ఏమయినా ఇన్ని సంఘటనలు జరుగుతూ ఉన్నా, ఇంతమంది చనిపోయినా, వారంతా బాధలు పడుతున్నా వీరు తమ పార్టీ గురించి తమ ప్రభుత్వం గురించి అంటే మళ్ళీ రామారావు వచ్చి కూర్చుంటారా, హరికృష్ణ వచ్చి కూర్చుంటారా లేక వెంకటేశ్వరరావు వస్తారా లేక బాలకృష్ణ వస్తారా లేక ఇంకెవరయినా వచ్చి కూర్చుంటారా అనే ఆతృతతో ఉంటే ఈ ప్రభుత్వం ఎలా నడుస్తుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవన్నీ అవసరం లేదండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నిజంగా మత కల్లోలాలు అరికట్టాలంటే వెంటనే ఒక పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలి అప్పుడే ఏమైనా చిన్న అల్లర్లు జరిగినా ప్రజలను ఆదుకోవడానికి పోలీసులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారు. గతంలో మా ప్రభుత్వం రోడ్స్‌వైడెనింగ్ చేయడం జరిగింది. ఇంకా కొన్నిచోట్ల చేయవలసిన అవసరం ఉంది. కొన్నిచోట్ల లైట్స్ వెలగడం లేదు. దానిని కూడా సరిచేయవలసి ఉంది. అక్కడ ముఖ్యంగా కొందరు చనిపోయారు. వారికి రు. 50,000/-లు ఇస్తామని ముఖ్యమంత్రి అనౌన్స్ చేయడం జరిగింది. కాని ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాళ్ళు, చేతులు పోయి ఆస్పత్రిలో అడ్మిట్ అయి సీరియస్‌గా ఉన్నవారికి రు. 50,000/- ఇవ్వాలని, కత్తిపోట్లకు గురయి అవుట్‌పేషెంట్స్‌గా

చికిత్స పొందినవారికి రు. 10,000/-లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉస్మానియా ఆస్పత్రిలో మందులు లేక బయట నుండి తెచ్చుకోవలసిందిగా పేషెంట్స్‌కి వ్రాసి ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత కూడా పరిస్థితి అలాగే ఉంది. నిన్న ఈ విషయం చెబితే మాధవరెడ్డిగారు తాము ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని అన్నారు. మళ్లీ మేము కనుక్కుంటే పేషంట్స్ అంతా ఇబ్బందిగానే ఉందని అన్నారు. కాబట్టి ఈ విషయానికి సంబంధించి ఇనస్ట్రక్షన్స్ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. దీని వెనుక ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నా, వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ దుష్ట శక్తులను అణచివేయాలని తమద్వారా మనవిచేస్తున్నాను. పోలీసులు అసమర్థత గురించి మొదటి నుండి చెబుతున్నాను. ఓట్లకొరకు చేశారు. రాజకీయ పార్టీతో సంబంధం ఉందని ముఖ్యమంత్రి అంటున్నారు. అది బయట పడాలంటే 18.8.95 నుండి జరిగిన సంఘటనలకు గాను సిట్టింగ్ హైకోర్టు జడ్జి లేక జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరపవలసిందిగా కోరుతున్నాను. అలా జరిగితే నిజానిజాలు బయటపడతాయి. మా పార్టీ తరఫున జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరగాలని మేమంతా కోరుతున్నాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్):- అధ్యక్షా, భాగ్యనగరానికి ఒక చరిత్ర ఉంది. అదే విధంగా గణేశ ఉత్సవాలకు చరిత్ర ఉంది. భాగ్యనగరంలో గణేశ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ గణేశ ఉత్సవాలను 1980 నుండి ప్రారంభించడం జరిగింది. దీని పూర్వాపరాలు తెలుసుకోవాలంటే, దీనికి ఉన్న చరిత్ర మనము గమనించవలసి ఉంటుంది. మనకు స్వాతంత్ర్యము రాకముందు బానిసత్వంలో వున్నప్పుడు ఆనాడు స్వరాజ్యం జన్మ హక్కుగా భావించిన లోకమాన్య బాలగంగాధర తిలక్ గణేష్ ఉత్సవాలను, నవరాత్రి ఉత్సవాలను ధార్మికంగా, సాంస్కృతికంగా, దేశభక్తితో, జాతీయ భావాలతో, సంఘటితంగా దేశ భక్తులను తయారుచేయడానికి ఆనాడు ఎన్నుకున్నారు వారి దారిలోనే ఈనాడు ఈ ఉత్సవాలను జరుపుకుంటున్నాము. ఇది కేవలం మహారాష్ట్రనికి చెందినది కాదు. దేశం మొత్తం జరుపుకుంటున్నాము. ఇది అందరికి తెలుసు. ఆనాడు ఏ విధంగా స్వరాజ్యం జన్మ హక్కుగా భావించారో, స్వధర్మమే జన్మహక్కుగా భావించి మన సాంస్కృతిక ధర్మాన్ని కాపాడుకోవడం తప్పా అని తమద్వారా అడుగుతున్నాను. సామూహికంగా, సంఘటితంగా, కుల, మత, పార్టీ ప్రమేయం లేకుండా ఈ ఉత్సవాలను జరుపుకుంటూ ఉంటే, కొంత మంది దేశ ద్రోహులు, సంఘ విద్రోహులు, దుండగులు ఈ ఉత్సవాన్ని భగ్నం చేయడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నం చేస్తున్నారు. అయితే మన రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పోలీసు బలగాన్ని పెట్టి ప్రజలకు రక్షణ కల్పించడానికి ప్రయత్నం చేస్తూనే ఉంది. ప్రజలకు సహకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. గణేశ ఉత్సవ సమితివారు కూడా పూర్తిగా మద్దతునిచ్చి ఎన్నో రకాలుగా కష్టపడి ఈ ఉత్సవాన్ని జయప్రదం చేయడానికి ప్రయత్నించారు. కొంతమంది పెద్దలు మాట్లాడుతూ "దూరపు కొండలు నునుపు కనబడుతున్నాయని" ఈ విషయానికి సంబంధించి అన్నారు, ఏదో ఒకటి

దృష్టిలో పెట్టుకుని ఒక వర్గానికి వ్యతిరేకంగా చేస్తున్న ఉత్సవంగా చెప్పారు. కాని ఇది జాతీయ ఉత్సవమని మరొక్కసారి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. వినాయక చవితిన వినాయకుడిని ప్రతిష్ఠించి అనంత పద్మనాభ చతుర్దశినాడు ఈ కార్యక్రమాన్ని ముగిస్తున్నాము. అనంత పద్మనాభ చతుర్దశి 11 రోజులకు వస్తుంది. జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లు శుక్రవారం నిమజ్జనం అనేది ఇది మొదటి సారి కాదు. గతంలో శుక్రవారం నాడు విశాల ఊరేగింపు జరిపి, కార్యక్రమాన్ని జయప్రదం చేసుకోవడం జరిగింది.

11.30 ఉ. అయితే ఈ నిమజ్జనం శుక్రవారం రోజు వచ్చిన దానికి ఎంతోమంది భయ భ్రాంతులను సృష్టించడానికి ప్రయత్నం చేసినా దానిని ఆపడానికి గణేష్ ఉత్సవ సమితివారు, మేము అంతా ముఖ్యమంత్రిగారిని, కమీషనర్ ఆఫ్ పోలీస్ వారిని పలు పర్యాయాలు కలవడం జరిగింది. ఈ విషయమై చీఫ్ సెక్రటరీగారిని కూడా కలవడం జరిగింది. దేశంలో ఉన్న పంచాంగాలన్నిటిని పరిశీలించిన తరువాతనే అనంత చతుర్ది నాడు ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు ఈ ఉత్సవానికి అనుమతి ఇవ్వడం జరిగింది. మతసామరస్యం కాపాడడానికి మనమందరం ఉన్నాం. పాత పట్టణంలో హిందూ, ముస్లిం సమైక్యత కొనసాగించడానికే ఈ ఉత్సవాలు సహకరిస్తాయని అందరికి తెలుసు. ముస్లిం పండగైన మొహారం పండుగకు హిందువులు వెళ్ళి గట్టి కట్టే అలవాటు ఉంది. అదే పద్ధతి ఈనాటికీ కొనసాగుతోంది. ఈ ఉత్సవాలు చారిత్రాత్మకమైనవి. దేవతలకు దేవుడైన విఘ్నేశ్వరుని కొలవడం తప్పా అని అడుగుతున్నాను. ఈ ఉత్సవం ద్వారా జాతీయతా భావము మరియు దేశభక్తిని నూరిపోస్తున్నాము. కానీ ఒక మతానికి వ్యతిరేకంగా ఈనాడు వాటిని పాటించడం లేదని చెబుతున్నాను. ఈ విషయంలో కొన్ని పద్ధతులు తెలుసుకోవడం మంచిదని కోరుతున్నాను. సెప్టెంబరు 8వ తేదీ ఉదయం ప్రభుత్వం కోరిన విధంగా రంగారెడ్డి జిల్లా బాలాపూర్ నుంచి విఘ్నేశ్వరుని ఊరేగింపు ఉదయం ఆరు గంటలకు బయలు దేరడం జరిగింది. అదే సమయంలో డి.సి.పి. రామమూర్తిగారు పాతబస్తీలోని నా ఇంటికి వచ్చి అలియాబాద్ నుంచి 7 గంటలకు ఊరేగింపు కొనసాగించాలని కోరారు. అలాగే కొనసాగించాము. మేము ప్రభుత్వానికి ఇచ్చిన హామీ ప్రకారంగా ఊరేగింపు ప్రశాంతముగా కొనసాగించాలని ప్రజలకు, ఆర్గనైజర్స్‌కి చెబుతూ ఊరేగింపుని కొనసాగించాము. శాలిబండ దగ్గర కమీషనర్ ఆఫ్ పోలీస్, మరియు డి.సి.పి. గారు ఊరేగింపుకు స్వాగతం పలికారు. అలాగే చార్‌మినార్ వద్ద హోం మంత్రిగారు స్వాగతం పలికారు. అటు పిమ్మట వారు మక్కా మసీదు వరకు నడుచుకుంటూ వెళ్ళి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఆ సమయంలో వారి వెంట నేనూ ఉన్నాను. ఇతర పోలీస్ అధికారులు కూడా ఉన్నారు. ఊరేగింపు శాంతియుతంగా కొనసాగుతోందన్న అభిప్రాయాన్ని మంత్రిగారు వ్యక్తం చేస్తూ ఇది మతసామరస్యానికి చిహ్నం అని చెప్పడం జరిగింది. పోలీస్ అధికారులు కంగ్రాట్యులేట్ చేయడం జరిగింది. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఊరేగింపు చార్మినార్ దాటి వెళ్ళడం జరిగింది. కొంతమంది ముస్లిం సోదరులు మక్కాలో ప్రార్థనలకు వెళ్ళడం కూడా

In the meanwhile, another Mosque was demolished in Champapet. There was arson and the details of it were given by my learned colleague, Mr. P. Nageswara Rao. Another Mosque was tried to be destroyed in Ibrahimpatnam. There was another incident in Begum Bazar. For peacefully protesting 75 to 100 people were arrested but in the case of people involved in arson and desecration of the Mosques none was arrested. No case was registered against them.

Now, whatever the statement that has been given by the Government says that the City Police vehemently objected to the immersion on Friday. Did not the Police have enough powers to stop that immersion on Friday? They could have invoked the provisions of law. There is a provision for it. The Police should have said that they wanted the immersion done on

Saturday ancitipating breach of peace. Why did not the Police relent? This question needs to be answered.

Another thing is, as it has been reported in the News-papers and as has been said by my learned friend the M.L.A. from Karavan, when I reside in Himayathnagar why should I have to go to Charminar. Sir, may be he does not move in his area. But, I have love and sympathy for the people in my Constituency. From morning 6 O Clock I keep moving around in my Constituency. Not only on that day but before that also. I have been trying to ward off the doubts and apprehensions which the people in my Constituency entertained. I was standing quite far away from the Ganesh procession. Some people from the procession came and congratulated me for being there. I also extended my thanks to them and I requested them that let the procession pass on peacefully. It was already 12.35 p.m. and the Friday prayer sermon started. I requested the Inspector of Police present there. This can be verified. Mr. Yadagiri Reddy, the A.C.P. of the Task Force and Mr. William Karry, the Inspector of Police were there. In the meanwhile, some miscreants threw colour on me but I was not provoked. I had not even turned my face around because I knew that if I had turned my face there could have been some kind of resiprocatory act. Mr. Yadagiri Reddy and Mr. William Karry requested me and I acceeded to their request. I just said that I did not want any trouble and I just wanted that the procession passed off peacefully. But, in the meanwhile there was exchange of stone pelting. My Jeep Car was damaged and the witness of the whole incident was Mr. Basith, the Addl. Commissioner of Police. That procession had to pass through CHowk Mosque and Lal Bazar where the properties of minority people are situated. Some people said that if the procession whould go from there then there was bound to be some trouble. We requested when they were throwing stones from the other side. They had lathis in their lorries and the lorry which was responsible for creating the trouble at Chowk - I give the registered number of the lorry right now. I have given the number to the Commissioner of Police. The number of the lorry is AAT 2451. That lorry was hired by Gowliguda Golden Press. It is for the Police to verify that. They need not believe my version alone. But, hats off to the Circle Inspector of Police, Hussaini Alam Police Station, who had the foresight to tell that the procession should take diversion. I very much agree with his deligent act. There are no two questions about that.

Regarding the version of my Hon'ble learned friend and college from Karavan that why should I go to Afzalgunj I would like to say that I am M.L.A. representing the people of one constituency. The same thing can be said about him. What was he doing there? When the problem arose I went to Afzalgunj

and at that time there the shops were half-burning and underneath Nayapul there was a Darga. The Hon'ble Commisioner of Police said the Police force posted for the procession was never posted earlier in such large number in the history of Andhra Pradesh.

Big granite stones were thrown on the Darga underneath Nayapul and the dome of the Darga was damaged. Some miscreants threw burning cloth on the Darga which, in turn, lighted the holy cloth on the Darga. When the people living underneath the Darga went to extinguish that fire the C.R.P.F. and the so called Rapid Action Force threw three tear-gas shells. They did not want the people to extinguish the fire. Ironically, the Afzalgunj Police Station was not far off from the place and the distance was not even eight to ten feet away and that Police Station personnel were standing there as innocent bystanders. Unfortunately, as I have been arrested I could not bring the empty tear-gas shells. The trade-mark on the empty tear-gas shells clearly say that they belong to Border Security Force. *** A Fire Engine was kept there but those people also could not extinguish the fire because the Officer from the Fire Services told me that they were ordered not to extinguish that fire. Sir, what is this? Is it not a clear-cut case of instigation of communal violence? It has been perpetrated by those people who are responsible for the demolition of the Babri Masjid. Sir, who are responsible for the demolition of the Babri Masjid?

Manlaman and Manlahastath supported Sri Chandrababu Naidu because it wants to save this State from the communal frenzy. Our country was established on the basis of Secularism. We do not want Fascist or Nazi regime should come over here.

Sir, I would like to say again as to who was responsible? *** I was arrested on that day.

Sri P. Ramaswamy:- Sir, he is mentioning names. Whatever facts are mentioned....

Mr. Speaker:- Ramaswamy garu, please take your seat.

Sri Asaduddin Owaisi:- Sir, I have not named anybody. In keeping with the rules of the House I have not named anybody. Atleast, I have the courtesy.

(Interruptions)

***Expunged as ordered by the Chair.

రూలు-304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు : [illegible] 1995.

(1) హైదరాబాద్ నగరంలో 8-9-1995వ తేదీ నుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి. ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుట గూర్చి

Mr. Speaker: Mr. Owaisi, please proceed. [illegible] garu, he has not referred to anybody. He has not [illegible] to any rate.

Sri Asaduddin Owaisi:- Sir, at Moghalpura I have seen with my own eyes that the Police were beating small children of the age of 10 - 12 [illegible] black and blue. I went there requested [illegible] are the [illegible] of the Task Force who was standing barefoot apologising to me. He confessed before me: 'Sir, we have done something wrong and we will take out the Police Force from here.' What I am trying to say is that the entire Police force was standing at the Afzalgunj Police Staion when the shops were being looted and the shops were being burnt and the Darga was being desecrated. What was the Police doing? For peacefullyprotesting we were booked under a Section which meant waging war against India. Do the Police have some common sense? I agree that no system in the world is fool-proof. But, if some things are happening underneath your nose you have to do something about it.

On a complaint at the Charminar Police Station I was arrested. The statement says that Asaduddin Owaisi has been released on the same afternoon when the trouble started. I challenge them to prove this thing. I challenge the people who have made this statement because I can categorically say that in the case of matters connecting with the law and order it is not the Telugu Desam Party which is running the Government. The Govrnment is run on the dictate and the whims and fancies of the Police force. I request them that it is now the time to look into it. Proper steps should be taken betimes. You must have your own policy. You are in charge of the Government and you deal with the problems. Do not rely on the Police force blindly. The Intelligence police want that the M.I.M. and the Government to clash. All along, they have been giving wrong reports.

Sir, another thing is, Riyasathnagar Darga was desecrated. What has been done so far? How many arrests have been made so far? On the other hand, we have been made the victims.

It has to be pointed out here that when this Government took the vote of confidence only three parties supported it; which the Treasury Benches know. From that angle this conspiracy should be looked into.

Sir, the Shiv Sena has entered the State of Andhra Pradesh and we very well know its ideology and its programmes. So, it is the responsibility of the Government to check the Fascist parties which are responsible for causing loss of lives and economic deprovity to the minority sections.

I request the Hon'ble Home Minister to order that the innocent people are released and whatever cases which have been imposed on them should be verified and taken back. If this is not done, I am afraid that this will, in the long run, damage your credibility in the eyes of the minorities. Sir, let him not think that I am pleading with him and I am not one of those politicians who will stand and tell you the importance of the minority vote. It is for you to understand and it is for your to lok into it and to take decisions in the coming months.

Sir, the Krishna Rao Committee Report which was submitted on the 1984 communal riots clearly said that whatever religious procesionos that are being taken after Independence should be banned immediately. I, therefore, request the Hon'ble Chief Minister to ban the Ganesh procession because if in the name of God a poor person is being abused, then, what is the point of having this procession? Every year there is some trouble. Is the M.I.M. responsible for it? Let the police be brave enough and accept their mistakes. Mr. Bal Reddy also said that because of the highhandedness and because of the high activity of the Police personnel charged with the responsibility of Security one Constable pulled down the driver of a lorry, dragged out the Ganesh Idol and drove away the lorry. By the time he was braved, damage was already done to the Idol. I want the Police to accept this mistake. I want the Government to look into this thing. The trouble errupted from there and those people were directed by some communal leaders to destroy the minority properties. This angle should be looked at.

Lastly, we want a judicial enquiry into the whole incident. We want peace in this City. This City is famous for the Ganga-Jamuna culture. Every time, we live peacefully and cordially.

Now, what the Government has to do? They have to look into as to why this incident has happened. This thing has happened because of economic depravity and because of racism in the Police force. It is because of low representation of minorities in the Police force. It is because of low representation of minorities in the various departments of the Government. These things should have to be looked into. The development of the whole City should have to be looked into. That determination should be thre and you have to take the people into confidence. We are ready to co-operate with you.

I request the Government, through you, that an exgratia payment of one lakh rupees should be given to the people who have died in that incident and fifty thousand rupees should be given to the people who are injured.

I, once again, say that we are for peace and I end my speech on this note that let justice be done; otherwise, the skies fall.

1.00 శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా...
మ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సి.పి.ఐ. పార్టీనుండి యిద్దరు, సిపిఐ(యం) నుండి యిద్దరు మాట్లాడడానికి అవకాశం యిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఎందుకు నెగ్లెక్టు చేస్తున్నారు?

Mr. Speaker:- Let him finish.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు ఎంతమంది మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. మాకు కూడా అవకాశం యివ్వండి.

Mr. Speaker:- I will give opportunity. Let the Leaders finish first.

శ్రీ పి. పురుషోత్తమరావు:- గణేశ్ నిమజ్జనం రోజున హైదరాబాదు నగరంలో సంభవించిన ఘర్షణ విషయం ఈరోజు చర్చించడం జరుగుతోంది. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. ఇది హైదరాబాదు నగరానికి సంబంధించిన విషయం అయినా రాష్ట్రం మొత్తానికి ఎఫెక్టు అయ్యే పరిస్థితి వుంది. ఇది రాష్ట్ర రాజధానీ కనుక ఎంతోమంది ఎన్నో రకాల కార్యక్రమాలకొరకు ఇక్కడకు రావడం, పోవడం జరుగుతూ వుంటుంది. అంతే కాకుండా హైదరాబాదు చుట్టుపక్కల ప్రదేశాలు, కొన్ని తెలంగాణా ప్రాంతాలు కూడా ఎఫెక్టు అయ్యే విషయం అందరికీ తెలుసు. నైజాం ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో వున్నప్పటినుండి, రజాకార్ మూవ్‌మెంట్ కానివ్వండి, మిలటరీ యాక్షన్ కానివ్వండి, ఇటు వంటి ఎన్నో సందర్భాలలో హిందువుల, ముస్లిముల యొక్క సహనం, ఓర్పు, మత సామరస్యం విషయంలో మనం చూశాము. మా ప్రాంతంలో హిందూ, ముస్లిముల మధ్య వున్న అనుబంధాలు, ఆత్మీయతలు ఈనాటికి కూడా చెక్కుచెదరకుండా వున్నాయి. ప్రతి గ్రామంలోను అన్నదమ్ముల వలె, అక్కచెల్లెండ్లవలె, బావా బావమరుదుల వలె ఎంతో ప్రేమతో వరుసలు కలుపుకొని పిలుచుకోవడమే కాకుండా, ఒకరి పండుగలకు, ఉత్సవాలకు మరొకరిని పిలవడం రాకడ పోకడలు కూడా వున్నాయి. పేదవారు కానివ్వండి, జమీందారులు పట్వేదారులు కానివ్వండి, హిందూ ముస్లిములు ఒకొరినొకరు తమ పండుగలకు ఉత్సవాలకు మరొకరినీ **పిలవడం** ఆనవాయితీగా వుంది. వారికి మతకలహాలు, మత కల్లోలాల విషయం నమ్మకం లేదు. ముఖ్యంగా హైదరాబాదు నగరంలో మతకల్లోలాలు

ఏవిధంగా జరుగుతున్నాయనేది ఆలోచన చేయవలసి వున్నది· ఇందుకు రెండే రెండు కారణాలు కనబడుతున్నాం. అవి రాజకీయపరమైన కారణాలు కావచ్చు లేదా డబ్బు ప్రలోభంవల్ల గందరగోళం సృష్టించే దేశ విభజనకు, రాష్ట్రాభివృద్ధిని కుంటుపరచడానికి చేసే కార్యక్రమాలే తప్ప మరోరకంగా జరగడానికి ఆస్కారం లేదు. ఎంతో కొంత ఉపయోగం లేనిదే ఈ కార్యక్రమాలు జరగవలసిన అవసరం లేదు. ఈనాడు ఇందులో బలి అయ్యేది ఎవరు· ధనవంతులు బలి కావడంలేదు· కేవలం పేదవారే బలి అవుతున్నారు· పేదవారు, రోడ్ల మీద పోయేవారు, రిక్షా ఎక్కేవారు, బ్రతుకుతెరువు కోసం హైదరాబాదుకు వచ్చిన వారు, మతకల్లోలాలకు, వయొలెన్స్‌కు ఆహుతి అవుతున్నారు· 1980 నుండి మనం ఇటు వంటి కార్యక్రమాలు ఎక్కువగా చూస్తూ వున్నాము. ప్రభుత్వాలు మారినప్పుడు కానీయండి, వేరే కార్యక్రమాలు జరిగినప్పుడు కానీయండి కొన్ని సందర్భాలలో రూమర్స్ ఎక్కువగా ప్రచారం చేయడం జరుగుతోంది· లారీలలో, జీప్స్‌లో క్యాసెట్స్ పెట్టి, ప్రజలు హాహాకారాలు చేస్తున్నట్లుగా క్యాసెట్స్ వినిపించి ప్రజలను రెచ్చగొట్టే విధంగా చేసిన సందర్భాలు, మనం, పోలీసులు కూడా చూడడం జరిగింది· ఎక్కడో సంఘటన జరుగుతే, రూమర్స్‌ను ఎక్కువగా ప్రచారం చేసి అక్కడ ఆ వర్గం వారిని చంపారట, యిక్కడ ఈ వర్గం వారిని

1·10 ని· అండ్ 1·20 ని·

చంపారట అంటూ రూమర్స్ ప్రచారం చేయడం ఎక్కువగా జరుగుతోంది· కమ్యూనల్ వయొలెన్స్ ఎక్కడ పుడుతున్నదీ, దీనిని సృష్టిస్తున్నవారు ఎవరు అనే దానిని ఐడెంటిఫై చేయాలి· ఆ విధంగా ఐడెంటిఫై చేసి, పోలీస్‌స్టేషన్ వైజ్‌గా – ఏ విధంగా అయితే జేబు దొంగతనం చేసే వారి ఫోటోలు, వివరాలు పోలీసు స్టేషన్స్‌లో పెడతారో – ఆ విధంగా కమ్యూనల్ వయొలెన్స్‌కు పాల్పడే వారి వివరాలు, ఫోటోలు ఉంచాలి·ఏదో తాత్కాలికంగా లోకల్ లీడర్స్‌ను అరెస్టు చేయడం, ఆ తరువాత వదిలివేయడం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి· నిజమైన కల్‌ప్రిట్స్‌ను ప్రభుత్వం సరిగా గుర్తించలేకపోతున్నది· అందు వల్లనే ఈ వయొలెన్స్‌ను ఆపలేకపోతున్నాం· వాస్తవానికి సామాన్య ప్రజలకు ఈ వయొలెన్స్ మీద ఇంటరెస్టు లేదు· కేవలం నలుగురైదుగురు వ్యక్తులు తమ ప్రయోజనాలకోసం లక్ష లాది జనాభా ఎఫెక్టు అయ్యేటట్లు చేస్తున్నారు· దీనిని మనం ఖండించవలసిన అవసరం ఉంది· దేశ సమైక్యతకు, సమగ్రతలకు భంగకరంగా మనిషిని మనిషి చంపుకొనే పరిస్థితిని చూసి ఎం ఎల్·ఏ·లు, రాష్ట్ర యంత్రాంగం సిగ్గుతో తలదించుకోవాలి· రెండు వేల సంవత్సరం వస్తున్నప్పటికీ, ఇప్పటికీ కమ్యూనల్ వయొలెన్స్ గురించి మాట్లాడుకొంటున్నా మంటే సిగ్గుపడాలి· హైదరాబాద్ యొక్క 400 సంవత్సరాల చరిత్రను కాపాడాలంటే ముఖ్యంగా కావలసింది చిత్తశుద్ధి· హిందూ, ముస్లింల రక్తం ఒకే విధంగా ఉంటుంది కాబట్టి, ఆ భావంతోనే ఐకమత్యంగా ఉండాలని మనం ప్రజలకు అపీల్ చేయాలి· ప్రక్క వాడి ఇల్లు కాలిపోతే మనకేమిటని ఊరుకొంటే, రేపు మొత్తం ఊరే కాలిపోతుందనే విషయాన్ని ఇక్కడ మనం గమనించాలి· కాబట్టి మనమందరం ప్రజలకు అపీల్ చేయాలి సామరస్యంతో మెలగాలని· పీస్ కమిటీలు ఏర్పాటుచేసి కార్యక్రమాలను చేపట్టాలి· ఏదో ఇటువంటి సంఘటనలు జరిగినపుడు ప్రతి వారు నాలుగు మంచి మాటలు మాట్లాడడం,

ఊరేగింపులు జరపడం, అటు తరువాత ఆ విషయం గురించి మరచిపోవడం జరుగుతున్నది. ఆ విధంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన పీస్ కమిటీలు ఏర్పాటుచేయాలి. అదే విధంగా ఈ సంఘటనలో మరణించిన అయిదుగురి కుటుంబాలకు, గాయాలైన 60, 70 మందికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు కొంత మంది సభ్యులు అభియోగాలు చేసుకొన్నారు. అభియోగాలు కాదు ముఖ్యం, కమ్యూనల్ వయొలెన్స్ పూర్తిగా సమసి పోయేటట్లు చర్యలు తీసుకోవాలి. జరిగిన సంఘటనల మీద విచారణ జరిపించేందుకు, హైకోర్టు సిటింగ్ జడ్జి చేత జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించి, భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా అన్ని మతాల ప్రజలకు అపీల్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Sri Basheeruddin Babukhan (Bodhan):- Speaker Sir, the events of the last one or two weeks have indeed brought a lot of pain and created a lot of fear. They have also pained some of the Members of this House, what they perceived to be injustice at the hands of the police as also at the hands of the State. I would briefly recaptulate the event of the so-called demolition of a mosque at Kagajguda which is an old Qutub Shahi Mosque. In fact the damage to the mosque and the boundary wall was caused not deliberately by anybody, but by the fall of branch of the tree that stood there. There were rumours at that time because of some dynamite which was used in the vicinity that a bomb had been planted and burst. Therefore, that also created a lot of tension. At that time, as Minister for Minorities and Wakf, I have ordered that the boundary wall of the mosque at Kagajguda be constructed and the same is now being undertaken, so that protection of the mosque and the Quabaristan around it would be done immediately. Then the event of 17th August, of burning of jainamaz on the upper floor of the mosque at Kalikamaan took place after mid-night. The leaders of the Majlis and M.B.T. and others came on the scene. They had seen what exactly happened. The police explained that this might have been caused accidentally. I was told that they were satisfied and went home. But a third group came along in the afrernoon,

known as Muslim Shabban and they also wanted to demonstrate. When the other two Majlis parties came to know of this, they also arrived in the afternoon and all the three groups started Dharna and demonstration. This caused lot of tension in the area. I was informed of this and I went there because the Home Minister was not present and the Chief Minister was not in the town. They had gone on Sadassu in Coastal area. So I rushed to Kalikamaan and visited the area. The upper floor on which the jainamaaz was placed had been burnt. The local M.L.As. accused certain persons there and they requested that they should be taken into custody and that they would disperse from there. I have also requested the local leaders to accept the police suggestion that they would arrest the accused. I have given instructions that whoever is accused should be arrested whether on charges or in preventive custody, so that the situation would be brought under control. Thereafter I went away as I had to go to Anantapur by 4.00 p.m. train. I believe, after I had gone, there was a lathi charge - whether it was justified or not I do not know, but after that lathi charge the local people there destroyed some buses. They have damaged a Mandir also, for which I think even the M.L.As., and persons belonging to my community and all Muslims and all others would feel terribly ashamed that this had never happened in Hyderabad and that this had to happen on this occasion.

Speaker Sir, when I learnt of the destruction and the damage caused to the Mandir when a message was conveyed to me on the train, I came back half way through to Hyderabad and proceeded to see the Mandir and to pacify the people there. They were very much agitated naturally as something very disgraceful had taken place in the damage to the Mandir at that place. The Home Minister also arrived there the same morning. He also visisted the area and I accompained him. He

also visited the Kalikamaan Masjid and tried to pacify the M.L.As. and M.Ps. present there and the gathering. I think at that point of time everything had got almost to normality because what he explained was accepted. Speaker Sir, all these events, though small in nature, only point to one thing, that there are forces in our State and there are forces in Hyderabad City which are now bent upon creating an impression or doing something that would damage the prestige of the Government. There is definitely a well-designed conspiracy to damage the prestige of this Government. Sir, in the previous Congress rule for 4 to 5 years continuously there were riots in the City. There was curfew imposed in the twin cities very often and Hyderabad acquired a name of Curfew-City in those days. But when Telugu Desam arrived and N.T.R. regime started, this was totally stopped and we acquired a reputation and Telugu Desam also acquired a reputation....

(Interruptions)

Sir, during the seven years regime of Telugu Desam, not even once any communal riot accurred in the twin cities or in the State. We can proudly say that it was because of the policy of the Telugu Desam Party, it did not happen. Whenever these things happen, it is the Government that gets bad name. Therefore, it was a party policy also and we discussed it in our party force and even in Gandipet where we had our Party Headquartes whenever party Sadassu and party annual functions are held. We have pronounced that these will never be allowed to happen and even if that happens it shall be curbed in the shortest possible time. So, that was a Party policy and it was implemented by the Government very very effectively.

Then came 1990 and the Hyderabad City which had for 400 years never seen anything like it, massive and most horrible riots took place in the Twin Cities in the regime of the

Congress Party. About 300 people are known to have lost their lives, killed by one another. How can a City, where millions have lived for decades and centuries in such peaceful manner, be reduced to a situation where people about 300 were killed? I do not think any other City before that has ever experienced a situation like this. I think the Government of the time has answered for it. Came 1994 and the people have seen that the Congress Party was thrown out. Sir, with the restoration of Telugu Desam rule in Andhra Pradesh again, peace would have restored and it would be a proof that no communal incident or no incident of any such nature has taken place, but as I have said first, it is now a conspiracy and a well-planned one that is being tried to be executed to see that a bad name is brought to the Telugu Desam Government. Sir, in 1990 and thereafter whenever there was some bomb blast in the City, indeed the role of the police at that time and also after the blast has been very very harsh and sometimes very partisan. In 1990 riots there were some F.I.Rs. issued, some of which I have seen myself, where it was said 'Ramulu and five others' involved in so-and-so incident, and elsewhere 'Rahim and 50 others and 500 others' involved in so-and-so-incident. What is the result of this? When there are no names of these 50 or 5 others mentioned, an allegation was made very very often directly - and many of them are sitting here - that the police officers, police constables and police personnel in the Old City have gone about in search for these un-named people and it is alleged that they have collected money from these people and they have threatened them to arrest if they do not pay the money. This is how the deterioration in the police has come about. The then Government have allowed these F.I.Rs. to be filed, instead of having closed these cases. No Government would allow the people who are really involved, to go scot-free and no party would let them free. But, however, these F.I.Rs. continued to be in existence. Sir, I would

appeal to the Government also now that these F.I.Rs. which have come in the 1990 Congress regime should be withdrawn in the case of innocent persons.

Sir, under the 15 Point Programme of the Prime Minister, what has been clearly mentioned is that to maintain peace in cities and towns it is necessary that the police should be a balancing force and that there would be communal equilibrium in such force. I would urge the Government to see that there is balance in the police force. The incidents described by the members here at Hussainiaalam and Afzalgunj might not have happened if there was a balancing police force, also commanded by people who had respect for both religions. Therefore, bringing a balance in the police force is necessary.

Sir, there are thousands and thousands of people killed during the past few decades - Hindus, Muslims or others - in communal riots. Yet, I do not think anybody has been sent to gallows. This is one of the reasons that the communal riots still continue to take place in this country. It will happen as long as we do not punish the guilty and they are allowed to go scot-free. Everybody should be set free just because a case is booked in the name of Galata? No, we must see that those who are really guilty are tried and punished in a most severe manner.

Sir, again under 15 - Point Programme of the Prime Minister, it has been promised to set up special Courts to try the communal offenders. But this has never happened. Where are these Special Courts? I would urge the Government of India and my own Government also to see that the Special Courts are constituted so that communal offenders are tried and punished so that there is a deterrent for those who indulge in communal riots and kill the innocent people.

Sir, one more factor has to be brought to the notice of the House. It is needed diplorable to see the pathetic living conditions of the Old City. I would urge my fellow members who had never been to Old City to go to Old City and see how things are brooding there and in what conditions people are living there. While in the opposition, I said that the Muslims are living in the mohullas. Like flies and the little warms that crawl in the drains, around these drains are living the Muslims in the Old City. Majority of the people living there are Muslims. I do not say that other poor people are not living in those areas. Therefore, it is the need of the hour that the Government pays attention for the development of the Old City in such a manner that the human resources and the entire community that lives there also develops and they are provided with proper education, health care and all infrastructure and all means of livelihood, so that we do not criminal people that would take part in the communal riots, disturb peace and kill each other in the bargain.

Sir, I would like to point out that our Hon'ble Chief Minister, Sri Chandrababu Naidu Garu has promised both in this House and outside on every platform so far since the incidents started that this Government will take most severe action against those indulging in communal violence, killing each other and destroying innocent people's property. I am sure that Sri Chandrababu Naidu, our Chief Minister and the Leader of the House means every word what he says. I feel that the House should be reassured and the people should be reassured thaet the Government will take every care to see that the guilty is punished, this type of incidents will not recut and there will be an enquiry to see how and who is trying to disgrace this Government and bring disrepute to the Telugu Desam Party.

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీ నుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

Finally Sir, there have been some arrests made of some members of this August House, applying criminal law Sections against them, when they should have been merely taken into custody on the basis of preventive detention, as is normally done. Perhaps, that has been a mistake. Through you I would request the Government that this mistake should be corrected.

1.30 మ. Sir, I on my own behalf and being Leader of the Minorities in the Telugu Desam Party and also in the State, appeal to every section of the community, including various political groups, that they should restore peace. We shall bring peace, because we cannot afford to quarrel among ourselves. Sir, I cannot imagine a situation wherein we will get up in the morning and go to the nearest tea shop and talk to each other or else get up in the morning which manjan powder in our mouth and have a chat with each other and start killing each other in the next morning. Sir, I firmly believe that it is not possible that people of their own will do it. It is only possible when somebody else makes them and forces them to do it. That is how things will take place.

Sir, a mention was made regarding Siva Sena. It is true that Siva Sena has arriued. Sir, we know very well what Siva Sena has done in Bombay city. They arrived with a bang and ransacked the office of Al Kabir Abattoir. It was wrongly preceived that Al Kabir bearing a Muslim name perhaps is a Muslim property. In fact, it has nothing to do with the Muslim Comminity. The factory is run by a Punjabi Hindu Mr. Sabarwala and others. However, an agitation was launched against Al Kabir and Siva Sena which want to establish itself, sided with such parties and groups which were agitating against the establishment of Al Kabir and raided the factory. I hope that they may severely be punished.

Sir, I again appeal to all sections of the Society, throughout the State to maintain peace and amity. We have successfully restored peace in our State and I am sure that peace will be restored in the twin cities of Hyderabad and Secunderabad.

Thank you Sir.

## ప్రకటనలు

### (1) ఎమినిటీస్ కమిటీ ఏర్పాటు

Mr. Speaker:- Under Rules of Procedure and Conduct of Business of the A.P. Legislative Assembly, I have nominated the following Members to be on the Committee on Amenities.

| | | |
|---|---|---|
| 1. | Hon'ble Speaker | .... CHAIRMAN |
| 2. | Sri P. Ashoka Gajapathi Raju, Minister for Finance and Legislative Affairs. | .... MEMBER |
| 3. | Sri Ch. Ayannapatrudu, Minister for Roads & Buildings. | .... MEMBER |
| 4. | Sri A. Madhava Reddy, Minister for Home. | .... MEMBER |
| 5. | Sri M. Kodanda Reddy | .... MEMBER |
| 6. | Sri Ch. Rajeswar Rao | .... MEMBER |
| 7. | Sri J. Ranga Reddy | .... MEMBER |

SPECIAL INVITEES

| | | |
|---|---|---|
| 1. | Sri K. Yerrannaidu | .... MEMBER |
| 2. | Sri Ch. Vidyasagar Rao | .... MEMBER |
| 3. | Sri Mohd. Amanullah Khan | .... MEMBER |
| 4. | Sri Asaduddin Owaisi | .... MEMBER |

## ప్రకటనలు

### (2) శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ అసదుద్దీన్ ఒవైసీగార్లు చేసిన వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగింపుట

మిస్టర్ స్పీకర్:- ఇప్పటివరకు మాట్లాడిన మెంబర్ల స్పీచెస్‌నుండి కొన్ని వాక్యాలు డిలీట్ చేయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది· బద్దం బాల్‌రెడ్డిగారు మాట్లాడిన దాంట్లో కొంత ప్రొవొకేషన్ స్పీచ్ ఉందని చెప్పారు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నేను ప్రొవొకేట్ చేయలేదు· శాంతి గురించి మాట్లాడాను· ప్రొవొకేట్ చేసి ఎందుకు మాట్లాడతాను? ఉన్న వాస్తవాలు చెప్పడం తప్పు కాదు·

Mr. Speaker:- *** (అన్న మాటలను తీసివేయడం జరిగింది)

Mr. Asaduddin Owaisi also unsed one sentence stating that ***. This sentence should also be deleted.

Now, the House is adjourned to meet again at 4.00 p.m. today.

(The House then adjourned at 1.30 p.m. to meet again at 4.00 p.m. on the same day)

(తిరిగి సభ సాయంత్రం 4·00 గం·లకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## రూలు-304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు

### (1) హైదరాబాద్ నగరంలో 8·9·1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం·ఎల్·ఏ·లను అరెస్టు చేయుటను గూర్చి

శ్రీ ఎం· కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను 2, 3 సజెషన్స్ మాత్రమే చేసి కూర్చుంటాను· పాత పట్టణంలోని శాంతిభద్రతల విషయమై చాలామంది గౌరవ శాసన సభ్యులు చాలా విషయాలు తమ దృష్టికి తీసుకువచ్చారు· నేను ఆ లోతుపాతులలోకి పోదలచుకోలేదు· ఇందులో చాలా సున్నితమైన సమస్యలున్నాయి· లౌకిక వాదులందరూ ఆదుర్దాపడుతున్నారు· ప్రతిసారి ఈ సమస్య రావడం, పాత పట్టణంలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించడం జరుగుతోంది· దీనికి ఒక నిర్మాణాత్మకమైన కార్యక్రమం జరగడంలేదు· గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టడానికి నిర్ణయం తీసుకున్నది· అధ్యక్షా, పాత పట్టణంలో కాని, కొత్త పట్టణంలో కాని - హైదరాబాద్ సిటీలో అప్పుడెప్పుడో నిజాం కాలంలో ఏర్పాటు చేయబడిన పోలీసు స్టేషన్లు ఉన్నాయి· ఆ పోలీసు స్టేషన్లలో కూడా సరియైన వసతులు

*** Expunged as ordered by the Chair.

లేవు, వాహనాలు లేవు, అధునాతనమైన పరికరాలు లేవు దీనికి కూడా ఒక కమిటీని వేశారు. హైదరాబాదు సిటీలో మత కల్లోలాలు జరగడం అనేది సాధారణమైన పరిస్థితి అయి పోయింది. పోలీసు స్టేషన్ల పరిధి ఇప్పుడు ఎక్కువ అయిపోయింది. పాత పట్టణంలో ఏమైనా కొట్లాటలు జరిగినా, ఆస్తి నష్టం జరిగినా, పోలీసులకు కబురుపెడితే పూర్తిగా దగ్ధం అయిపోయిన తరువాత పోలీసులు రావడం జరుగుతోంది అందువల్ల ఈ పోలీసు వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి, ఔట్ పోస్టులు కాకుండా, అవసరమైనంత మేరకు పూర్తి స్థాయి పోలీసు స్టేషన్లు పెట్టమని కూడా కమిటీ రికమెండ్ చేసింది.

కీర్తిశేషులు అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పాత పట్టణాన్ని అశ్రద్ధ చస్తున్నారు, అక్కడ ప్రజలకు అసౌకర్యంగా ఉంది, ఇటువంటి మత కలహాలు జరగకూడదని ఒక సదుద్దేశ్యంతో కులీ కుతుబ్ షా డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటుచేసి పాత పట్టణాన్ని — స్వతంత్రంగా అభివృద్ధి చేసుకోడానికి కొన్ని కార్యక్రమాలు అప్పగించారు. కానీ ఆయా ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడంవల్ల పనులు జరగలేదు. పాత పట్టణంలో చాలా చిన్న చిన్న సందులు ఉండి దుష్టశక్తులు అక్కడ అల్లర్లు చేయడానికి అవకాశం కల్పిస్తున్నాయి. ఆ సందులలోకి ఎవరైనా వెళ్లడమే కష్టం. అందువల్ల, బడుగు, బలహీన, పేద వర్గాల వారు నివశించే ఆ చిన్న చిన్న సందులలో రోడ్లను వెడల్పుచేస్తే, అవసరమైనపుడు పోలీసు వారు ఎక్కడికైనా తమ వాహనాలను తీసుకుపోవడానికి వీలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేశారు. ఇందులో 'హుడా' మునిసిపల్ కార్పొరేషన్, వాటర్ వర్క్స్ శాఖ, ఎలక్ట్రిసిటీ బోర్డు, పోలీసు శాఖల వారందరినీ ఇన్ వాల్వ్ చేసి, ఆయా శాఖలన్నిటి సమన్వయంతో కార్యక్రమాలు చేయాలి కానీ, ఏదో నామ మాత్రంగా చేస్తే అయిపోయేది కాదు. దీనికి ప్రత్యేకంగా నిధులు సమకూర్చాలి. ఆ విధంగా చేసిననాడు మంచి ఫలితాలు వస్తాయని నేను మనవిచేస్తున్నాను.

వినాయక చవితి కానీ, మరొక సందర్భం కాని — వీటిని కొన్ని రాజకీయ పార్టీలు కాని లేకపోతే కొన్ని మత సంస్థలు కాని ఒక ఆధారంగా, అవకాశంగా చేసుకుని రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నిమజ్జనం కార్యక్రమం గురించి చెప్పా లంటే — ఒక విగ్రహాన్ని పెట్టాలంటే పోలీసువారు అనరాని మాటలంటారు. ఒక మైకు పెట్టాలన్నా చాలా ఇబ్బంది పెడతారు. రకరకాల ఇబ్బందులు పెడతారు. అన్ని మతాల వారిని గౌరవించాలి. మొహరం జరిగినా, వినాయక చవితి జరిగినా, లేదా ఇంకొక పండుగ జరిగినా, దానికి అన్ని వసతులను కల్పించే బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. నిమజ్జనం విషయంలో అనేక ఇబ్బందులున్నాయి. వీటికి చాలా కమిటీలున్నాయి, పీస్ కమిటీలు ఉన్నాయి. హైదరాబాదు సిటీలో ఇంత పెద్ద ఉత్సవం జరిగితే మమ్మల్ని ఎవరినీ మీరు మీటింగుకి పిలవలేదు. పొరపాటు ఎవరి దగ్గర జరిగినా దానిని సిదిద్దుకోవాలి. మేము సరియైన సూచనలు చేస్తామనా, ఇంకొకటనా మమ్మల్ని పిలవలేదు?

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

ఈ నిమజ్జనం కార్యక్రమం విషయమై 'హుడా' ఒక సూచన చేసింది. అప్పటో మునిసిపల్ కమీషనర్, పోలీసు కమీషనర్, ఎలక్ట్రిసిటీ బోర్డు, వాటర్ వర్క్స్ శాఖలన్నిటినీ సమావేశపరచి మాట్లాడి, హైదరాబాదు, సికింద్రాబాదులలో అనువైన చోట్లు పెద్ద ఎత్తున, స్పీడ్‌గా ఆ రోజు నిమజ్జనం చేయడానికి, భక్తులకు ఇబ్బంది లేకుండా, ప్రొసెషన్‌కు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఒక పథకం తయారుచేయడం జరిగింది. ఆ సూచనలు 'హుడా' దగ్గర ఉన్నాయి వాటిని తెప్పించుకుని అమలుపరచడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఉదయం ఒవైసీగారు మాట్లాడుతూ 'కృష్ణారావు కమిటీ' చేసిన సూచనల గురించి ఒక మాట అన్నారు. ఆ రిపోర్టు ఎప్పుడైనా చర్చించుకుని, దాంట్లో వున్న మంచి ఉద్దేశ్యాలను తీసుకుని, దానిని అమలుపరచడానికి ప్రయత్నించాలి. ఉదయం తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యుడు శ్రీ బాబూఖాన్‌గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. 1990 లో హైదరాబాదు సిటీలో 300 మంది ఈ మత కల్లోలాల సందర్భంగా చనిపోయారని అన్నారు. దీనిని మీరు చాలా లోతుగా ఆలోచన చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా లౌకిక సిద్ధాంతాలను నమ్ముకున్న పార్టీ. మేము ఎప్పుడూ పాత పట్నంలో ప్రశాంతత ఉండాలని, హైదరాబాదు సికింద్రాబాదు పట్టణాలలో ప్రజలకు ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా ఉండాలని, మత విద్వేషాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే ఆలోచనతో, అభిప్రాయంతో చాలా చర్యలు తీసుకున్నాము.

మొన్న తెలుగుదేశం పార్టీ నిలువునా చీలిపోయినపుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు గవర్నరుగారికి ఇచ్చిన లెటర్‌లో "అయ్యా, రేపు వినాయక చవితి రాబోతోంది, అల్లర్లు జరుగుతాయి" అనే ఒక మాటను లోపాయికారీగా చెప్పడం జరిగింది. చెప్పడమే కాకుండా పొలిటికాప్టర్‌లో రాష్ట్రం అంతా తిరిగి ఏదో రకంగా ఆంధ్ర రాష్ట్రంలో శాంతిభద్రతల పేరుతో నష్టం కలిగించి, ఏ రకంగా అయినా అధికారం కాపాడుకోవడానికి ప్రయత్నం చేయడం జరిగింది. వారు ఇక్కడలేరు, నేను ఒక్కటి అడుగుతున్నాను. బాబూ ఖాన్‌గారు మాట్లాడుతూ మామీద బురద చల్లి వెళ్ళిపోయారు.

మీకు తెలియంది కాదు. ఆ రోజు ఏరకంగా అయినా శాసనసభను రద్దుచేసి తాను లాభపడాలనే అభిప్రాయంతో రెచ్చగొట్టే మాటలు మాట్లాడారు. ఆ విధంగా తాము అధికారంలో ఉంటే ఒక మాట, .అధికారం కోల్పోతే ఒక రకమైన మాట మాట్లాడడం ప్రజా స్వామ్యానికి మంచిది కాదు. రాజకీయాలకు అతీతంగా ఉండాలి. ఎంతోమంది ప్రాణాలు 4.10 పోయాయి. ముఖ్యమంత్రిగారు నిన్న పర్యటన చేసినప్పుడు అన్నారు. దీనివెనుక ఏ సా. రాజకీయ పార్టీ హస్తం ఉందో ఇంటలిజెన్స్ శాఖ ద్వారా తెలుసుకొని వారు ఆ మాట పత్రికల ద్వారా స్పష్టంగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఆ రాజకీయ శక్తులను

బయటపెట్టాలని చెబుతున్నాను· వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను· గౌరవ శాసనసభ్యుల ఇంటిపైన అటాక్ చేసి వారిని ఇబ్బంది పెట్టి వారి మీద కేసులు పెట్టారు ఈ రకంగా సంఘటనలు జరిగాయి· ఆ జరిగిన సంఘటనను కప్పిపుచ్చుకోవడానికి తమ అధికారాన్ని కాపాడుకోడానికి ప్రయత్నించడం మంచిదికాదు· శాసనసభ్యుల గౌరవాన్ని కాపాడాలి· ఇది టెంపరరీ మెజర్ కాదు· వారు అధికారంలో ఉన్నా, మేము అధికారంలో ఉన్నా ఉత్సవాలనేవి జరుగుతూనే ఉంటాయి· ఎవరి మతానికి సంబంధించిన పండుగలు వారు చేసుకుంటూ ఉంటారు· దీనికి శాశ్వతమయిన పరిష్కారం కావాలి· ఒక్క ప్రభుత్వమనే కాదు· పోలీస్ డిపార్ట్‌మెంట్ కాదు· డెవలప్‌మెంట్‌కి సంబంధించి హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మొదలుకొని అన్ని డిపార్ట్‌మెంట్స్‌ని సమన్వయపరచి ఎంత డబ్బు అయినా ఖర్చుపెట్టవలసిన అవసరం ఉంది· అవసరమయితే కేంద్రాన్ని అడగవలసిన అవసరం ఉంది· పాత పట్టణంలో లెక్కవేసుకుంటే ఈనాటివరకూ ఏ నాయకుడుగాని, నాయకుడి కొడుకుగానీ, నాయకుడి కుటుంబీకులుకాని ఒక్క పైసా కూడా నష్టపోలేదు· వారి ప్రాణానికి హాని జరగలేదు· ప్రాణానికి హాని కలిగింది అంటే ఆస్తిపాస్తులు నష్టం జరిగాయని అంటే పేద ప్రజానీకానిదే· నిజంగా వారిని లెక్కలు వేయమనండి· గతాన్ని అంతా ఒకసారి తీయమనండి· ఆసుపత్రికి నేను, జనార్ధన్‌రెడ్డిగారు, నాగేందర్‌గారు, కె·ఎం· ఖాన్‌గారు వెళ్ళి చూశాము· మా హృదయాలు ద్రవించుకుపోయాయి· 12 సంవత్సరాల బాలుడిని కత్తితో పొడిస్తే ఎవరయినా క్షమిస్తారా? ఏ సమాజం క్షమిస్తుంది? ఉదయం రాజేశ్వరరావుగారు బాధతో చెప్పారు· దీనికి మూలం ఎవరు అనేది కనుక్కోవాలి· ఆ సంఘటనను ఆసరాగా చేసుకొంటున్నారు· వినాయక చవితి రాబోతోంది, దీనిద్వారా ఏదో లబ్ధి పొందాలనే ఆశతో కొన్ని శక్తులు చూశాయి, చేశాయి· రెచ్చగొట్టే పరిస్థితులను సృష్టించారు· పేపర్లలో వీటన్నింటినీ చూడడం జరిగింది· దీనికి శాశ్వతమయిన పరిష్కారం కనుగొనాలి· లౌకికవాద పార్టీలయినా, శక్తులయినా ఇలా చేస్తూ ఉంటే కూర్చొని చూడడానికి తయారుగా లేము· రాజకీయ లబ్ధి గురించి ప్రజలను రెచ్చగొట్టి లాభం పొందుతామంటే ఎవరూ క్షమించరు· కాబట్టి దీనికి వెంటనే పర్మనెంట్ సొల్యూషన్ అవసరము· నిమజ్జనము కానివ్వండి, మొహరం కానివ్వండి, ఏ పండుగకయినా పర్మనెంట్ సొల్యూషన్ కావాలి పాత పట్టణంలో ఉండే ప్రతి పౌరుడి ధనము, ప్రాణము కాపాడడానికి శాశ్వతమయిన పరిష్కారం కనుగొనాలి· దానికిగాను ఎన్ని వందల కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టాలి· అవసరమయితే ప్రత్యామ్నాయంగా వేరే ఆలోచనలు చేయాలి తప్ప నిర్లక్ష్యం చేస్తే లాభం లేదని మనవిచేస్తున్నాను· ఉదయం మా పార్టీ తరఫున జనార్ధనరెడ్డిగారు మా డిమాండ్స్‌ని స్పష్టం చేయడం జరిగింది· ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగినవారికి ధన సహాయం చేయాలని చెప్పారు· దీనిమీద పూర్తి విచారణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జరిపించాలని చెప్పడం జరిగింది· ఏది ఏమయినా దీనిమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉన్నది· అధికారులను పెట్టి ఎంక్వయిరీ చేయించడం కాదు· కృష్ణారావు కమిటీ రిపోర్టు కూడా పరిగణనలోకి తీసుకోవాలి· గతంలో జరిగిన విషయాలు

పరిగణనలోకి తీసుకోవాలి. ఎవరినో దృష్టిలో పెట్టుకొని ఆషామాషీగా చేయడం కాదు. కొన్ని రాజకీయపార్టీల శక్తులు దీని వెనక ఉన్నాయని, కుట్రపన్నాయని ముఖ్యమంత్రిగారు స్వయంగా అన్నారు. మాకు కూడా అదే అనుమానంగా ఉంది. కాబట్టి హైకోర్టు సిట్టింగ్ జడ్జిలో ఎంక్వయిరీ చేయించమనండి. శాసనసభ్యులకు జరిగిన అన్యాయాలకు, అక్రమాలకు ఏ విధమయిన చర్యలు తీసుకుంటారో తీసుకోమనండి ఏ అధికారులు వారిని అవమానపరిచారో వారి మీద చర్యలు తీసుకోమనండి శాసనసభ్యులను అవమానపరిస్తే ప్రజలకు మంచిది కాదు. హోమ్ డిపార్టుమెంట్‌ని కాకుండా అన్ని డిపార్టుమెంట్స్‌ని సమన్వయపరచి శాశ్వతమయిన పరిష్కారాన్ని కనుగొనవలసిన అవసరం ఉంది దీనికిగాను మా పూర్తి సహకారం ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, .....

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, ఇంత మంది శాసనసభ్యులు హైదరాబాదు నగరంలో జరిగిన మతకల్లోలాల గురించి మాట్లాడిన దాని మీద జవాబు చెప్పడానికి హోమ్ మినిస్టర్‌గారు త్వరగా లేచినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారు జవాబు బాగా చెబుతారని ఆశిస్తున్నాను. పాత పట్టణంలో ఎప్పుడు ఏ ఉత్సవం అయినా మొహరం, బక్రీద్, రంజాన్, వినాయకచవితి మొదలయినవి ఏవి జరిగినా మతకల్లోలాలు జరిగి పేద ప్రజలు అమాయకులు చనిపోతున్నారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్‌ని అరికట్టాలి. దీనికి కారకులయిన వారు తప్పించుకుంటున్నారు. 18.8.95న జరిగిన సంఘటన హోమ్ మినిస్టర్‌గారికి తెలుసు. వారు ఆ సమయంలో ప్రభుత్వ మార్పు హడావిడిలో ఉన్నారు. కాని పోలీసు యంత్రాంగం మాత్రం అదే. అధికారులు వారే. వారి మీద గురుతరమయిన బాధ్యత ఉంది. హైదరాబాదులో ఎప్పుడు ఏ ఉత్సవం జరిగినా హైదరాబాదే కాకుండా సికిందరాబాదు ప్రజలు కూడా ఏమి జరుగుతుందో అనే ఆందోళనలో ఉంటారు. అటువంటి సమయంలో హైదరాబాదులో ఏదో విధంగా కొట్లాటలు జరుగుతాయనే భావన అందరిలోనూ ఉంది. ఈ అధికారులు ఏ విధంగా చర్య తీసుకున్నారో మాకు తెలియదు. సంఘటనలు జరిగిన ప్రదేశాలకు ముఖ్యమంత్రిగారు ఎన్నిసార్లు వెళ్ళి చూసారో తెలియదుకాని మేము మాత్రం రెండుసార్లు వెళ్ళాము. నిన్న అక్కడ రెండు ఇన్సిడెంట్స్ జరిగాయి. ఇంతవరకూ పోలీసు అధికారులు మంత్రిగారికి చెప్పారో లేదో తెలియదు. మంత్రిగారిని ఆ విషయాల గురించి తెలుసుకోమని చెప్పండి. నిన్న ఒక సోదరిమణి గొలిపురా నుండి వస్తూ ఉంటే కొంత మంది దుండగులు ఆమె ఛాతి మీద కొట్టిన తరువాత ఆమె పరుగెత్తితే మళ్ళీ కత్తితో కడుపులో పొడిచారు. పోలీసు అధికారులు ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్ళకుండా మార్చురీలో పడేశారు. ఆ సమయంలో నా మిత్రుడు నన్ను

కలవడానికి వస్తే ఆయన మళ్ళీ వెళ్ళే పరిస్థితి లేదని నేను ఆయనను డ్రాప్ చేయడానికి వెళ్ళాను అప్పుడు ఆ వ్యాన్‌ని ఫాలో అయ్యాను ఏమి జరిగిందని ఒక కానిస్టేబుల్‌ని అడిగాను ఎవరో చనిపోయారని అతను చెప్పాడు. అసలు పోలీసులకు బాధ్యత లేదా? ముందుగా కేసు నమోదు చేసి ఆసుపత్రికి తీసుకువెళ్ళి ట్రీట్‌మెంట్ ఇప్పించాలి. ఒకవేళ చనిపోయారని ఐడెంటిఫై చేస్తే అప్పుడు మార్చురీకి తీసుకువెళ్ళాలి అదంతా జరగకుండా పోలీసువారే నిర్ణయం తీసుకుంటారా? దెబ్బలుతగిలిన వారినందరినీ మార్చురీకి తరలిస్తే శవాల లెక్కే దొరుకుతుంది కాని దెబ్బలు తగిలిన వారి లెక్క దొరకదు. హైదరాబాదు సిటీలో ప్రతీ ఉత్సవంలో మేము పాల్గొంటున్నాము అని హిందూ, ముస్లిం అన్ని కులాలకు అతీతంగా పనిచేస్తున్నామని సీనియర్ శాసనసభ్యులు అమానుల్లాఖాన్‌గారు చెప్పారు ఈ సందర్భంగా వారికి తమద్వారా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజా ప్రతినిధిగా ఉన్నవారు ఇటువంటి భావాలను కలిగి ఉన్నప్పుడే ప్రజలకు మంచి విశ్వాసం, నమ్మకం కలుగుతుంది. ఒక తోటి శాసనసభ్యుడు నమాజు చేసుకోవడానికి అక్కడికి వెళ్ళడం జరిగింది. డెమాక్రసీలో ఎటువంటి అటంకాలు లేవు. ఇక్కడినుండి వెళ్ళి పాత పట్టణంలో నమాజు చేసుకోవడం తప్పు అనే మాటను నేను అంగీకరించడం లేదు. మనం ఇక్కడినుండి దేవుని దర్శనార్థం తిరుపతికి వెళతాము. అంటే మనకు నమ్మకం ఎక్కడ ఉంటుందో అక్కడికే వెళతాము. దానికి అబ్జక్షన్ లేదు కాకపోతే వారిమీద కూడా అంతే బాధ్యత ఉంటుంది. ఆ రోజు ప్రొసెషన్స్ వారి వల్ల....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, అనవసరంగా అదంతా ఏమిటి?

(అంతరాయం)

4.20 శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మనం ఆలోచించాల్సింది ఏమంటే ఎవరివల్ల ఈ సా. సంఘటనలు జరుగుతున్నాయి? ఏమిటని. ఈ సంఘటనలవల్ల హిందూ, ముస్లిం పేద ప్రజలు కష్టాలకు గురౌతున్నారు. ఈ అల్లకల్లోలాలను సృష్టించేవారిని గుర్తించాల్సిన గురుతరమైన బాధ్యత మనందరిపైనా ఉంది. మనం ఆలోచిస్తే కార్వాన్ నియోజకవర్గం నుంచి శ్రీ బాల్‌రెడ్డిగారు అక్కడకు ఎందుకు వెళ్ళాల్సి వచ్చింది. అది సమంజసం కాదు. హైదరాబాద్‌లో ఉన్న 13 మంది శాసనసభ్యులకు గురుతరమైన బాధ్యత ఉంది.

(అంతరాయం)

శాసనసభ్యులను అగౌరవపరుస్తూ, వారి ఇండ్లపై దాడులు జరపడం మంచిది కాదు. పోలీస్ శాఖ వారు, ఇతర శాఖల వారు కూడా శాసనసభ్యులను అగౌరవపరుస్తూ ఇబ్బందులు

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి
సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి,
ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

కల్గిస్తున్నారు గౌరవ హోం శాఖ మంత్రిగార్ని కోరేది ఏమంటే మత కల్లోలాలకు సంబంధించిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి ప్రొసెషన్‌లో మాత్రమేవ ఈ గొడవలు జరుగుతున్నాయి. ఎవరైతే యాక్టువల్‌గా పార్టిసిపేట్ చేస్తున్నారో' వారిని అరెస్ట్ చేయాలి ఈ బాధ్యత పోలీసులపై లేదా అని అడుగుతున్నాను. ప్రొసెషన్ స్టార్ట్ కాకముందే నలుగురు ఎం ఎల్.ఏ. ల అరెస్ట్ అని పేపర్‌లో వస్తుంది. అసలు యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఎవరైతే ఉన్నారో వారు స్వేచ్ఛగా తిరుగుతుంటారు అసలు ఆ నలుగురు ఎం.ఎల్.ఏ.లు బాధ్యులా అని అడుగుతున్నాను యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఎవరైతే హిందువులలోనూ, ముస్లిమ్‌లలోనూ ఉన్నారో వారిని అరెస్టు చేయడం అన్నది గురుతర మైన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ప్రభుత్వం వెంటనే చర్యలుగైకొని సరైన న్యాయం చేకూర్చి పేద ప్రజల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాను. మా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు ఇచ్చిన డిమాండ్స్‌ని మీరు తప్పకుండా అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామస్వామి.– అధ్యక్షా, మా పార్టీ తరఫున అన్ని విషయాలు శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పారు. నేను ఎక్కువ సమయం తీసుకోను. కానీ ఇంతకుముందుసోదర శాసనసభ్యుడు మాట్లాడుతూ ఇద్దరు శాసనసభ్యులు ఉండడంవల్లనే అఫ్‌జల్‌గంజ్ వద్ద ఘర్షణ జరిగిందని ఆరోపణ చేశారు. అసలు మొదట ఘర్షణలు ప్రారంభమైనది ఎక్కడ, ఎవరు చేశారు అనే విషయాలు పోలీస్ శాఖవారు తెలుసుకోవాల్సిన విషయం. సిద్ది అంబర్ బజార్ మసీదు దగ్గర వినాయక విగ్రహ ఊరేగింపు ఆపి పోలీసుని ఆ లారీలో ఎక్కించి రథం ముందుకు తోసినప్పటినుంచే గొడవ ప్రారంభమైనది. అక్కడ శ్రీ నరేంద్ర, నేను, బాల్ రెడ్డి మొదలైన వారం ఉన్నాము. పోలీసుల సహాయంతో రథాన్ని ప్రక్కకు పెట్టి, మిగతా రథాలను పంపించాము. శుక్రవారం రోజున గతంలో అనేక ప్రొసెషన్స్ జరిగాయి కానీ, ఇటువంటి పరిస్థితి, సంఘటనలు ఎప్పుడూ జరగలేదు ఈ శుక్రవారమే జరగడానికి గల కారణం – ముఖ్యంగా ప్రజల యొక్క ఊహాగానం. 12, 13, 14 తేదీలలో అసెంబ్లీలో ఓట్ ఆఫ్ కాన్ఫిడెన్స్ మరియు మిగతా బిజినెస్ అన్న భావనతో వచ్చింది. 8వ తేదీ నిమజ్జనం పెట్టుకొని 7వ తేదీన ఓట్ ఆఫ్ కాన్ఫిడెన్స్ పెట్టుకొన్నారు, ఎందుకంటే ప్రభుత్వం అల్లర్లు జరగవచ్చునని భయపడుతోంది, ఏదో ఒకటి జరుగబోతోంది, అందుకనే ఒక రోజు ముందే బల ప్రదర్శన చూపించుకోబోతున్నారన్న భావన ప్రజలలో వచ్చింది. ఈ విషయమై ఎంతో మంది ప్రజలు మమ్ములను అడిగారు. 12, 13, 14 తేదీలలో పెట్టుకోక 7వ తేదీన పెట్టు కోవడంలో అర్థం లేదు.

రెండవ విషయం ఏమంటే అఫ్‌జల్‌గంజ్‌లో ఆగిపోయిన రథాన్ని నడిపించడానికి ఒక పోలీస్ క్రేన్‌ను తెప్పించి ఎస్కార్ట్ చేయించాలన్న ఉద్దేశ్యంతో ప్రయత్నాలు చేస్తున్నంతలో గొడవ జరుగుతోందంటే నేను అక్కడికి పరుగెత్తుకొంటూ వచ్చాను. మేము వచ్చి గొడవలను ఆపాము. అయినప్పటికి సోదర ఎం.ఎల్.ఏ. ఉదయం మాట్లాడుతూ వీరిద్దరు అక్కడ

ఉండడం వల్లే అలా జరిగిందని అనడం భావ్యం కాదు· అట్లా చేయాలన్న ఆలోచన మాకు లేదు· మొత్తం సిటీలో ఉన్న ముస్లింలకు తెలుసు మేము ఎటువంటి వారమో బి·జె·పి· వార్లే ముస్లింలకు వ్యతిరేకం అని చెప్పే వారే ఇవన్నీ చేయిస్తున్నారు· బి·జె·పి· ముస్లిం లకు వ్యతిరేకం కాదని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను· మేము ఈ దహనకాండను ఆపాము· సోదర శాసనసభ్యుడు 50, 60 మందిని చార్మినార్‌నుంచి నయాపూల్ మీదుగా తీసుకువచ్చినప్పుడు మధ్యలో ఎవరు కనిపిస్తే వారిని కొట్టడం, బ్రిడ్జి మీదనుంచి మనుష లను తోసివేయడం జరిగింది· అప్పుడు అక్కడ ఉన్నపోలీసు బలగం ఏమి చేస్తోందని అడుగుతున్నాను· కమీషనర్, డి జి పి· అడిషనల్ ఎస్·పి· ఏమి చేస్తున్నారు వారు ఊరేగింపుగా వస్తూ కొడుతుంటే మీరు ఏమి చేస్తున్నారని అడిగాము· దానికి వారు సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు అక్కడ మేము ఉండి చేయించామని అనడం పొరపాటు· మేము ఏమి చేశామన్నది వారు చూశారు· జరిగింది ఏమిటన్నది పూర్తిగా పోలీసులకు తెలుసు· అఫ్జల్‌గంజ్‌లో అదే స్పాట్ వద్ద ఎన్నో సంఘటనలు జరిగాయి· దానిని రక్షించాల్సిన బాధ్యత పోలీస్ వారిపైన ఉంది· ఓల్డ్ సిటీలో ఆడవారిని కొడుతున్నారు, వచ్చి పోయే వారిని కొడుతున్నారన్న రూమర్స్ రావడంతో మేము వచ్చి అడిగాము· ఎలిగేషన్స్ పెట్టడం చాలా సులువు, వాస్తవాలు తెలుసుకొని చెప్పాలి·

కార్వాన్ నియోజకవర్గంలో సత్తైన గల్లీలో నేను, ఎం·పి·, బండారు దత్తాత్రేయగారు, బాల్‌రెడ్డిగారు గణేష్ విగ్రహాన్ని రాత్రి ఒంటి గంటకు కూర్చోపెట్టడం జరిగింది పోలీస్ వారికి స్థానికులకు విగ్రహ ప్రతిష్ఠ స్థలం గురించి వచ్చిన వివాదం పరిష్కరించాము గతంలో 1981వ సంవత్సరంలో కే·శే· శివలాల్, ఎం·ఎల్·ఏ· గారి శిలాఫలకం పెట్టారు· ఆ స్థలంలో మసీదు ఉందని దానిని పడకొట్టారని ఎలిగేషన్ పెట్టారు· ఇది నూటికి నూరు పాళ్లు తప్పు· ఆ స్థలం అట్లాగే ఉంది· ఆ స్థలంలో మసీదు ఉందా, లేదా అన్న భావన గురించి సరైన సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది· గణేష్ నిమజ్జనం చేసి తిరిగి వస్తున్న వాహనాలను చార్మినార్ దగ్గర ఆపి గౌలీపురా, లాల్‌దర్వాజ, అలియా బాద్ పోనీకుండా సెన్సిటీవ్ ఏరియాపైన అలిజకోట్ల, రాచరువు కట్ట, మొగల్‌పురా వైపుకి డైవర్ట్ చేయడం వల్ల గొడవలు జరిగాయి· అలా ఎందుకు చేయాల్సి వచ్చింది· ఈ విషయమై పోలీసు కమీషనర్‌గారు టోటల్‌గా సర్వే చేయించాల్సిన అవసరం ఉంది· ఈజీగా మేయిన్ రోడ్‌నుంచి పోలీసులు ఉన్న ప్లేస్ నుంచి పోనీయకుండా వారిని ఎందుకు డైవర్ట్ చేశారు· లారీలు సెన్సిటీవ్ ప్రాంతాలనుంచి వెళుతున్నప్పుడు దుండగులు రెచ్చిపోయి రాళ్లు

4·30 సా· రువ్వడం జరిగింది· ఇది పోలీస్ డిపార్టుమెంట్ యొక్క అట్టర్ ఫెయిల్యూర్ అని మనవిచేస్తున్నాను· 15 వేల మందిని తెప్పించుకుని లాభం ఏమిటి? సెన్సిటివ్ ఏరి యాలు ఏవి అన్నది మీకు తెలుసు· ఏ ఏరియాలలో, ఏ పోలీసు స్టేషన్స్ పరిధిలో గొడవలు జరుగుతాయో, ఇదివరకు ఎక్కడ జరిగాయో మీకు రికార్డు వుంటుంది· దాని ప్రకారం ఎక్కడెక్కడ పోలీసులను వుంచితే బాగుంటుందో, బందోబస్తు ఎక్కడ బాగా చేయాలో అన్నది

కమీషనర్‌దే, మీ ప్రభుత్వం బాధ్యత, ఇందులో ఎవరు ఎవరి బాధ్యత ఎంత వుందో, ఎవరు దోషులు అన్నదానిపై ఎంక్వయిరీ వేయించాలి దానిపై ఒక కమీషన్ వేయాలి, డిటేల్డ్‌గా ఎంక్వయిరీ చేసి సర్వే చేయించాలి మరో విషయం బాలాగంజ్ ఏరియా, చత్రినాకా పోలీసు స్టేషను పరిధిలో అల్లర్లు 1978 లో ప్రారంభం అయ్యాయి, 1984లో కాదు ఆ ఏరియా మొత్తం హిందువుల కాలనీ· చత్రినాక పోలీసు డిపార్టుమెంటు వారు, సర్కిల్ లేక ఎ·సి·పి· అక్కడ పికెట్ పెట్టారు· అది అనవసరం· అది పూర్తిగా హిందూ కాలనీ, అక్కడ పికెటింగ్ అనవసరం· కొన్ని చోట్ల సంఘటనలు జరిగినాయి· నిజంగా మీకు కూడా బాధ కలుగుతుంది· ఆడవాళ్లను, పిల్లలను కూడా బాధలకు గురిచేశారు· ఒక సంవత్సరం పసి కందును కూడా కొట్టారు· కావాలంటే ఫోటోగ్రాఫ్స్ మీకు పంపుతాను· చిన్న చిన్న పిల్లలు, ఆడపిల్లలను, 8, 9 సంవత్సరాల వారిని కూడా కొట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అక్కడి వారు మాకు ఫోన్ చేశారు వాళ్లను పరామర్శించడం కోసం మేము పోయాము పోలీసు స్టేషనులో ఎ·సి·పి·కి చెప్పి పోయాము అలా పరామర్శించే అగత్యం మాకు లేదా? మము రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశామని మాపై కేసులు పెట్టారు· కనుక వాస్తవాన్ని మీకు తెలుపుతున్నాను· హోమ్ మినిస్టరుగారు పోలీసు కమీషనరుగారి ద్వారా, మీ ప్రభుత్వం క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేసి జరిగిన వాస్తవాలను తెలుసుకొని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాల్సిందిగా కోరుతున్నాను· ఇకమీదట యిలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది లేకపోతే ఈ సమాజంలో హిందూ, ముస్లిం అనే గీత అలాగే నిలిచిపోతుంది· దానికి బాధ్యులు ఎవరు? ఇప్పటికే ప్రజలు చాలా బాధ పడుతున్నారు వాటిని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో 8·9·1995 నుంచి జరిగిన అవాంఛనీయ సంఘటనల గూర్చి, శాసనసభా సభ్యుల అరెస్టుల విషయం గూర్చి, గత నెలలో జరిగిన సంఘటనల గూర్చి గౌరవ శాసనసభ్యులు చాలా వివరంగా చెప్పడమే కాకుండా యిలాంటి సంఘటనలను నివారించడానికి తగు సలహాలను యిచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు·

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి 8·9·1995 నాడు అనగా శుక్రవారం నిమజ్జనం జరపడానికి అనుమతి కోరారు· అయితే శాంతిభద్రతల పరిస్థితిని పెట్టుకుని నగర పోలీసు ఆ నాడు నిమజ్జనాన్ని తిరస్కరించడం జరిగింది· అలాగే అల్లరులను అరికట్టడానికి పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది· మసీదుల్లో ప్రార్థనలు ప్రారంభం కాకముందే పాత బస్తీల్లో విగ్రహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు· ఏది ఏమైనా హుస్సేనీ ఆలం పోలీసు స్టేషన్ పరిధిలోని చౌక్ మసీద్ వద్ద రాళ్లు రువ్వు సంఘటనలు జరిగాయి· పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని

అదుపులోకి తెచ్చారు. అదే రోజుపలుచోట్ల ఈ రాళ్ళ రువ్వు సంఘటనలు జరిగాయి. అలాంటి ప్రాంతాలకు పోలీసులు హుటాహుటిన బయలుదేరి పరిస్థితులను అదుపు చేశారు అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో కొందరు దుండగులు కొన్ని దుకాణాలపై దాడిచేసి, కల్లోలం సృష్టించారు. అందువల్ల వెంటన పోలీసులు రంగంలోకి దిగి వెంటనే అల్లరులను అణచి వేశారు. ఆ తర్వాత ఎక్కడా ఎలాంటి సమస్యలూ లేకుండా దాదాపు ఏడు వేల గణేశ్ విగ్రహాలు నిమజ్జనం చేశారు.

ఎం.ఐ.ఎం. శాసనసభా సభ్యుడు శ్రీ అసదుద్దీన్ ఒవైసీని ప్రివెంటివ్ కస్టడీలోకి 9.9.1995న తీసుకోవడం జరిగింది. అదే రోజు మతవాద రాజకీయ పార్టీలకు చెందిన వారిని మతనాయకుల ప్రేరణవల్ల పాతనగరంలో కొన్ని చోట్ల రాళ్ళ రువ్వు సంఘటనలు జరిగాయి. మహిళలపై దౌర్జన్య సంఘటనలు జరిగాయి. మొత్తంమీద పాతపట్నంలో 5గురు వ్యక్తులు మరణించడం, 29 మంది గాయపడడం జరిగింది. ఈ సంఘటనలకు సంబంధించి 39 నిర్దేశిత కేసులు నమోదుచేశారు. కొందరు శాసనసభ్యులు సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ, మహమ్మద్ అమానుల్లాఖాన్, ముంతాజ్ అహమ్మద్ ఖాన్, బద్దం బాల్ రెడ్డిగార్లతోబాటు వారి అనుయాయుల మీద నిర్దిష్ట కేసులు పెట్టారు, కస్టడీలోకి తీసుకున్నారు. వారిని కోర్టుకు హాజరు పరిచారు. 22.9.1995 నాడు జ్యుడీషియల్ రిమాండ్ చేశారు. పాతనగరంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఇంకా ఉద్రేక పరిస్థితులు చాప క్రింద నీరులాగా నెలకొని వున్నాయి. కానీ పరిస్థితి మాత్రం అదుపులో వుంది. అలాగే గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ అన్ని పార్టీల పెద్దలు మాట్లాడుతూ తమ తమ అభిప్రాయాలను, సలహాలను యివ్వడం జరిగింది. హైదరాబాద్‌లో ఎప్పటికప్పుడు శాంతి భద్రతలను కాపాడటంతోబాటు మత సామరస్యాన్ని కాపడటం కోసం కూడా ప్రతి ఒక్కరినీ సహకరించవలసిందిగా కోరుతున్నాను. జరిగిన సంఘటనలలో చనిపోయిన వారి కుటుంబాలకు, ముఖ్యంగా 8వ తేదీనాడు గణేశ్ నిమజ్జన సందర్భంగా సంఘటనలు జరిగిన ప్రాంతాలను ముఖ్యమంత్రిగారు ఆ రోజు రాత్రి పర్యటించడం జరిగింది. నేను కూడా వెళ్ళాను. ఆయా కుటుంబాల వారిని పరామర్శించడం జరిగింది. అలాగే హాస్పటల్స్‌లో ఉన్న వాళ్ళను కూడా ఆరోజు ముఖ్యమంత్రిగారు చూశారు. ఈరోజు ముఖ్యమంత్రిగారు ఒక అనౌన్స్‌మెంట్ చేశారు. చనిపోయిన కుటుంబం వారికి 50 వేల రూపాయలు, గాయపడి హాస్పటల్‌లో వున్న వారికి 10 వేల రూపాయలు ఒక్కొక్కరికి యివ్వడం జరుగుతుందని ఈ నిర్ణయమే కాకుండా కొన్ని చోట్ల షాప్స్ డామేజ్ అవడం జరిగింది. ఆయా ప్రాంతాల సంబంధిత రెవిన్యూ అధికారులు చేయవలసిందిగాను, రిపోర్టును యివ్వవలసిందిగాను కోరాము. దాని ప్రకారం వాళ్ళకు నష్టపరిహారం యివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

గౌరవ శాసనసభ్యులు యింకా సలహాలు యిచ్చారు. పాతపట్టణంలో సరైన రోడ్లు లేక రవాణా సౌకర్యాలు లేక ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. కనుక ఆ ప్రాంతం

అభివృద్ధి చేపట్టవలసిందిగా కొన్ని విషయాలు కొందరు మాకు తెలిపారు. ఈ కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ పాత నగర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్య మంత్రిగారు ఒక ఐ.ఏ.ఎస్. అధికారిని నియమించారు. మంచినీటి సమస్య, రోడ్ల విశాలీకరణ, ఇంకా డ్రైనేజ్ సిస్టం ఎప్పటికప్పుడు బాగుచేయాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశ్యం. కనుక పాతనగరంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను అంచెలంచెలుగా అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఆ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం మా ధ్యేయం. అందుకు అన్ని పార్టీలవారూ మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాను. కొందరు పెద్దలు కృష్ణారావు కమిటీ రిపోర్టును గూర్చి చెప్పారు. అందులోని మంచిని మేము తప్పకుండా తీసుకుని అమలుచేయడం జరుగుతుందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.
4.40 సా. అదే విధంగా కొందరు శాసనసభ్యులు మాట్లాడుతూ శాసనసభ్యులను అగౌరవ పరిచారని కూడా చెప్పారు. వాస్తవానికి నిన్న కూడా గౌరవ సభ్యులు స్పీకర్‌గారి వద్దకు పిలిచిన సందర్భంలో వచ్చారు. కమీషనర్, అధికారులతో వచ్చారు. మాట్లాడడం జరిగింది. శాసనసభ్యులను ఎవరినీ కూడా అవమానపరచాలనే దురుద్దేశం ప్రభుత్వానికి లేదు. గౌరవ సభ్యులు అమానుల్లాఖాన్‌గారు 'మా ఇంటిలో ఆడవారిని అవమానపరిచారు' అని చెప్పారు. నిన్ననే క్లారిఫై చేశాను. అటువంటిదేమీ జరగలేదు. అటువంటిదేమయినా జరిగితే క్షమించేది లేదు. వారు చెప్పారు. 302 సెక్షన్ క్రింద ఇంకా ఎన్నో సెక్షన్స్ క్రింద కేసులు వారిమీద పెట్టామన్నారు. కానీ అది అవాస్తవం. ఇది కేవలం ఎం.ఎల్.ఏ.ల మీద – రెచ్చగొట్టడం వలనో, వారి అనుచరులు నేరాలు చేశారనో వారి మీద సెక్షన్ 120 (బి) క్రింద కేసు నమోదు చెయ్యడం జరిగింది. వాస్తవానికి శాసనసభ్యులకు సంబంధించిన వారో, ఆ పార్టీలకు సంబంధించిన వారో కొందరు ఇన్‌వాల్వ్ అయినారనో ఉద్దేశంతో చెయ్యడం జరిగింది. హైదరాబాద్‌లో నార్మల్సీ ఉండాలనీ, శాంతిభద్రతలు బాగా ఉండాలనే ఉద్దేశంతో, పరిస్థితులను బట్టి చేశాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సభ్యుల మీద 302 క్రింద కేసులు లేవా? ఎఫ్.ఐ.ఆర్. లేదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– లేదు. ఎఫ్.ఐ.ఆర్. కాపీ నా వద్ద వుంది. నేను చెబుతాను. కూర్చోండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, కేసు పెట్టారు.

(ఇంటరప్షన్స్)

(1) హైదరాబాద్ నగరంలో 8.9 1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- శాసనసభ్యుల మీద కేసు పెట్టడం జరగలేదు కేవలం ఎం.ఎల్.ఏ.లు రెచ్చగొట్టడం వలనో, వారి అనుచరులు నేరాలు చేశారని ఐ.పి.సి 120 (బి) క్రింద కేసు పెట్టడం జరిగింది తప్ప అంతకంటే ఎక్కువ లేదు.

(ఇంటరప్షన్స్)

నావద్ద కూడా ఎఫ్.ఐ.ఆర్ కాపీ ఉంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- 302 క్రింద కేసులు ఉన్నాయి. ఎం.ఎల్.ఏ.ల మీద ఉన్నాయి. ఏం చెబుతున్నారు? అధికారులు మిమ్మల్ని మిస్‌లీడ్ చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పనివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాధవరెడ్డిగారు అనేది ఒప్పుకుంటాము. బాల్‌రెడ్డిగారు, అమానుల్లాఖాన్‌గారు డైరెక్టుగా స్టాబ్ చెయ్యలేదు, మర్డర్ చెయ్యలేదు అన్నారు. నిజమే. కానీ 120 (బి) క్రింద కేసు పెడితే అది 302 సెక్షన్‌కి లీడ్ చేస్తుంది. మొన్న మొన్నటి వరకూ మంత్రిగారు మంత్రుల వ్యవహారాలు చూశారు. వారు ఆరోగ్యమే చూశారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ముందు జాగ్రత్త చర్యలకోసం 120 (బి) క్రింద పెట్టామని చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎఫ్.ఐ.ఆర్.లో సెక్షన్ 302 క్రింద రిజిస్టర్ అయింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- విచారణ లేకుండా ఏమీ జరగదు. ఎఫ్.ఐ.ఆర్.లో క్లియర్‌గా ఉంది. 120 (బి) క్రింద ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అయితే మంత్రిగారిని విత్‌డ్రా చేసుకోమనండి. ఐ.పి.సి., సి.ఆర్.పి.సి. కేసులు విత్‌డ్రా చెయ్యమనండి. ఎంక్వయిరీలో మీరు రిపోర్టు పొందవచ్చు. మంత్రిగారు కూడా క్లియర్‌గా చెబుతున్నారు. శాసనసభ్యులు ఇన్‌వాల్వ్ కాలేదని అంటున్నారు. కనుక విత్‌డ్రా చెయ్యమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– 120 (బి) క్రింద అరెస్టు చెయ్యడం జరిగింది. విచారణ తరువాత సెక్షన్స్ అవే వస్తాయి తప్ప ఏం లేదు. వారి అనుచరుల మీద మాత్రం కొన్ని సెక్షన్స్ క్రింద కేసులు పెట్టాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– 120 (బి) క్రింద కేసు రుజువయితే బాల్‌రెడ్డిగారికి, అమానుల్లాఖాన్‌గారికి శిక్షపడుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అటువంటిది పడకుండా చూస్తాము. శాసనసభ్యులు పాల్గొన్నారని అనడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– శాసన సభ్యులు ఇన్‌వాల్వ్ అయినట్లు చెప్పలేదని అంటున్నారు కనుక, 302 సెక్షన్ క్రింద కేసు లేందంటున్నారు కనుక దయచేసి ఉపసంహరించుకోండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– విత్‌డ్రా చెయ్యండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను క్లియర్‌గా చెప్పాను.

(ఇంటరప్షన్స్)

నన్ను చెప్పనివ్వండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఎం.ఎల్.ఏ.ల మీద సి.ఆర్.పి.సి. కేసులు పెట్టడానికి అధికారులకు ఎంత ధైర్యం ఉంది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పాత బస్తీలో జరిగిన ఇరు వర్గాల హత్యల విషయంలో ఎఫ్.ఐ.ఆర్. ఇచ్చారు. 302 క్రింద కేసు లేదంటున్నారు. 120 (బి) అంటే మంత్రిగారి పేరు కూడా ఉండాలి. వారికి కూడా బాధ్యత ఉంది. బాధ్యత తీసుకోండి. డెఫినెట్‌గా మాధవరెడ్డిగారి పేరు నెంబర్ వన్‌గా ఉండాలి. తరువాతే నెంబర్ టు, త్రీ వస్తాయి. ఆ లాజిక్ కరెక్ట్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వారు ఇన్‌వాల్వ్ అయినారని నేను చెప్పలేదు. క్లియర్‌గా చెప్పాను. ఎం.ఎల్.ఏ.లు రెచ్చగొట్టడం వల్ల అయితేనేమి, వారి అనుయాయులు నేరాలు చేశారని ఐ.పి.సి. 120 (బి) క్రింద కేసు పెట్టాము. 302 సెక్షన్ క్రింద కేసు వారి మీద ఉండదు. అనుచరుల మీద ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- నేను అడ్వకేట్‌ని కాదు. కానీ గత 20 సంవత్సరాలనుంచి పోలీసులకు సంబంధించి ఏం కేసులు ఉన్నాయి, ఏమి సెక్షన్స్ ఉన్నాయి అనేది మాకు తెలుసు. 120 (బి) కాన్‌స్పిరసీ క్రింద వస్తుంది. ఆటోమేటిక్‌గా 302 సెక్షన్‌కి లీడ్ చేస్తుంది. ఐ.పి.సి., సి.ఆర్.పి.సి కేసులు విత్‌డ్రా చెయ్యాలి. మమ్మల్ని అరెస్టు చేశారు. ప్రివెన్టివ్ డిటెన్షన్ క్రింద ఎట్లా చేస్తారో అట్లా చెయ్యండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనే ఆలోచనతో ఇది చేశాము. అంతే తప్ప ఎం.ఎల్.ఏ.ల మీద కేసులు పెట్టి మర్డర్ కేసులలో ఇరికించాలనే ఆలోచన లేదని మనవిచేస్తున్నాను. విద్యాసాగర్‌గారూ క్లియర్‌గా చెబుతున్నాను. 120 (బి) వరకే ఎర్య తీసుకుంటాము. అంతకంటే ఎక్కువ శాసనసభ్యుల మీద లేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 120 (బి) సెక్షన్ గురించి ఇక్కడ డిస్కస్ చెయ్యడం జరిగింది. సంతోషమైన విషయం ఏమంటే బి.జె.పి., ఎం.ఐ.ఎం., ఎం.బి.టి. వారు ఈ కేసుల విత్‌డ్రా గురించి యునైటెడ్‌గా మాట్లాడుతున్నారు. బయటకూడా, ఎవరి మీద కేసులున్నాయో, వారి గురించి కూడా అట్లాగే ఉంటే సమస్యే ఉండదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, నాకు మైక్ యివ్వండి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత హిందూ, ముస్లింలని, బి.జె.పి. అనే బేధాలు చూపించింది కాంగ్రెస్ పార్టీనే. మాకేం లేదు. వాళ్ళే చేశారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అట్లాగే ఉండమనండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేమిద్దరం కలిసి వెడితే, వాళ్ళు లోపలికి వెళ్ళడం ఖాయం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వాళ్ళు కలిసి ఉంటే సంతోషమే.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ సందర్భంగా అందరూ ఒకటయినారు, కానివ్వండి, మీరెందుకు విడగొడతారు?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అమానుల్లాఖాన్‌గారు ఒకప్పుడు కాంగ్రెస్‌తోనే ఉన్నారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- "నీ పుట్టుకే అది నీ బర్త్ అదే. ఇక్కడినుంచే వచ్చావు". అధ్యక్షా, మా కాంగ్రెస్ పార్టీ లౌకిక వాద పార్టీ. 48 సంవత్సరాలనుంచీ మైనారిటీల హక్కులను కాపాడుతున్నది మా పార్టీనే. మరొకటి కాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిప్లయ్ ఇవ్వనివ్వండి. కూర్చోండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- నా పేరు తీశారు. చెప్పనివ్వండి. మైక్ ఇవ్వండి. నా పొలిటికల్ జీవితంలో నేను పుట్టినది ముస్లిమ్ పార్టీలోనే. కానీ ఎప్పుడూ కాంగ్రెస్‌కి పోలేదు. కాంగ్రెస్ అని అంటున్నారు. బాబరీ మసీదును కూల్చింది ***

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్. అది అవసరం లేదు.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- మహాత్మా గాంధీ ప్రాణాలు అర్పించారు. కాంగ్రెస్ వారు దేశ సమైక్యత గురించి ప్రాణాలు అర్పించారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రొవొకేటింగ్‌గా పోవద్దు. అవసరం లేదు. ప్లీజ్.

(బెల్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- బాబరీ మసీదుకు *** గారికి సంబంధం లేదు. సుప్రీం కోర్టులో ఆ రాష్ట్ర ప్రభుత్వం బి.జె.పి. వారే ఒప్పుకున్నారు. బాబరీ మసీదుకి ఎఫెక్ట్ కాలేదన్నారు. *** గురించి చెప్పడం తప్పు. మహాత్మా గాంధీగారు ముస్లింల రక్షణ కోసం పోరాడుతూ, నిరాహారదీక్షలో ఉండగా గాడ్సే, ఆర్.ఎస్.ఎస్. వారే కాల్చి చంపారు. *** పేరు రికార్డునుంచి తొలగించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎక్స్‌పంజ్డ్.

***Expunged as ordered by the Chair.

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

4.50 శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ విషయాలన్నీ వేరే సందర్భంలో చర్చించుకుంటే సా. బాగుంటుంది. శాసనసభ్యుల విషయానికి వచ్చినప్పుడు 120 బి క్రింద వారి మీద చర్యతీసుకోబడుతుంది. పూర్తిగా సాక్ష్యాధారాలు లభించినప్పుడే చర్యతీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఈనాడు ఉన్న పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదు పట్టణంలో సంఘటనలు అదుపులోకి వస్తాయని మనవిచేస్తున్నాను. అదే విధంగా గౌరవ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు సహకరించినట్లయితే, పరిస్థితిని పూర్తి అదుపులోకి తెచ్చి, ఇక్కడ శాంతిభద్రతలు, మతసామరస్యం కాపాడడంలో జరుగుతుందని, అందుకు మీరందరూ దోహదం చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలని అడిగారు. ఉన్న పరిస్థితులను క్షుణ్ణంగా చర్చించాము. జరిగిన సంఘటనల విషయంలో ఎప్పటికప్పుడు చర్చించడం జరిగింది పోలీసు అధికారులు తమ శక్తి మేరకు పనిచేసిన విషయం మీ అందరికీ తెలుసని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వపరంగా ఎప్పటికప్పుడు ఏమీ జరుగుతోందనేది చర్చించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. వాస్తవంగా జ్యుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదని మనవిచేస్తున్నాను. విషయాలను చాలా వివరంగా చర్చించుకుంటున్నాము.

(వివిధ పార్టీల సభ్యుల జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలని అనడం జరిగింది)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సిట్టింగ్ హైకోర్టు జడ్జితో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయించండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, కొన్ని దుష్టశక్తుల వల్ల ఈ సంఘటనలు వాటిల్లినట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆనాడు డాక్టర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా ఏమి స్టేట్‌మెంట్ యిచ్చారో అందరికీ తెలుసు. మతకలహాలను సృష్టించింది కాంగ్రెస్ వారేనని, విజయవాడ నుండి, రాజమండ్రి నుండి మనుషులు వచ్చారనీ వారు తెలిపారు. మా ముఖ్యమంత్రిగారు ఆ విధంగా అనలేదు. కొన్ని దుష్టశక్తులవల్ల మతకల్లోలాలు చెలరేగాయని వారు చెప్పడం జరిగింది. ఆ పార్టీ అని, ఈ పార్టీ అని, బి.జె.పి., కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.యం., యం.ఐ.యం. యం.బి.టి. కారణం అంటూ మేము అనలేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- దమ్ముంటే ఏ పార్టీ వారు చేశారనేది చెప్పమనండి.

(1) హైదరాబాద్ నగరంలో 8·9·1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం·ఎల్·ఏ·లను అరెస్టు చేయుటను గూర్చి·

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.– అధ్యక్షా, మైక్ యివ్వండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– జ్యుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు· పరిస్థితులు అదుపులోకి వచ్చాయి· గౌరవ సభ్యులు సహకరిస్తే ప్రశాంతంగా పరిస్థితులు మారిపోతాయి· ఇప్పుడు అక్కడ చక్కటి వాతావరణం వుందని మనవిచేస్తున్నాను· ఈ విషయంలో హౌస్ ఒక రిజొల్యూషన్ మూవ్ చేయలని అప్పీలు చేస్తున్నాను మతసామరస్యాన్ని, శాంతిభద్రతలను కాపాడడంకోసం సహకరించవలసిందిగా అన్ని పార్టీల శాసనసభ్యులను కోరుతున్నాను·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్

శ్రీ ఎం· కోదండరెడ్డి.– అధ్యక్షా, మాధవరెడ్డిగారు మాట్లాడుతూ, డాక్టర్ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా జరిగిన కల్లోలం గురించి నష్టం గురించి మాట్లాడారు· వారి ముఖ్యమంత్రిగారే స్వయంగా స్టేట్‌మెంట్ యిచ్చారు ఇందులో రాజకీయ పార్టీల ప్రమేయం వుందని అన్నారు· నీ మనసులో నిజంగా కల్మషం లేకుండా వుంటే, ధైర్యం వుంటే ఏ రాజకీయపార్టీనో చెప్పు· ఎవరు దీనికి కారకులు? మీ ముఖ్య మంత్రిగారు అన్నారు· అంతే కాకుండా జ్యుడిషియల్ ఎంక్వయిరీ గురించి అడిగాము· జ్యుడిషియల్ ఎంక్వయిరీ పెట్టండి· నేరస్థులు ఎంత పెద్దవారయినా శిక్షించవలసిందే· చెప్పు, ఎవరో ఏ రాజకీయపార్టీనో చెప్పు·

శ్రీ ఎ మాధవరెడ్డి:– ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ మరొకసారి చూడండి కొన్ని దుష్టశక్తుల వల్ల ఈ సంఘటనలు జరిగాయని అన్నారు వారు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఆ దుష్టశక్తి ఎవరో చెప్పండి·

శ్రీ ఏ· మాధవరెడ్డి:– మేము ఏ పార్టీ పేరు ప్రస్తావించలేదు· కోదండరెడ్డిగారూ, నేను చెప్పేది వినండి· ఉన్నదాన్ని మసిపూసి మారేడుకాయ చేసే ఆలోచన మాకు లేదు· ఎవరి మీదనో బురద చల్లాలనే యోచన కూడా మాకు లేదు·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన చదవవలసింది మీరు, మేము కాదు· అధ్యక్షా, నేను మనవిచేస్తున్నాను· నా ప్రసంగం సందర్భంగా కూడా చెప్పాను· గవర్నర్‌గారికి ఎన్·టి· రామారావుగారు లెటర్ యిచ్చిన సందర్భంగా ఒక·మాట అన్నారు· మీరు ప్రజలను రేకెత్తించే రకంగా, అల్లకల్లోలం రేకెత్తించే రకంగా తద్వారా లాభపడే రకంగా, అధికారంలో వుంటే ఒకరకంగా, అధికారంనుండి తప్పుకుంటే మరొక రకంగా మాట్లాడతారు· అది మీ నైజం, మా నైజం కాదు· పొద్దున బాబూఖాన్‌గారు మాట్లాడినప్పుడు ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా వుండగా హైదరాబాద్ సిటీలో

ఎలాంటి అల్లకల్లోలం జరగలేదని అన్నారు· అధ్యక్షా, నేను మనవిచేస్తున్నాను· ఇక్కడ మీరే ఉన్నారు కదా, ఈ సంఘటనలన్నీ ఎందుకు జరిగాయండీ· ఆనాడు మీరే మా నాయకుడు అన్న ముఖ్యమంత్రి రామారావుగారు హెలికాప్టరు వేసుకొని రాష్ట్రం అంతా తిరిగి, ఇక్కడ హైదరాబదులో అల్లకల్లోలం సృష్టించి తద్వారా లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవుతే తద్వారా లాభపడాలనే ప్రయత్నం చేశారు· అది చెప్పడానికి దమ్ములేక, చేతకాక ఈనాడు తప్పుకుంటున్నారు· ధైర్యం వుంటే చెప్పండి

శ్రీ ఎ· మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు కోదండరెడ్డిగారు చెప్పినట్లు కాకుండా, అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా, పదవి వున్నా లేకపోయినా మేము అంతా ఒకటే అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· అప్పుడున్న ముఖ్యమంత్రి ఎన్·టి· రామారావుగారు చెప్పిన విషయాలు నా దృష్టికి వారు తీసుకువచ్చారు· నేను చెప్పింది ఏమిటంటే ఇపుడున్న ముఖ్యమంత్రిగారు, కొన్ని దుష్టశక్తుల వల్ల ఇటువంటి సంఘటనలు జరిగాయని, అందరూ సహకరించాలని చెప్పడం జరిగింది· ఎవరిమీదా బురద చల్లడం లేదని మనవి చేస్తున్నాను ముందుజాగ్రత్త చర్యలుగా కొందరు గౌరవ శాసనసభ్యులను అరెస్టు చేసిన విషయం వాస్తవం అని మనవిచేస్తున్నాను· దీని విషయంలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదని కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ కార్లిఫికేషన్ కోదండ రెడ్డిగారిని అంతకోపంగా ఎప్పుడూ చూడలేదు· ఆయన ఎంతో ఉద్వేగంతో చెబుతున్నారు ఎన్·టి· రామారావుగారిని పదవిచ్యుతులను చేసిన సందర్భంగా వారు రాష్ట్రమంతటా తిరిగి నప్పుడు, అల్లకల్లోలం జరుపవలసిందిగా రామారావుగారు చెప్పినట్లుగా చంద్రబాబు నాయుడుగారు చెప్పినట్లు వారు (కోదండ రెడ్డి) చెబుతున్నారు· హోం మినిస్టర్‌గారు శాసనసభలో స్పష్టంగా దుష్టశక్తులలో బి·జె·పి· కానివ్వండి, ఎం·ఐ·ఎం కానివ్వండి, ఎం·బి·టి· కానివ్వండి లేనట్లుగా స్పష్టంగా చెప్పారు· అటువంటప్పుడు మా మీద ఎఫ్·ఐ·ఆర్· ఎందుకు యిష్యూ చేశారు? బాల్‌రెడ్డిగారిని, అమానుల్లాఖాన్‌గారిని, ఎందుకు జైల్లో పెట్టారు? వాట్ యీజ్ దిస్? సెక్యులరిజం పేరుతో ఎక్కడ మత సంఘర్షణ జరిగినా, ఆ సంఘర్షణలతో వీరికి సంబంధం వున్నా, లేకపోయినా, మజ్లిస్‌ను, బి·జె·పి· వారిని జైలులో పెట్టే ఆలోచన ఎందుకు చేస్తున్నారు? భారతీయ జనతాపార్టీ వారికి దీనితో సంబంధం లేదనే విషయం రాష్ట్ర శాసనసభలో స్పష్టం అయింది·

Sri Asaduddin Owaisi:- Speaker Sir, then why was F.I.R. issued? Apart from Section 120 (B) of the I.P.C., Section 302 is also there. The Police is misleading the Hon'ble Home Minister.

Sri Ch. Vidyasagar Rao:- Speaker Sir, my kind request to you is to withdraw the cases against the M.L.As. when they are not involved in it. అందుకని జైలులో వున్న వారు బెయిలుపైన బయటకు రావడానికి సిద్ధంగా లేరు. సెక్షన్ 302 క్రింద పెట్టారు. అందుకని we are not prepared to come out since Section 302 is there. ఎవరిని ఎన్ని రోజు లయినా పెడతారు. అందువల్ల వెంటనే ఎనౌన్స్ చేయండి. ఎఫ్.ఐ.ఆర్. రద్దుచేసి జ్యుడిషి యల్ ఎంక్వయిరీ వేయండి.

Sri A. Madhava Reddy:- Action will be taken as per Section 120 (B) of the I.P.C. ముఖ్యమంత్రిగారు ఫలానా పార్టీ వారు చేశారు అని అనలేదనే విషయం యిప్పుడు కూడా చెబుతున్నాను. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ జరుగుతోంది. కేసులు బుక్ చేశాము. అనవసరంగా ఎవరిమీదా బురదజల్లే ఆలోచన లేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మాకు మైక్ కావాలి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మాకు మైకు యివ్వరా? ఎంతసేపు యిలా కూర్చోబెడతారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలినంత టైమ్ ఆల్ రెడీ యిచ్చాను. దయచేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మతకలహాలవంటి దురదృష్టకరమైన సునితమైన సమస్య గురించి మనం చర్చిస్తూ వున్నప్పుడు, మరొకరకమైన పార్టీ కలహాలు యిప్పుడెందుకు? ఇందువల్ల మరొకరకమైన దుష్టప్రభావం ఏర్పడకతప్పదు. అధ్యక్షా, నేను ఇంతకుముందే మనవిచేశాను. ఈ సమస్య విషయంలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ పెట్టి, ఒక డేట్‌పెట్టి ఆలోపల ఎంక్వయిరీ చేయించే విషయంలో నిర్ణయం తీసుకుందాము. ప్రస్తుతం పోలీసు వారు పీస్ కమిటీలు వేస్తున్నారు అవి కాకుండా వాటితోబాటుగా రాజకీయ పక్షాలు అన్నిటితో, ప్రముఖులతో కలిపి, ప్రభుత్వం అందరి సలహాలు తీసుకొని శాంతి కమిటీలు కూడా ఒకటో రెండో వేలునుబట్టి వేయండి. ఆ విధంగా అన్ని పార్టీల వారము కలిసి వీధిగా, సామరస్యంగా సమస్యను అర్థం చేసుకొనే ప్రయత్నం చేస్తాము. అన్ని పార్టీలవారు మరియు హైదరాబాదు పౌరులతో కూడిన కమిటీలను వేసే విషయం చెప్పండి. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకొని యింతటితో ముగించండి. గౌరవ సభ్యులను జైళ్లలో వేయడం ఎందుకు? వీరిపైన ఎటువంటి నిందారో పణలు లేవు. ప్రివెంటివ్ చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పినట్లు పీస్ కమిటీలలో అన్ని పార్టీల వారిని ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నేను వివరంగా చెప్పాను. పరిస్థితులు అదుపుతో వున్నాయి. ప్రశాంత వాతావరణం వుంది. మీరందరూ సహకరిస్తే ప్రశాంతంగా పూర్తి అవుతాయి. జ్యుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు. కోదండరెడ్డిగారు అన్నట్లు ఫలానా వారు చేశారు అని పేరు పెట్టి అంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ అని కోరవచ్చు. ఎవరి మీదా బురద చల్లలేదు కాబట్టి

5.00 సా. జ్యుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు. మరి డిపార్టుమెంట్‌పరంగా తీసుకొనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. ఎవరికైతే వాస్తవంగా ఇందులో సంబంధము ఉందో వారి మీదనే చర్యలు తీసుకుంటాము. కార్యకర్తలకు ఎవరికైతే వాస్తవంగా ఇందులో సంబంధాలు ఉన్నాయో వారి మీదనే చర్య తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ముఖ్యమంత్రిగారే స్పష్టముగా చెప్పారు. ఇవి పొలిటికల్ పార్టీస్ ఇందులో ఉన్నారని చెప్పారు. దానికి జుడిషియల్ ఎంక్వయిరీ సిటింగ్ జడ్జితో వేస్తే అంతా బయటపడుతుంది. ఏమి ఉన్నది, ఎవరు ఉన్నారు, ఎవరు చేశారు అన్నది. మీసాల ఆయన చేస్తే గడ్డం ఆయనకు పట్టుకుంటారు. ఇలాగ ఉంది మీ సంగతి. దీని గురించి మీరు జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టండి 15 ఆగస్టు నుంచి 18 మాస్కులు డేమేజ్ చేశారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సెన్సిటివ్ ఇష్యూ.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మా రెస్క్యూకు రండి. మొగల్‌పురా మందిరము డేమేజ్ చేస్తే గవర్నమెంటు ఎక్స్‌పెన్సెస్ నుంచి స్పెషల్ ప్లేన్ రాజస్థాన్‌నుంచి గుడికి తీసుకువచ్చి పెట్టారు, సంతోషం. నేను అపోజ్ చేయడం లేదు. మంచిగా చేశారు, చేయాలి అట్లా. 16 మాస్కులు డేమేజ్ అయ్యాయి. గవర్నమెంట్ ఖర్చునుంచి దానికి చేస్తారా లేదా? ఒక లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి చనిపోయిన వారికి. ఐదారు మంది ఉన్నా ఒక్కొక్క లక్ష రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఇవ్వండి, సెట్ ఇవ్వండి. ఆయనకు గవర్నమెంట్ సర్వీసు ఉంటే ఆయన కొడుకుకి గవర్నమెంట్ సర్వీసులో ఇవ్వండి. ఎమ్.ఎల్.ఏస్.ను కాక చాలా మందిని దినము తెస్తున్నారు, కొడుతున్నారు. పోలీసులు వారినుంచి డబ్బులు తీసుకుంటున్నారు; విడిచి పెడుతున్నారు. ఈ ప్రాక్టీస్ ఇప్పటినుంచి బంద్ చేయాలి. కేసు పెట్టుకున్నా అట్లా చేస్తున్నారు, కొడుతున్నారు, రూ. 50, రూ. 100 డబ్బులు తీసు కుంటున్నారు. విడిచి పెడుతున్నారు. ఇది బంద్ చేయాలి. ఎమ్.ఎల్.ఏస్ పైన, 302, 120 (బి) క్రిమినల్ ఛార్జెస్ అయితే మేము బెయిల్ పెట్టము. మీరు విత్‌డ్రా చేయండి. మీరు ఒకసారి జైలులో పెట్టడానికి సిద్ధముగా ఉన్నారు అంటే మీరు ప్రివెంటివ్ డిటెన్షన్ క్రింద పెట్టండి. మీరు ఎప్పుడు విడిస్తే మేము అప్పుడు బయటకు వస్తాము. లేకుంటే ఈ క్రిమినల్

కేసులు పెట్టి ఏమైనా ఇట్లా చేయి పెట్టి ఎమ్.ఎల్.ఏస్.ను తీసుకుపోయి పెడితే ఒకసారి మీకు కూడా అదే గతి వస్తుందని మాధవరెడ్డిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు మీరు అధికారములో ఉన్నారు, హోమ్ మినిస్టర్‌గా వున్నారు. దాని గురించి చట్టప్రకారం ఇప్పుడే మీరు కొట్టకుండా ఉంటే ఎప్పటివరకు అట్లానే ఉంటుంది. దాని గురించి క్రిమినల్ కేసుల మీద కాక ఎమ్.ఎల్.ఏస్.ను ప్రివెన్‌టివ్ డిటెన్షన్‌గా పెట్టండి, ఎప్పుడు విడిచి పెడతారో పెట్టండి. మీరు సాటిస్‌ఫై అయితేనే రిలీజ్ చేయండి, మాకు అభ్యంతరం లేదు. క్రిమినల్ కేసులు అంటే మేము బెయిల్‌కు పోనే పోము....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలా బిజినెస్ ఉంది, ఇంకా మూడు 304లు ఉన్నాయి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అమానుల్లాఖాన్‌గారు చెప్పినది మాస్కులు గాని దేవాలయాలు కాని డేమేజ్ అంటే అక్కడ పీస్ కమిటీలు ఉంటాయి, వారు కూర్చుని చర్చించుకుంటారు...

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మొగల్‌పురాలో గవర్నమెంట్ చేసింది, చాలా సంతోషం....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అది నేను చూస్తాను. కొన్ని సందర్భాలలో జరిగినప్పుడు ప్రభుత్వం చేసి ఉండాలి. కొన్ని సందర్భాలలో పీస్ కమిటీలు డేమేజెస్‌వి బాగు చేయడం జరిగింది. నేను క్లియర్‌గా చెప్పాను. ఎవరైతే చనిపోయారో వారి కుటుంబాలకు రూ. 50 వేలు ఎనౌన్స్ చేశాము, ఇచ్చేస్తాము. ఎవరికి అయితే గాయాలు అయినాయో రూ 10 వేలు అన్నాము. షాప్స్ డేమేజ్ అయిన వారికి రెవిన్యూ వారు ఎస్టిమేట్ చేసి సంబంధిత వారికి డబ్బులు ఇవ్వడం కూడా జరుగుతుంది.....

(అంతరాయం)

ఇదివరకు ఎంత ఇచ్చారో మీరు చూడండి, ఒకసారి ఆలోచించండి. గతానికి ఇప్పటికి మార్పు ఉన్నదో లేదో మీరు ఒకసారి చూడండి.

شری اسدالدین اویسی :- ہمارے اوپر اور پبلک کے اوپر کئی مقدمات ڈالے ہیں۔

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను ఒకటే మనవిచేస్తున్నాను. ఎవరికైతే ఈ సంఘటనలతో సంబంధాలు ఉన్నాయో వారిని క్షమించేది లేదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు విషయానికి వచ్చినప్పుడు నేను వివరంగా చెప్పాను. కాని ఎవరెవరైతే ఆ కేసులలో ఉన్నారో అన్ని కేసులు విత్‌డ్రా చేయాలంటే అది సాధ్యపడేది కాదు. అది మంచి సాంప్రదాయం కూడా కాదని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. మళ్లీ

ఒకసారి చూస్తారు, ఎంక్వయిరీ చేస్తారు· వాస్తవానికి లేనట్లయితే తీసేస్తారు· ఉన్నట్లయితే మాత్రం వారిని క్షమించే ముచ్చటలేదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మేము మొట్టమొదటిసారిగా అడగడం జరుగుతూ ఉంది· ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు హాస్పిటల్‌లో చూసిన తరువాత, పాత బస్తీకి పోయిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారే చెప్పడం జరిగింది· అంతకుముందు 27, 28 తేదీలలో ఎన్·టి· రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా హెలికాప్టర్‌లో రాష్ట్రం అంతా తిరిగి 31వ తారీఖునాడు అసెంబ్లీ జరుగుతూ ఉంటుంది, మీరు అంతా అక్కడికి రావాలి, ప్రజలంతా తిరగబడాలని చెప్పడం జరిగింది· ప్రజలను ఉసికొల్పడం వారి పార్టీ వారు చేస్తే, మొన్నటివరకు రామారావుగారిని మా ఏకైక నాయకుడని చెప్పుకున్న వారు ఈ రోజు ఆయనను వెన్నుపోటు పొడిచిన వారు ఉన్నారు····

(అంతరాయం)

నేను మనవిచేసేది ఏమిటంటే ఈ ముఖ్యమంత్రిగారు కూడా చెప్పడం జరిగింది· ఈ మత కలహాల వెనుక ఎవర్కైతే రాజకీయ శక్తులు ఉన్నాయో నాకు తెలుసును అని చెప్పడం జరిగింది ఎటువంటి శక్తులు ఏవి ఉన్నాయో మీరు ఇంతకుమునుపు చెప్పినట్లు చెప్పడం జరిగింది· ఎవరు కారకులు ఉన్నా వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి· నేను కాని, ఇంక ఎవర్కైనా కాని మేము కోరడం ముందు మనవిచేస్తున్నాను· వారిలెక్క పిరికిపందలుగా మాట్లాడది లేదని మీ దృష్టికి తెస్తున్నాను· ఎవర్కైనా కానివ్వండి· అమాయక ప్రజలు రిక్షా కార్మికుడు, బిచ్చగాడు, ఛాయ్ అమ్ముకొనే వాడు, కూలీనాలి చేసుకొనే వ్యక్తులు, అరబిక్ ట్యూషన్ చెప్పే వ్యక్తులు ఇటువంటి వారు దెబ్బలకు, చావులకు గురయ్యారని మీ ద్వారా మనవిచేస్తున్నాను· కొద్దిమంది పండ్ల దుకాణాలు లూటీ చేయడం జరిగింది· కొద్ది మందికి ఆస్థి నష్టం జరిగింది· అటువంటి వ్యక్తులకు నష్టపరిహారం చెల్లించాలి· మంత్రిగారు దుష్టశక్తులు అని చెప్పారు· దుష్టశక్తులు ఏవో మీరు చెప్పండి జుడీషియల్ ఎంక్వయిరీ కూడా అవసరం లేదు· మీ దగ్గర ఉంటే చెప్పండి· ఫలానా వారు ఫలానా వారు, దుష్టశక్తులు ఎవరు చేశారో చెప్పండి; పాయింట్ అవుట్ చేయండి· మీరు 15, 18వ తారీఖు ఆగస్టు నాడు జరిగిన సంఘటనలకు అప్పుడే పోలీసువారు సరిగ్గా ప్రవర్తించి ఉన్నట్లయితే, ఇంత పెద్ద ఇన్సిడెంట్ కాకపోయి ఉండేది· పోలీసుల అసమర్థత వల్ల ఈ తెలుగు దేశంలో ఉన్న వారి కుమ్ములాటలో కొన్ని అన్‌సోషల్ ఎలిమెంట్స్ అడ్వాంటేజ్ తీసుకోవడం జరిగింది· దానిలో అధికారులు కూడా శ్రద్ధ తీసుకోలేదు· ఏనాడు లేనటువంటి, చరిత్రలో లేనటువంటి విధంగా 15 వేల పోలీసు ఫోర్స్‌ను ఈ హైదరాబాదు సిటీలో గణేష్ నిమజ్జనం కొరకు పిలిపించడం జరిగింది· లాస్టియర్ 7 వేల మంది ఉంటే ఇప్పుడు 15 వేల మందిని ఉంచారు· వారిని సరిగా వినియోగించుకోకుండా ఉండడం వల్ల ఇంత పెద్ద అలజడి జరిగింది· అయిదు మంది చనిపోవడం జరిగింది అన్నారు కాని 10 మంది చనిపోవడం

జరిగింది. వందలమంది కత్తిపోట్లకు గురయ్యారు. కొద్దిమంది హాస్పిటల్స్‌లో అడ్మిట్ అయ్యారు, కొద్దిమంది కాలేదు. దీనిపైన మీరు సిటింగ్ హైకోర్టు జడ్జిని పెట్టి న్యాయ విచారణ జరిపించండి- నిజానిజాలు బయటపడతాయి, ప్రజలకు తెలుస్తాయి. ఎవరైనా కానివ్వండి, ఎంత పెద్ద వ్యక్తులైనా కానివ్వండి వారికి పనిష్‌మెంట్ దొరుకుతుందని మనవి చేస్తున్నాను. ఎవ్వరైతే చనిపోయారో వారి కుటుంబాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఎవరైతే తీవ్రంగా గాయపడ్డారో వారికి రూ. 50 వేలు ఇవ్వాలి. ఎవరికైతే ఆస్థినష్టం అయిందో వారికి నష్టపరిహారం చెల్లించాలని మేము కోరడం 5.10 జరుగుతూ ఉంది. కాబట్టి మీద్వారా మనవిచేసేది ఏమిటంటే ఆ పోలీసు అధికారులపై సా. చర్య తీసుకోవాలి. ఎం.ఎల్.ఏ.లపై 120 (బి) కేసు పెట్టడం జరిగింది. ఎం.ఎల్.ఏ.లపై పెట్టిన కేసులు విత్‌డ్రా చేసుకొమ్మని ప్రతిపక్షాల వారు కోరడం జరుగుతోంది కాబట్టి ఆ కేసులన్నీ విత్‌డ్రా చేసుకొని జుడిషియల్ ఎంక్వయిరీ జరిపించండి. మీకు చిత్తశుద్ధి ఉంటే, నిజానిజాలు బయటకు రావాలంటే ఎంక్వయిరీ జరిపించండి. ముఖ్య మంత్రిగారు ఏవో మాటలు చెప్పి ఇప్పుడు వెనక్కుపోతున్నారు. మీరు పొండి, మీ పని అంతే, తొమ్మిది మాసాలలోనే మీ పనితనం చూస్తున్నాం. ప్రజలముందు ఒకటి మాట్లాడ తారు, ఇక్కడ ఒకటి మాట్లాడతారు, ఇంటికి పోయిన తరువాత ఇంకో విధంగా మారి పోతారు; మిమ్మల్ని ప్రజలు ఇక్కడ కూర్చోబెట్టారు, మీరు అది మరిచిపోకండి, రేపు మీ నియోజకవర్గాలకు పోతే తెలుస్తుందని మనవిచేస్తున్నాను....

(అంతరాయం)

తొమ్మిది మాసాల్లోనే మీ పని అయిపోయింది. మళ్లీ ఎవరు వస్తారో, ఎవరు రారో ఆలోచించండి. దగ్గుబాటి వెంకటేశ్వరరావుగారు వస్తారో, హరికృష్ణగారు వస్తారో....

(అంతరాయం)

(ఈ సందర్భంలో మైక్ ఆపుచేయబడింది)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇప్పటికే చాలాసేపు మాట్లాడారు, కూర్చోండి జనార్ధన్ రెడ్డిగారూ. అధ్యక్షా, గౌరవ సభ్యులు అమానుల్లాఖాన్‌గారు మాస్కులు డామేజ్ అయ్యాయి, వాటిని రిపేర్ చేయాలన్నారు. మాస్కులుగాని, దేవాలయాలుగాని డామేజ్ అయినవాటిని ప్రభుత్వపరంగా రిపేర్ చేయిస్తాము. ఇక విగ్రహాలు పాడైపోతే కూడా వాటిని కొనడం జరుగుతుంది. ఎంత పెద్దవారైనా బాధ్యులైన వారిపై చర్య తీసుకోవాలని జనార్ధన్‌రెడ్డిగారు అన్నారు. నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెపుతున్నాను; ఇందులో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయో వారిని ఏ మాత్రం క్షమించేది లేదు. ఈ రోజు జనార్ధన్‌రెడ్డిగారు

ఎన్నో మాట్లాడుతున్నారు. కాని వాస్తవానికి చెప్పాలంటే వారికి కనీసం అపోజిషన్ స్థాయి అయినా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారనేది గుర్తుంచుకోవాలి....

(కాంగ్రెస్ వైపునుంచి అంతరాయము)

మేము ప్రజాస్వామ్య పద్ధతిలో చంద్రబాబునాయుడుగారిని నాయకుడిగా ఎన్నుకొన్నాం తప్ప మీలాగా ఢిల్లీనుంచి సీల్డ్ కవర్ మాకు రాలేదు.

(అధికారపక్ష సభ్యులనుంచి షేమ్, షేమ్ అని కేకలు)

సంవత్సరానికి ఒకసారి ముఖ్యమంత్రుల్ని మార్చిన ఘనత మీకే దక్కింది, మత కల్లోలాలను సృష్టించిన ఘనత మీకే దక్కింది మీ కాంగ్రెస్ నాయకులే చెప్పారు తప్ప మేము మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని అనలేదు. మొన్న 11వ తారీఖున జరిగిన ప్రజా ప్రదర్శనలో మాకు ఎంత ప్రజాబలం ఉందో అర్థమైంది, అది కూడా గమనించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మేము ప్రభుత్వంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో వున్నా, మాకు పదవి ఉన్నా, లేకపోయినా ఒకే మాట చెపుతాం, ఆ మాటను మార్చివేసే విధంగా చెప్పమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వారు ఇటు కూర్చున్నప్పుడు ఒక మాట, అటు కూర్చున్నప్పుడు ఒక మాట మాట్లాడతున్నారు, కాని మాకు ఆ అలవాటు లేదు, మేము ఆ అలవాటు నేర్చుకోలేదు, అలా నేర్పవద్దని కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, శ్రీ పి.పురుషోత్తమరావు మొదలైన గౌరవ సభ్యులు మాట్లాడేందుకు గౌరవ డెప్యూటీ స్పీకర్ అనుమతి కోరారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ అంశం అయిపోయింది. నెక్స్టు 304 తీసుకొంటున్నాను. రవీంద్రారెడ్డిగారూ, మాట్లాడండి....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు మైకు ఇవ్వండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీమాటేనా ఎప్పుడూ, డోంట్ డిక్టేట్ మి, రవీంద్రారెడ్డిగారూ, షుగర్‌కేన్ గ్రోయర్స్ సమస్యపై మాట్లాడండి.....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాధవరెడ్డిగారి మాటలు రికార్డులోకి పోతాయి, మా మాటలు కూడా పోనివ్వండి....

1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి
ంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి,
ం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, హోం మినిస్టర్‌గారు మైకులో చెప్పారు, వారు చెప్పింది రికార్డులోకి పోతుంది, అదే విధంగా వారు చెప్పిన దానికి మేము జవాబు ఇవ్వాలి కదా, మాకు మైక్ ఇవ్వండి......

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, దురదృష్టవశాత్తూ 5 మంది చనిపోయారు, 29 మంది కత్తిపోట్లకు గురయి గాయపడ్డారు. అంతకంటే ఎక్కువమంది బాధలుపడు తున్నారు. పరిస్థితులు ఇలా వుండగా, ఫ్యాక్ట్సు అన్నీ చెప్పిన తరువాత గజం మిథ్య, పలాయనం మిథ్య అన్నట్టుగా అక్కడ ఏమీ జరగలేదు, అందరం బాగానే వున్నాం అని చెప్పడం అందరూ శ్రీ వైష్ణవులేకాని బుట్టలో రొయ్యలు మాయమైనట్టుగా ఉంది. Somebody should be responsible for all these things. అది ఫైండవుట్ చేయడానికి జుడిషియల్ ఎంక్వయిరీ గురించి అడిగాం. దానికి డైరెక్టుగా రిప్లయి ఇవ్వండి కాని ఈవిధంగా పరస్పర ఎలిగేషన్స్ ఏమిటి? ఇంత లైటర్‌వీన్‌లో చర్చ ముగిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనను ఏ విధంగా అర్థం చేసుకొంటారో ఆలోచించండి. పాతనగరంలో జరిగిన ఘటనల గురించి చర్చ జరుగుతోంది. They are all perturbed by all these things. They are ready to challenge it. దుష్టశక్తులున్నాయి, ఆ దుష్ట శక్తులెవరో డైరెక్టుగా చెప్పండి. దుష్టశక్తులెవరో జుడిషియల్ ఎంక్వయిరీ ద్వారా తేలిస్తే ఈ ప్రభుత్వానికి మంచిదని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, we want juridicial enquiry.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మమ్మల్ని చెప్పనివ్వండి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పటికే టైం అయిపోయింది.

Sri Asaduddin Owaisi:- Sir, we want judicial enquiry and the cases should be taken back.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- పొలిటికల్ పార్టీస్‌వారి మీద పెట్టిన క్రిమినల్ కేసెస్ విత్‌డ్రా చేసుకోవాలి, జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టాలి....

(ఈ సందర్భంలో కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం., పార్టీల గౌరవ సభ్యులు కూడా లేచి నిలుచున్నారు)

శ్రీ ఎం ఎ· గఫూర్:- జుడిషియల్ ఎంక్వయిరీకి ఆదేశించండి····

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ:- వుయ్ వాంట్ జుడిషియల్ ఎంక్వయిరీ····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పటికే టైం అయిపోయింది ఈ ఒక్క సమస్యే కాదు, వేరే బిజినెస్ కూడా ఉంది· ··

శ్రీ టి వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఉదయం చర్చ జరిగే సందర్భంలో మా పార్టీ అభిప్రాయం చెప్పడం జరిగింది. ఇది చాలా సున్నితమైన సమస్య· సున్నితమైన ఈ సమస్యను పరిష్కరించకుండా కేవలం కక్షలే తీర్చుకొంటామనే ధోరణిలో మాట్లాడవద్దు సున్నితమైన ఈ సమస్యగురించి మనం మాట్లాడేది బయట గమనిస్తారు, దీనివల్ల చాలా రిపర్‌కేషన్స్ ఉంటాయి· కారణాలు ఏమైనప్పటికీ ఈ శాసనసభనువేదికగా చేసుకొని రాజకీయ బేధాభిప్రాయాలతో ఒకరిపై ఒకరు ఆరోపణ చేయడం తగదు· నేను ఆ విధంగా ఆరోపణ చేయడం లేదు, నేను అలా చేసినట్లయితే నేను చెప్పేది నాకూ వర్తిస్తుంది· నేను మనవిచేసేది ఈ చర్చయొక్క పూర్వాపరాలను ప్రక్కకుపెట్టి మీరు కూర్చున్నది అవాస్తవం, మేము మాట్లాడింది అవాస్తవం, పోలీసులు చర్య తీసుకోకపోవడం అవాస్తవం, అక్కడ వచ్చింది అవాస్తవం, కొంపలు తగలబడింది అవాస్తవం అనే ధోరణిలో మాట్లాడితే ఏది వాస్తవమో అర్థం కావడం లేదు· ఏది వాస్తవమో తేలాలంటే జుడిషియల్ ఎంక్వయిరీ ఒక్కటే పరిష్కార మార్గం, వేరే మార్గం లేదు· జుడిషియల్ ఎంక్వయిరీ జరిపించి, అందుకు ఎవరు బాధ్యులైతే ,వారిపై చర్య తీసుకొంటే మాకేమీ అభ్యంతరం లేదు ఇక్కడ మిత్రులు, శత్రువులు, శత్రువులు, మిత్రులు - ఈ రకమైన చర్చ వద్దని మనవిచేస్తున్నాను· ఇక్కడ శాసనసభ్యులు ఛాలెంజ్ చేస్తున్నారు· అటువంటప్పుడు సంఘ వ్యతిరేక శక్తులెవరో తేలవలసిన అవసరం ఉంది· మతం పేరుతో, కులం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టే దుర్మార్గులు ఎంత గొప్పవారైనా సరే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా మనవిచేస్తూ, అందుకు బాధ్యులెవరో జుడిషియల్ ఎంక్వయిరీ ద్వారా తేల్చేందుకు అంగీకరించి ఈ చర్చను ఇంతటితో ముగించాలని మనవిచేస్తున్నాను·

రూలు–304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు : 3 సెప్టెంబరు, 1995.

1) హైదరాబాద్ నగరంలో 8·9·1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, 10·ఎల్·ఏ·లను అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, ఈ రోజున పాతబస్తీలో జరుగుతున్న దురదృష్టకరమైన సంఘటనల గురించి చర్చ జరుగుతున్నది. నాకంటే ముందు మాట్లాడిన పెద్దలు నిజానిజాలు తేలాలంటే న్యాయవిచారణ జరిపించాలని కోరారు. అన్ని పార్టీలవారూ జుడిషియల్ ఎంక్వయిరీ వేయమని అడుగుతున్నారు. కాని గౌరవ మంత్రిగారు అందుకు సమాధానం చెప్పడంలేదు. ఒకవైపేమో ముఖ్యమంత్రిగారు ఈ సంఘటనల వెనక దుష్టశక్తులు ఉన్నాయంటున్నారు, వారెంతటి వారైనా వారిపై చర్య తీసుకొంటామంటున్నారు. దుష్టశక్తులు ఉన్నాయని హోం మంత్రిగారు కూడా కన్‌ఫం చేస్తున్నారు. అలాంటప్పుడు నిజాలు తేలాలంటే జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి. ఆ దుష్టశక్తులెవరో మీకు తెలుసు. మంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ వారు అధికారంలో వున్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారన్నారు. కాని హోం మంత్రిగారు అటు కూర్చునే రెండు మాటలు మాట్లాడుతుఉన్నారు. వారు నిన్నటిదాకా ఎన్·టి· రామారావు గారి ప్రభుత్వంలో వుండి ఎన్·టి· రామారావుగారి నాయకత్వం క్రింద సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా రాష్ట్రంలో జరుగుతున్నాయని చెప్పారు.

5·20 సా· అధ్యక్షా, ఈ రోజున పాత బస్తీలో జరుగుతున్నటువంటి దురదృష్టకర సంఘటనల గురించి చర్చ జరుగుతున్నది. నాయకులు అందరు కూడా జరిగినటువంటి సంఘటనల మీద నిజాలు తేలాది అంటే జుడిషియల్ ఎంక్వయిరీ కావాలని చెప్పారు. ఈ అల్లర్లుకు సంబంధించిన వ్యక్తులు, దుష్ట శక్తులు ఎవరో తమకు తెలుసునని, వారు ఎంతటి పెద్ద వారైన తాము యాక్షన్ తీసుకొంటామని ఒక ప్రక్క ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. అది హోం మంత్రిగారు కన్‌ఫరం చేస్తున్నారు. హోం మంత్రిగారు జుడిషియల్ ఎంక్వయిరీ మీద సమాధానం చెప్పడం లేదు. అన్నీ విషయాలు బయటకు రావలంటే జుడిషియల్ ఎంక్వయిరీ వేయాలి. కాంగ్రెస్ వారు అక్కడ ఉన్నప్పుడు ఒకటి మాట్లాడుతున్నారు ఇక్కడ ఉన్నప్పుడు ఒకటి మాట్లాడుతున్నారని హోం మంత్రిగారు అన్నారు. హోం మంత్రి గారు అక్కడ కూర్చొని రెండు మాటలు మాట్లాడుతున్నారు. నిన్నటి దాకా ఎన్·టి· రామారావుగారు నాయకత్వం క్రింద సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయని చెప్పారు. ఈ రోజున శ్రీ ఎన్·టి· రామారావుగారు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు,· అభివృద్ధి కార్యక్రమాలు ఏమీ చేయలేదు కాబట్టి తాము రామారావుగారిని గద్దె దించామని చెబుతున్నారు. రెండు మాటలు మాధవరెడ్డిగారే అక్కడ, ఇక్కడ చెప్పారు తప్ప కాంగ్రెస్ వారము, మేము ఎప్పుడు అక్కడ ఇక్కడ రెండు మాటలు చెప్పలేదు. ఇవి అన్నీ ఇప్పుడు అప్రస్తుతం. పాత బస్తీలో అనాగరికత చర్య జరుగుతున్నది. దీనిని అందరం కూడా రాజకీయాలకు అతీతంగా ఖండించాలి. చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ప్రభుత్వం తీసుకోనే చర్య పర్మినెంటుగా అరికట్టడానికి వీలుగా ఉండాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, వాస్తవ విషయాలు అన్నీ గౌరవ సభ్యులకు తెలియచేయడం జరిగింది· అందులో మాత్రం మసి పూసి మారేడు కాయ చేయడం లేదు· ఎంతమంది చనిపోయారు? ఎంతమంది ఆస్తులు కోలుపోయినారు? ఎంతమంది దెబ్బతిన్నారో అవి అన్నీ క్లియర్‌గా చెప్పడం జరిగింది· అరాచక శక్తులు ఎవరైతే ఉన్నారో వారి మీద కేసులు బుక్ చేశారు· దాని మీద ఎంక్వయిరీ అయిన తరువాత తేలుతుందని చెబుతున్నాను· దీని మీద జుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదని ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది· వాస్తవానికి నిన్న చర్చలు సందర్భంగా శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారు, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుగారు ఇది సున్నితమైన విషయం అసెంబ్లీ చర్చించవలసిన అవసరంలేదని ఇప్పుడు చెప్పినట్లే అప్పుడు కూడా చెప్పారు· ఇప్పుడు పరిస్థితి నార్మల్‌లోకి వచ్చిందని అసెంబ్లీలో చర్చించవలసిన అవసరం లేదని నేను స్పీకర్‌గారికి విజ్ఞప్తి చేశాను· స్పీకర్‌గారు ఏ నిర్ణయం తీసుకొంటే ఆ నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మేము క్లియర్‌గా చెప్పాము· అసలు చర్చ అవసరం లేదని సభ్యులు చెప్పడం కూడా జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· నేను ఒకటే చెబుతున్నాను ఇక్కడ ఉన్న అక్కడ ఉన్నా మా నాయకుడ్ని మర్చి ఇంకో నాయకుడ్ని ఎన్నుకోవచ్చు గానీ కన్నా లక్ష్మీనారాయణగారు అన్నట్టుగా వాళ్ల నాయకుడుని మార్చి నప్పుడల్లా సిద్ధాంతాలు విధానాలు మారవు· తెలుగుదేశం పార్టీలో సిద్ధాంతాలు విధానాలు మాత్రం అవే ఉన్నాయి, ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఎన్నికలు ముందు ఏమి చెప్పామో అన్నిటిని కూడా తూ·చ· తప్పకుండా అమలు చేస్తాము· ఇప్పుడు అనవసరంగా నేను ఏమీ మాట్లాడలేదు· అపవాదలు చెప్పలేదు· గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డిగారు, లక్ష్మీనారాయణగారు మాట్లాడరే తప్ప నేను ఏమీ అనలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· గౌరవ సభ్యులకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను· ఇందులో అరాచక శక్తులు ఎవరున్నా క్షమించము, వాళ్ల మీద చర్య తీసుకొంటాము· అందుకని దీని మీద జుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు· ఈ చర్చ ఇంతటితో ముగిద్దాము· హైదరాబాదు పట్టణంలో ప్రశాంతత నెలకొల్పడానికి సహకరించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను·

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ఈ విషయం మీద పొద్దుటి నుంచి చర్చిస్తున్నాము· హోం మంత్రిగారు సమాధానం చెబుతూంటే వాళ్ల పైన వీళ్లు వీళ్లపైన వాళ్లు ఛాలెంజీ చేయడం అసెంబ్లీలో జరగవలసిన పద్ధతేనా ఇది· అసెంబ్లీలో భాషను ఎట్లా ఉపయోగించాలి· పార్లమెంటేరియన్ భాషలో కాకుండా తమిష్టంవచ్చిన భాష ఉపయోగించుకొని ఇష్టం ఉన్నట్లు ఈ నాడు అసెంబ్లీ కార్యక్రమాలు జరుపుతున్నారు

పువ్వాడ నాగేశ్వరరావుగారు చెప్పారు సున్నితమైన విషయం అని, మత కల్లోలాలు ఇక్కడ జరుగుతున్నాయని అందరికి తెలిసిన విషయమే. మా మొదటి డిమాండ్ ప్రభుత్వం జుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకొంటుందా లేదా స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఒక వేళ స్పష్టంగా చెప్పకపోతే మా తరువాత కార్యక్రమం మేము నిర్ణయించుకొంటాము. కాబట్టి ప్రభుత్వం వారు చెప్పవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నిన్న తమరి దగ్గర ఇది సున్నితమైన విషయం, ఇది అసెంబ్లీలో చర్చించడానికి వీలు లేదని చెప్పారు. ఈ నాడు పరిస్థితులు అన్నీ అదుపులో ఉన్నాయి. పోలీసు డిపార్టుమెంటు వారు అరాచక శక్తుల మీద కేసులు బుక్ చేయడం జరిగింది. విచారణ జరుగుతున్నది. అందుకని జుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదని మరొకసారి పునరాలోచన చేయాలని అనుభవజ్ఞులైన పెద్దలను కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi:- Let there be a judicial enquiry.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ పక్షాన స్పష్టంగా మేము నిర్దిష్టమైన సూచనలు చేశాము. పకడ్బందీగా నష్టం జరిగిన వాళ్లను ఆదుకోవాలని, శాంతి భద్రతలు కాపాడడానికి ముందు ఏమి చర్యలు తీసుకోవాలనేది మేము సూచనలు చేశాము. మమ్ములను రెచ్చగొట్టే విధంగా, మా మీద బురద రకంగా మాధవరెడ్డిగారు మాట్లాడడం మంచి సాంప్రదాయం కాదని మనవిచేస్తున్నాను. ప్రశాంత పరిస్థితి ఏర్పడింది, ఎంక్వయిరీ అవసరం లేదని మాధవరెడ్డిగారు అంటున్నారు. ప్రభుత్వం వారు ఇచ్చిన స్టేటుమెంటులోనే చెప్పారు 5 మంది చనిపోయారని 29 మందికి గాయాలు తగిలినాయని ఆస్థి నష్టం జరిగిందని రాజకీయ శక్తి వెనుకాల ఉండి పన్నాగం పన్ని కార్యక్రమం చేశారని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇవి అన్నీ ఒట్టిగానే మాఫీ చేశారా? అయితే ఎంక్వయిరీ వద్దు అంటారా? ఇద్దరు శాసన సభ్యులప్పైన అనవసరంగా అవమానం చేసి అక్రమ కేసులు పెట్టారు, వాళ్లను జైల్లోపెట్టి వాళ్ల కుటుంబాన్ని అవమాన పరిచారు, ఇవి అన్నీ పోనీయమంటారా? అందువల్ల సమాధనం దాట వేసే రకంగా మాట్లాడితే మంచిది కాదు. మాధవరెడ్డిగారు ఎప్పుడు మాట్లాడిన గతంలో కూడా ఇక్కడ కూర్చొన్నప్పుడు రెచ్చగొట్టేరకంగా మాట్లాడారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. మీరు అధికారంలో ఉన్నారు. నిన్నటి వరకు ఎన్.టి.ఆర్. క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. ఈ రోజున చంద్రబాబునాయుడుగారి క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. కాని ఆ రకమైన సాంప్రదాయం మరిచిపోండి అని మేము రిక్వెస్టు చేస్తున్నాము. మేము ఎప్పుడు కూడా ఆ రకంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడలేదు. పేదలకు న్యాయం చేయండి, నష్టం జరిగిన వాళ్లను ఆదుకోండి అని చెప్పి చెప్పాము. దానిని కప్పిపుచ్చి రాజకీయం చేసి తప్పుకొందామనే మాట మంచిది కాదు. జుడిషియల్ ఎంక్వయిరీ జరగాలి మీరు ఇచ్చిన నష్టపరిహారం సరిపోదు. చనిపోయిన వారి కుటుంబాలకు లక్ష రూపాయలు ఇవ్వమని అడిగాము. ఎవరికైతే గాయాలు తగిలాయో వాళ్లకి 50 వేల రూపాయలు, ఔటు పేషెంట్సుకు 10వేల రూపాయలు ఇవ్వమన్నాము. అదే కాకుండా పర్మినెంటుగా పాత బస్తీని

బాగా అభివృద్ధి చేయమని చెప్పాము· పోలీస్‌స్టేషన్లు పునర్వ్యవస్థీకరించమని చెప్పాము· లేదా కొత్త పోలీస్‌స్టేషన్లు పెట్టామన్నాము శాంతి భద్రతలు కాపాడమని చెప్పాము· ఎవరైనా అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించి ఉంటే వాళ్ళ పైన కూడా చర్య తీసుకోమని మేము కోరుతున్నాము మసిబూసి మారేడు కాయ చేసే రకంగా తప్పించుకొనే ధోరణిలో మాట్లాడడం మంచిది కాదు మాధవరెడ్డిగారు బాధ్యతతో మాట్లాడాలి· ఈ రోజు ముఖ్యమంత్రిగారు సభలో ఉండాలి· వారానికి 3 గంటలు పాత బస్తీలో తిరుగుతానని ముఖ్యమంత్రిగారు నిన్ననే అన్నారు· ముఖ్యమంత్రిగారు శాసన సభలో ఉంటే మేము కూడా సంతోషపడే వాళ్ళం· బాధ్యత గల హోం మంత్రిగా తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తే మంచిది కాదు· అపోజిషన్ హోదా కూడా లేకుండా ప్రజలు చేశారని హోం మంత్రిగారు ఒక మాట అన్నారు· కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా అపోజిషన్‌లో ఉన్నా ప్రజా తీర్పును మన్నించిందని మాధవరెడ్డిగారికి నేను మనవిచేస్తున్నాను· కాని మమ్ములను ఎన్నుకొని పరిపాలన చేయమని చెపితే పరిపాలన చేయకుండా నిలువునా చీలిపోయి నాయకునికి వెన్నుపోటు పొడిచేది పద్ధతి కాదు అని చెప్పి నేను మనవిచేస్తున్నాను· ఈ రకమైన సంఘటన మొదటి సారిగా జరిగింది·

(అంతరాయం)

ఇప్పుడైన ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేయండి·

(అంతరాయం)

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, కోదండరెడ్డిగారి లాగా జనార్ధన్‌రెడ్డిగారు, లక్ష్మీనారాయణగారు మాట్లాడితే ఈ గొడవలు లేవు· అన్ని పార్టీల వాళ్ళు రెచ్చగొట్టకుండా మాట్లాడారు· మొదట రెచ్చగొట్టే విధంగా మాట్లాడింది కాంగ్రెస్ పార్టీ వాళ్ళే·

3 30 నా· మీరు ఒకటి అన్నప్పుడు మేము అనక తప్పదు· మీరు అంటూ ఉంటే మేము మానుకుంటూ కూర్చుంటామనుకున్నారా ఏమిటి? మీరు ఒకటి అంటే రెండు అంటాము తప్ప వదిలిపెట్టేది లేదు· మీరు మాట్లాడినట్లు వారు ఇద్దరూ మాట్లాడి ఉంటే సబ్జెక్టు డైవర్ట్ అయ్యేది కాదు· మీలాగా వాళ్ళు ఉంటే చాలా బాగుండేది· సబ్జెక్టు డైవర్టు చేసింది మీ నాయకుడు· మీ నాయకుడు జనార్ధన్‌రెడ్డి గారికి చెప్పండి· సబ్జెక్టు డైవర్టు చేసినప్పుడు మేము సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి సమాధానం చెప్పాను·

శ్రీ సిహెచ్· రాజేశ్వర రావు:- ఐ యామ్ ఆన్ ఎ పాయింటాఫ్ సబ్మిషన్ సర్· శాసన సభ సంప్రదాయంలో ఒకానొక సందర్భంలో క్లోజర్ మోషన్ మూవ్ చేసే అధికారం కూడా మాకు ఉంది· నేను దానిని పురస్కరించుకుని తమరు అనుమతిస్తే ఈ చర్చకు తుది

వాక్యం పలకాలని దీనిని క్లోజ్ చేయాలని మత కలహాల దురదృష్టకరమైన సమస్యపైన ఇంతటి కలహం క్షమించరానిదని ప్రజలు భావిస్తారు కాబట్టి చర్చను క్లోజ్ చేయండి. దీనికి పరిష్కారం చేయండి. మంత్రిగారు ఏమి చేస్తారో చెప్పమనండి. ఆ తరువాత మేము ఏమి చేయాలో తేల్చుకుంటాము తప్ప నో ఫర్దర్ డిస్కషన్.

శ్రీ ఎ. మాధవ రెడ్డి:– సర్, నేను సమాధానంలో క్లియర్‌గా ఉన్న వాస్తవాలను చెప్పడం జరిగింది. ప్రభుత్వ పరంగా తీసుకోబోతున్న చర్యల గురించి చెప్పడం జరిగింది. వారిచ్చిన సలహాలను, అభిప్రాయాలను అన్నిటిని అమలు చేయడానికి ప్రభుత్వం వెనుకంజ వేయదని చెప్పడం జరిగింది. జుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు అని చెప్పడం జరిగింది. మరొకసారి వారిని పునరాలోచన చేయమని నేను మరలా వారిని కోరుతున్నాను. జుడిషియల్ ఎంక్వయిరీ లేకుండానే తప్పకుండా ఏవైతే అరాచక శక్తులున్నాయో వాటిపైన కఠిన చర్య తీసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- Sir, let there be a judicial enquiry.

శ్రీ పి. నాగేశ్వర రావు:– సర్ దురదృష్టం. చాలా బాధ్యతాయుతంగా ఈ చర్చ జరగాలని, మత సామరస్యం కాపాడాలని చాలా ఓపికతో ఈ చర్చలో పాల్గొన్నాము. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించకుండా మేము చెప్పిన దానిని వింటారని భావించి మంచి అభిప్రాయంతో పదే పదే జుడిషియల్ ఎంక్వయిరీ కోసం అడిగాము. దీని వల్ల ఏవయితే శక్తులున్నాయో అవి బయటపడతాయానే అభిప్రాయంతో నిజంగా కోరాము. దురదృష్టవశాత్తు మా అభిప్రాయాన్ని మన్నించడానికి ప్రభుత్వం వారు ఎందుకో ఇష్టపడడం లేదు. తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి, మత సామరస్యాన్ని కాపాడాలి. ఆంధ్ర దేశంలో ప్రజలంతా మనని మంచి చర్య చేశారన్ని అభిప్రాయానికి రావాలి. దురదృష్టవశాత్తు ప్రభుత్వం దానికి సహకరించడం లేదు. జుడిషియల్ ఎంక్వయిరీకి అంగీకరించడం లేదు కాబట్టి దానికి భిన్నంగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ టి. వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, నేను ఇందాక చెప్పాను. ఉదయం కూడా చెప్పాను. చర్చ ఈ స్థాయికి పోకుండా ఉండే పరిస్థితి ఉంటే బాగుండేది. చర్చలు ఈ స్థాయికి తెచ్చారు. మత సామరస్యం కాపాడేదానికన్నా చెడగొట్టేదానికి దోహద పడే పద్ధతిలో ఉన్నాయని నేను మనవి చేస్తున్నాను. పదే పదే ఛాలెంజీలు వస్తుంటే మేము చెప్పాము. సహృదయంతో అయ్యా ఎవరి తప్పో, ఎవరి ఒప్పో తేలిపోవాలి ఇంత కంటే

మరొక మార్గం లేదు దయచేసి స్వీకరించమని మేము చెప్పే వాస్తవ పరిస్థితులను గమనించి ఎవరు దోషులో, ఎవరు నిర్దోషులో తేలాలంటే ఇంతకంటే మార్గం లేదని కోరాము. ఇంతకంటే మరొక మార్గం లేదని భావించి సలహా ఇచ్చాము. ప్రభుత్వం ఈ విషయంలో నిరాకరించినందున దానికి నిరశనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. (ఎమ్) పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, మేము ఉదయం కూడా మాట్లాడడం జరిగింది. ఈ 304 పైన, మత కలహాల పైన మేము మొట్టమొదట అసెంబ్లీ నడవకముందు బయట కూడా చెప్పడం జరిగింది. దీని పైన న్యాయ విచారణ జరిపించాలని. ఎందుకంటే ఇక ముందు ఇటువంటి సంఘటన జరగకుండా ఉండాలని చెప్పాము. సుమారు 5 మంది హాస్పిటల్‌లో చనిపోవడం జరిగిందని గవర్నమెంటు వారిచ్చిన ఇన్‌ఫర్మేషన్ తప్పు. కనీసం 10 మంది చనిపోయారు. ఇంకా 5 మంది రికార్డులోకి రాలేదు. 100 మంది దాకా కత్తిపోట్లకు గురయ్యారు. అక్షలాది రూపాయల ఆస్థి నష్టం అయింది. దీని పైన మేము ముఖ్య మంత్రి గారిని, మంత్రి గారిని కూడా కోరడం జరిగింది. దీని పైన న్యాయ విచారణ జరిపించాలని కోరాము. వారి పార్టీ అంత కలహాల వల్ల జరిగిందని ముఖ్య మంత్రి గారే చెప్పడం జరిగింది. కొన్ని రాజకీయశక్తులు చేయడం జరిగింది. కాబట్టి దుష్టశక్తులున్నాయని మీకు తెలుసన్నారు. ఏమున్నాయో బయట పెట్టమంటే ఉదయం నుంచి ముఖ్యమంత్రిగారు అసెంబ్లీకి రాలేదు. నేను మీ ద్వారా మనవి చేసేది ఏమంటే ఇంత సంఘటన పాత పట్టణం కాలిపోతుంటే వీరికి పట్టకుండా 11వ తేదీన విజయోత్సవాలు జరుపుకోవడం జరిగింది. అవి విజయోత్సవాలో, వేడ్కోలు ఉత్సవాలో తెలియదు కాని నేను మీ ద్వారా మనవి చేసేది ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే నిజంగా ఇటువంటి సంఘటన జరగకుండా ఉండాలంటే వారు దీనిపైన సిటింగ్ హైకోర్టు జడ్జిని పెట్టి విచారణ చేయించాలని కోరుతున్నాను. చనిపోయిన వారికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో ఉన్న వారికి రు. 50 వేలు ఇవ్వాలని, ఔట్ పేషంట్స్‌గా ట్రీట్‌మెంట్ తీసుకునే వారికి రు. 10 వేలు ఇవ్వాలని ఆస్తులు నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని పదే పదే కోరాము. అంతే కాకుండా ఇక ముందు ఇటువంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరాము. రోడ్లు వైడెన్ చేయాలని, లైటింగ్ విషయంలో కాని అభివృద్ధి కార్యక్రమాలు పాత పట్టణంలో తీసుకోమని చెప్పినా ప్రభుత్వం దాన్ని జోలికి పోకుండా ఉంది. 11వ తేదీన జరిగిన సంఘటనే దీనికి నిదర్శనం. ఈ ప్రభుత్వానికి పట్టకుండా ఉంది. పోలీసు అధికారుల అసమర్థత వల్లే ఇది జరిగింది. అటువంటి అధికారులపైన చర్య తీసుకోకపోవడం ప్రభుత్వం వీరికి తనంతో ఎందుకు ఉన్నదో నాకు అర్థం కావడం లేదు. మీరు చర్య తీసుకోకుండా వెనుకంజ వేస్తున్నారంటే కారణం మేమ ఉంటామో లేదో అన్న భయభ్రాంతులలో ఉన్నారు.

కాబట్టి మీ ద్వారా మనవి చేసేది మీరు న్యాయ విచారణ చేయించండి, నష్టపరిహారం చెల్లించండి. సిటింగ్ హైకోర్టు జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించమని మరొకసారి కోరుతున్నాము. అది లేనట్లయితే దానికి నిరశనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెసు పార్టీ శాసన సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:– అధ్యక్షా, సి.పి.ఐ. కాని సి.పి.ఎం కాని కాంగ్రెసు పార్టీ వారు కాని వాకౌట్ చేస్తున్నారు. వాళ్ళ పరిస్థితి వేరు. దానికి భిన్నంగా మా పరిస్థితి ఉంది. ఎందుకంటే అధ్యక్షా, మీరు ఈ హౌస్ అడ్జర్న్ చేసిన తరువాత హోం మినిస్టరు గారు, మీరు అంతా ఇళ్ళకు వెళతారు. మా అభ్యర్థి జైలుకు పోయే పరిస్థితి ఉంది. కాబట్టి మీ ద్వారా కోరుతున్నాను. ఈనాడు మొత్తానికి మాధవ రెడ్డి గారిని అభినందించడంలో వెనుకాడడం లేదు. ఎందుకంటే పాత బస్తీలో ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. వేలాది మంది పోలీసులు వెళ్ళి విధి నిర్వహణలో అహర్నిశలు పాటుపడుతున్నారు. అదే విధంగా పాత బస్తీలో ఉన్న అమాయకులు నమ్మకంలేని పరిస్థితిలో భయభ్రాంతులతో ఉన్నారు. కాబట్టి ఉపయోగకరమైన చర్చ జరగాలి. భయకంపితులైన ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా చర్చ జరగాలనే దానికి మేము కూడా ఏకీభవిస్తున్నాము. కాని ఒక విషయం మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఒక వేళ మా పార్టీ పరంగా ఎవయితే జైలులో ఉన్నారో, బాల్‌రెడ్డిగారు జైలుకు పోబోతున్నారో వారి యొక్క ప్రెజెన్స్ is necessary to effectively deal with the law and order situation, we-are prepared to come. అధ్యక్షా, మీరు ఎప్పుడు రమ్మన్నా పోలీసు కంట్రోలు రూముకి పోవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాము. కాని మా పార్టీ పరంగా మీరు 302 కేసులు కాని వార్ కేసులు కాని పెట్టడం అవమానకరంగా భావిస్తున్నాము. ఒకటి మాత్రం మనవి చేస్తాను. మీరు ప్రివెంటివ్ అరెస్టు చేయండి. మాకు అభ్యంతరం లేదు. దీని వల్ల కార్యకర్తలు ప్రొవోక్ అవుతున్నారు. పోలీసు వాళ్ళు ఈ కేసులు పెట్టడం వల్ల ఈనాడు శాంతి భద్రతలకు లోపం అయ్యే ప్రమాదం ఉంది. అనవసరంగా వేలాదిమంది కార్యకర్తలను మీరు ప్రొవోక్ చేస్తున్నారు. కాబట్టి శాసన సభలో మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను దయచేసి కేసులు ఉపసంహరించుకోండి. జుడిషియల్ ఎంక్వయిరీ చేయించండి. కేసులు ఉపసంహరించుకుని ఎప్పుడంటే అప్పుడు అరెస్టు చేయవచ్చు. మీరు 302 లేదని శాసన సభలో చెప్పారు. హౌస్‌లో ఆల్‌రెడీ అది రికార్డు అయింది. అందులో సమస్య లేదు. మీరు దీనిని ఉపసంహరించుకుని ప్రివెంటివ్ అరెస్టు చేయవచ్చు. పోలీసు స్టేషన్‌కు ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తారు. ఈ కేసులు పెట్టడం వల్ల అవమానకరంగా ఉంది. కాబట్టి రాజకీయ

పార్టీల మీద కేసులు ఉపసంహరింపుకోండి. జుడిషియల్ ఎంక్వయిరీ చేయించండి. చాలా చిన్న చిన్న విషయాలకు ఎన్.టి. రామారావుగారు వద్దన్నా హౌస్ కమిటీలు, జుడిషియల్ ఎంక్వయిరీలు ఎప్పుడు పడితే అప్పుడు వేసిన సందర్భాలున్నాయి. వారు మీ నాయకుడు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- వాటీజ్ ది రిజల్ట్?

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అఫ్‌కోర్స్. వాటీజ్ ది రిజల్ట్ అంటే ఇంకా హౌస్ కమిటీలు నడుస్తున్నాయి. మొగల్‌పురా ఫైరింగ్ మీద జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టారు. కాబట్టి ఇంత పెద్ద ఇన్సిడెంట్ మీద ఇంత కలహాలు జరిగితే కత్తిపోట్లకు గురయితే, 5 మంది చనిపోవడం జరిగితే శాంతి భద్రతలు పునరుద్ధరించడానికి భవిష్యత్తులో కూడా మీరు ప్రికాషన్ తీసుకోవడం కోసం, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా నివారించడం కోసం ఆలోచన చేయండి. కృష్ణారావు కమీషన్ నుంచి మనం తీసుకుంటున్నాము. ఎన్నో ఇటువంటి సూచనలు రావచ్చు. అదే విధంగా వెంటనే ఒక జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టండి. వెంటనే కేసులు ఉపసంహరించండి. ఒక మాట మాట్లాడితే చాలు. మరి హోం మినిస్టరుగారు ఎందుకు ఇంత సేపు ఆలోచిస్తున్నారు? కాంగ్రెసు వాళ్ళు గాని తెలుగుదేశం వాళ్ళు కాని వాళ్ళ బలాన్ని నిరూపించుకునేందుకు పాత బస్తీని ఫణంగా పెట్టి దీనిని వేదికగా చేసుకోవడం సరయిన పద్ధతి కాదు. దీనికి అనుగుణంగా మంత్రిగారు స్పందించాలని మరొకసారి మీ ద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు స్పందించ లేద.

شری محمد امان اللہ خان :۔ میں صبح میں یہ بات کہا تھا شہر حیدرآباد کے حالات کے تعلق سے۔ قرآن شریف کی بے حرمتی کیگئی۔ گنیش اٹھانے کے بعد سے آج تک کی تاریخ تک ۵ آدمیوں کا قتل ہوا۔ تقریباً ۶۰ لوگ زخمی ہوئے۔ یہ بات پولیس کے علم میں ہے۔ یہاں پر بی جے پی، ایم آئی ایم، ایم بی ٹی کا سوال نہیں ہے۔ ہمکو ۱۸ اگسٹ کو کمال کان کے حادثہ کے بعد گرفتار کیا گیا تھا ہماری ۲۸ اگسٹ کو رہائی عمل میں آئی۔ اسکے بعد ۸ سپٹمبر سے آج تک ہم لوگ جیل میں ہیں۔ آج سب لوگ گھر جانے والے ہیں لیکن ہم لوگ یہاں سے پھر جیل جانے والے ہیں۔ ھوم منسٹر صاحب پولیس والے جو رپورٹ دیئے ہیں آپ اسپر عمل کر رہے ہیں۔ میری ھوم منسٹر صاحب سے درخواست ہے کہ یہ روایات کو ختم کریں۔ ایم آئی ایم، ایم بی ٹی اور بی جے پی ایم ایل ایز کو آپ کی پولیس نے گرفتار کیا ہے۔ میں حکومت سے درخواست کرتا ہوں کہ سٹنگ جج کے ذریعہ اسکی انکوائری کروائی جائے۔ اگر اسمیں ہم شامل ہیں تو ہمیں سولی پر چڑھا سکتے ہیں۔ پولیس ہمیں بدنام کرنیکے لئے ایسا کر رہی ہے۔ ہماری پارٹی کے ورکرس کو غیر ضروری گرفتار کر رہی ہے۔ پولیس کا ظلم بہت ہو رہا ہے۔ اس سے مزید حالات خراب ہوسکتے ہیں۔ میں حکومت سے درخواست کرتا ہوں کہ یہ سب حالات معلوم کرنیکے لئے جوڈیشل انکوائری کروائیں اور غیر ضروری طور پر ہم پر اور ہماری پارٹی ورکرس پر جو مقدمات

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

ڈالے ہیں اسکو واپس لے لیا جائے۔ جو بھی لوگ ان مقدمات میں ملوث ہیں ان کے خلاف ضرور کارروائی کر سکتے ہیں ۔ غریب لوگ بھوک سے مر رہے ہیں یہ لوگ روز مزدوری کر کے اپنے خاندان کی پرورش کر لیتے ہیں ایسے غریب لوگوں کو پولیس پکڑ کر لیجاتی ہے ۔ ان کو چھوڑنے کیلئے ان غریب لڑکوں کے پاس سے ۱۰، ۱۰ ہزار روپئے لیکر چھوڑ رہی ہے ۔ میں حکومت سے کہنا چاہتا ہوں کہ غیر ضروری جو مقدمات دائر کر دئیے ہیں اسکو فوری واپس لے لیں نہیں تو ہم خاموش بیٹھنے والے نہیں ہیں اور اسمبلی بھی چلنے نہیں دینگے ۔

Sri Asaduddin Owaisi:- Mr. Deputy Speaker, Sir, as has been said by the Opposition Floor Leaders and other Hon. Mmembers that a judicial enquiry should be ordered and the cases should be withdrawn. Our Party's position is also the same. I request the Government that the cases should be withdrawn against the common men as well as the representatives of the people.

Sir, you have to come to our rescue because it is the contempt of this House. M.L.As. are booked under Section 302. Let there be judicial enquiry. Why is the Government running away from it? The political implications of this are going to be quite bad because this will go against the interests of the minority community. You should run the Government. You should give orders but not take orders from the subordinates. Let there be judicial enquiry and let the people in the State know what has happened. Sir, the previous leader accepted judicial enquiry. The Moghulpura Police accepted that in the Police firing ten people have died. Let there be judicial enquiry so that, in future, at least, we can avoid this type of trouble. Sir, you tell the Hon'ble Home Minister. Let the cases be withdrawn against the common men as well as the M.L.As.

Three years back in connection with the Mogulpura Police firing hundreds of youngsters have been arrested and innocent people were beaten up. At that time the collar-bone of one person was broken. We want judicial enquiry into these matters

so that the Police harassment could be stopped. Has the Government any control over the Police? Who is running the Government? I feel the subordeinates ae running the Government. Let the Home Minister take a decision. I am telling you quite clearly that it is not good as far as the minorities are concerned.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మేము జుడిషయల్ ఎంక్వయిరీ అడిగాము; అదేవిధంగా కాంపెన్‌సేషన్ రూ. 50 వేల నుంచి ఒక లక్ష రూపాయలు యివ్వాలని, అట్లాగే పీపుల్స్ రిప్రజెంటేటివ్స్ మీద పెట్టిన కేసులు విత్‌డ్రా చేసుకోమన్నాము. కాని మంత్రిగారు అంగీకరించనందుకు తీవ్రంగా నిరసన ప్రకటిస్తూ నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ పి. పురుషోత్తమరావు సభనుంచి నిష్క్రమించిరి)

Mr. Deputy Speaker:- Now, the next 304 relating to the Sugarcane growers....

(Interruptions)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- పదేపదే సమాధానం చెప్పాను. శ్రీ బాల్‌రెడ్డిగారికి, గౌరవ శాసనసభ్యులకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. జుడిషియల్ ఎంక్వయిరీ డిమాండు చేయడంలో మళ్లీ ఒకసారి పునరాలోచించాలని యీ సందర్భంగా కోరుచున్నాను. శాసన సభ్యుల విషయంలో వివరంగా చెప్పాను. మిగతా విషయంలో, దేనికి అయితే రాజకీయ శక్తుల సంబంధం వుందో వారిని క్షమించే ప్రశ్న లేదు. వారి మీద కేసులు విత్‌డ్రా చేసే ప్రశ్న లేదు. శాసనసభ్యుల విషయంలో క్లియర్‌కట్‌గా చెప్పాను. నిన్న కూడా చెప్పాను. ఇప్పుడు కూడా చెప్పాను. అందులో సందేహం లేదు. జుడిషియల్ ఎంక్వయిరీ మాత్రం మీరు ఏది అయితే డిమాండు చేస్తున్నారో దాన్ని పునరాలోచించాలని కోరుచున్నాను.

Sri Asaduddin Owaisi:- The cases should be withdrawn. Let the Hon'ble Chief Minister come here. This is clear-cut harassment.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- తప్పుడు కేసులు విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టండి? మేము హంతకులమా; దొంగలమా; రౌడీలమా? స్పీకర్‌సార్.... దయచేసి - మాకు సమాధానం రావాలి.

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి
సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి,
ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- శాసనసభ్యుల విషయంలో క్లియర్‌కట్‌గా చెప్పాను. 304 ఏమీ లేదు. 120 బి కింద చర్య తీసుకుంటాము. సాక్ష్యాధారాలుంటనే చర్య తీసుకుంటాము. శాసనసభ్యుల మీద కూడా ఏదీ లేదని చెప్పాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మళ్లీ నేను ఇక్కడనుంచి జైలుకు పోవాలి. ఏమి చేశాము మేము?

శ్రీ ఎ. మాధవరెడ్డి.- మీరే చెప్పాలి ఏమి చేశారో....

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- మీరే చెప్పాలి.....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి.- మాకు అవకాశం యివ్వండి సార్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలా సేపు అయిందండి....

(ఈ సందర్భంలో శ్రీ అమానుల్లాఖాన్, శ్రీ ముంతాజ్ మహమ్మద్ ఖాన్ పోడియం దగ్గరకు వెళ్లారు)

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్‌సార్, మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- రెండు గంటలనుంచి మొత్తుకుంటున్నాను సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి, అమానుల్లాఖాన్‌గారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఎందుకు కూర్చోవాలి. మా హక్కులను కాపాడకుంటె ఎందుకు కూర్చోవాలి?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మైకు యివ్వండి సార్.

శ్రీ అసదుద్దీన్ ఒవైసి:- జుడిషియల్ ఎంక్వయిరీ కరో.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అప్ బైఠియే.... కూర్చోండి బాల్‌రెడ్డిగారూ....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మైకు ఇవ్వండి? అరవబట్టి రెండు గంటలైంది....

5.50 సా.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమానుల్లాఖాన్‌గారూ, మీ సీట్లకు వెళ్ళి కూర్చోండి, ప్లీజ్, వెళ్ళి కూర్చోండి.

(కొంతసేపటికి ఎం.బి.టి. సభ్యులు వారి వారి సీట్లకు వెళ్ళిరి)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రవీంద్రారెడ్డిగారూ - మీరు రెండవ 304 మీద మాట్లాడండి

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, ఇది అత్యంత ప్రాముఖ్యముగల, రైతులకు సంబంధించిన సమస్య. నాకీ అవకాశము కల్పించినందులకు మీకు, శాసన సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సభలో వుంటే బాగుండేది. వారు లేరు....

(ఇంటరప్షన్స్)

(తిరిగి ఎం.బి.టి. సభ్యులు ఇద్దరూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి అంతరాయం కలుగచేయసాగారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఈ సమస్యను పరిష్కరించకుండా, హోం మినిస్టరుగారే వాకౌట్ చేసినట్లుంది. జుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకొని, ఈ చర్చను హోం మినిస్టరుగారు క్లోజ్ చేయాలి. లేదా డెప్యూటీ స్పీకరుగారు అయినా క్లోజ్ చేయాలి క్లోజ్ చేయకుండా, అనవసరంగా మంత్రిగారు పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నారు. ఇంతవరకు మంచిగా క్రమశిక్షణతో కూర్చున్నాము. ఇప్పుడయినా పునరాలోచన చేసి, మా వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకొనడానికి, జుడిషియల్ ఎంక్వయిరీకి మినిస్టరుగారు అంగీకరించనందుకు గాను నిరసనగా మా పార్టీ సభనుండి వాకౌట్ చేస్తున్నది.

(బి.జె.పి. సభ్యులు సభనుండి నిష్క్రమించిరి)

(ఎం.బి.టి. సభ్యులచే అంతరాయం)

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, కడప జిల్లాలో, సహకార రంగములో చక్కెర ఫ్యాక్టరీని స్థాపించారు· గత కొన్ని మాసాలనుండి రైతులకు బకాయిలు చెల్లించ లేదు·

శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):– ఈ ఇష్యూ మాట్లాడే విషయంలో ముఖ్యమంత్రిగారు వుండాలి సార్· ఇది రైతుల సమస్య సార్·

శ్రీ కె· విద్యాధరరావు:– బకాయిల విషయం, మినిస్టరుగా పనిచేసిన రవీంద్రా రెడ్డిగారికి బాగా తెలుసు సార్· నేను····

(ఇంటరప్షన్స్)

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– 1975 లో ఈ చక్కెర ఫ్యాక్టరీని స్థాపించారు···

(పోడియం వద్దనున్న ఎం·బి·టి· సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అమానుల్లాఖాన్‌గారూ – ప్లీజ్ కూర్చోండి, అమానుల్ల ఖాన్‌గారూ దయచేసి కూర్చోండి·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– రేపటివరకు ఇక్కడే కూర్చుంటాము·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ అమానుల్లాఖాన్‌గారూ కూర్చోండి, ఇట్లా అయితే హౌస్‌ని కండక్ట్ చేయడం కష్టం· హోం మినిస్టరుగారూ ఏమైనా వుంటే చెప్పండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– నేను పదే పద చెప్పాను· జుడిషియల్ ఎంక్వయిరీ విషయంలో క్లియర్‌గా చెప్పాను· కాంగ్రెస్ సభ్యులు వాకౌట్ కూడా చేసి, వచ్చారు· మరల చెప్పమంటే ఏమి చెప్పాలి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– హౌస్‌ను ఆర్డరులో పెట్టాలి కదా·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మీరు నాకు కనిపించడం లేదు· ఎం·బి·టి· సభ్యులు నిలుచొని వున్నారు·

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, సభా కార్యక్రమాలను ఎజెండా ప్రకారం నిర్వహించాలంటే, ఈ అడ్డంకులను తొలగించడానికి, ముందు వారి సమస్యను పరిష్కరించండి· మా సమయాన్ని వృధా చేయనీయకండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– ముందు వారి సమస్యను పరిష్కరించండి సార్·

(ఎం·బి·టి· సభ్యులు పోడియం వద్ద కూర్చున్నారు)

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, రైతుల సమస్యను ప్రస్తావించటానికి నాకు అనుమతి ఇచ్చారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, అమానుల్లా ఖాన్‌గారూ, వెళ్ళి కూర్చోండి, జవాబు చెబుతారు·

(ఎం·బి·టి· సభ్యులు వారి వారి సీట్లకు వెళ్ళారు)

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– హోం మినిస్టరుగారి నుండి జవాబు ఇప్పిస్తాం అన్నారు· ఏమీ లేదు, ఇదేమిటి?

6·00 సా· శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, నేను చెప్పాను ఇందాకే శాసనసభ్యుల మీద కేవలం సెక్షన్ 120 (బి) క్రింద మాత్రమే కేసులు పెట్టడం జరిగింది· కాబట్టి వారు బేయిల్ తీసుకోవచ్చు· అదికూడ, విచారణలో ప్రూవ్ అయితేనే వారి మీద కేసు ఉంటుంది లేకపోతే ఉండదు·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– బేయిల్ మేము తీసుకోవాలా? ఎందుకు తీసుకోవాలి?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఏమో అది మీకు తెలియాలి····

(తిరిగి శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ మరియు శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్‌లు పోడియం దగ్గరకు వచ్చి కూర్చొన్నారు)

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి
సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి,
ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, 1977లో కడపలో సహకార రంగం క్రింద చక్కెర ఫ్యాక్టరీ స్థాపించారు. అయితే ఆ చక్కెర ఫ్యాక్టరీ నత్తనడకన, కుంటి నడక సాగిస్తూ, 1994 వరకు ఎట్లాగో నడిచింది....

(ఎం.ఐ.ఎం. సభ్యుడు మరియు ఎం.బి.టి. సభ్యులు నిలబడి
అభ్యంతరం, అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు. సమస్య చాలా తీవ్రమైనది. నాలుగు నెలలనుండి రైతులకు డబ్బులు చెల్లించలేదు. అటువంటి సమస్యను ఈ సభలో చర్చించకపోతే మేం ఏమి చేయాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమానుల్లాఖాన్‌గారు మీరు దయచేసి మీ సీటులో కూర్చోండి. 304 ఐటెమ్స్ చాలా ఉన్నాయి. దయచేసి కోఆపరేట్ చేయండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- రైతులు చాల బాధపడుతున్నారు. ప్రభుత్వం కూడ స్పందించడం లేదు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పండి....

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- మేము చెపితే వినే వారు ఎవరు ఉన్నారు సార్? హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మా బాధలు చెప్పుకోవాలంటే హౌస్ ఆర్డర్‌లో ఉండదు. రైతులకు డబ్బులు ఇచ్చే స్థితిలో ప్రభుత్వం లేదు. సభ ఆర్డర్‌లో ఉండదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- ఐ యామ్ ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. మన శాసనసభ నిబంధనావళి ప్రకారం, ఏదైన సబ్జెక్టును అజెండా ప్రకారం తీసుకొన్నట్లయితే, దానిని పూర్తి చేయకుండానే, అజెండాలోని తరువాత అంశాన్ని చేపట్టడానికి వీల్లేదు. మీ ముందు ఉన్న ఈ సమస్యను ఏ విధంగా పరిష్కారం చేస్తారో చేయండి. నాకు కావలసింది పరిష్కారం. సభలో శాంతియుత వాతావరణం ఏర్పడే వరకు చర్చించడానికి వీల్లేదు. మీరు నా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు సమాధానం చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోమ్ మినిస్టర్‌గారూ మీరు ఫైనల్‌గా చెప్పండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను పదే పదే చెప్పాను - జ్యుడిషియల్ ఎంక్వయిరీకి మేము ఒప్పుకోవడం లేదు. ఎం.ఎల్.ఏ.ల మీద కేవలం సెక్షన్ 120 (బి) క్రింద మాత్రమే కేసులున్నాయని చెప్పాను. కార్యకర్తల మీద కేసులు విత్‌డ్రా చేయమంటే ఎట్లా చేస్తాం? అరాచక శక్తుల మీద తప్పకుండా మేము కఠినతరమైన చర్యలు తీసుకొంటాం. వారి మీద కేసులు విత్‌డ్రా చేయమంటే ఎట్లా కుదురుతుంది?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రాజేశ్వరరావుగారూ, గవర్నమెంట్ తరఫునుండి కొత్త సమాధానం ఏమి లేదు.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు:- అది వారి ఇష్టం అధ్యక్షా, కేసులు సంగతి అట్లా ఉంచండి. కాని మాకు ఇప్పుడు కావలసింది సమస్య పరిష్కారం. నా పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏమిటంటే, తరువాత కార్యక్రమం చేపట్టాలంటే, సభలో అంతకు పూర్వం ఉన్న అంశం క్లోజ్ అయిపోవాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సభ్యులు కోఆపరేట్ చేయటం లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- చేయకపోతే, మీరు ఉన్నారు. మీరు సర్వసత్తాకాధిపతి. తమరు యాక్షన్ తీసుకోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, through you I want to make an appeal to the Hon'ble Members. There are lot of subjects to be discussed. Please resume your seats and let the parliamentary procedure take its own course. Kindly come back to your seats.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- పొద్దుట నుండి అదే చెబుతున్నాను.... ఐ.పి.సి. క్రింద బుక్ చేసిన కేసులు విత్‌డ్రా చేయండి. జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయండి. ఒక క్రిమినల్‌గా మేము బెయిల్ తీసుకోవాలా?

Sri P. Ashok Gajapathi Raju:- We do not want to cast aspersions on anybody.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఎం.బి.టి. శాసనసభ్యులు పోడియం దగ్గర కూర్చొని మాట్లాడటం ఏమిటండీ? వారి సీట్ల దగ్గరకు వచ్చి మాట్లాడమనండి. అసలు అసెంబ్లీ జరుగుతున్నదా? లేదా?

(ఎం.బి.టి. పార్టీ శాసనసభ్యులు తమ సీట్ల దగ్గరకు వచ్చారు)

(1) హైదరాబాద్ నగరంలో 8·9·1995వ తేదీనుండి
సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి,
ఎం·ఎల్·ఏ·లను అరెస్టు చేయుటను గూర్చి

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– మీద్వారా ఆనరబుల్ ఫైనాన్స్ మినిస్టర్‌గారికి చెబుతున్నాను – నేను పొద్దుట నుండి చెబుతున్నాను 18వ తేదీ మాస్క్‌ను డామేజ్ చేసిన తరువాత, ఖురాన్‌ను డామేజ్ చేశారు గణేష్ నిమజ్జనం రోజునుండి ఆరు మంది చని పోయారు· కనీసం 60 మంది ఇంజ్యూర్ అయ్యారు· దాని తరువాత ఎం·ఎల్·ఏ·ల మీద, మరియు పార్టీ కార్యకర్తల మీద ఐ·పి·సి·, సి·ఆర్·పి సి·ల క్రింద సెక్షన్ 120 (బి), 302, 147, 148, 149 సెక్షన్స్ క్రింద కేసులు పెట్టారు····

శ్రీ కె· వీహ్యాఘంరావు – ఆ సెక్షన్స్ అన్నీ పెట్టలేదు·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– పెట్టారండీ· నా దగ్గర ఎఫ్·ఐ·ఆర్· ఉంది· చూడండి గవర్నమెంట్ సూ్య మోటోగా అరెస్టుచేస్తే అప్పుడు రిలీజ్ చేస్తారు· ఇప్పుడు మేము బెయిల్ తీసుకోవాలి· ఒక క్రిమినల్‌గా మేము బేయిల్ తీసుకోవాలి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– నేను క్లియర్‌గా గౌరవ సభ్యులకు చెప్పాను· శాసనసభ్యుల మీద 302 సెక్షన్ క్రింద కేసులు పెట్టలేదు· సెక్షన్ 120 (బి) క్రిందనే మేము కేసులు బుక్ చేయడం జరిగింది· అది కూడా విచారణలో ప్రూవ్ అయితేనే ఉంటుంది, కాకపోతే ఉండదు·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– 302 యాడ్ దేర్· సెక్షన్ 120 (బి) అంటే కాన్స్పిరసీ· కాన్స్పిరసీలో మర్డర్ వస్తుంది· కాబట్టి సెక్షన్ 120 (బి) అంటే సెక్షన్ 302 ఆటోమేటిక్‌గా వస్తుంది· నేను 18 సంవత్సరాలనుండి, కోటు వేసుకోకపోయినా, కోర్టుకు వెళ్ళుతున్నవాడిని కాబట్టి మేము బేయిల్ క్రింద బయటకు రావాలంటే ఎట్లా రావాలి? బేయిల్ తీసుకోవాలంటే అండర్ వాట్ సెక్షన్? మేము బెయిల్ ఎందుకు తీసుకోవాలి? మేము ఏమి తప్పుచేశాం? హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయించండి· ఒకసారి మేము కల్‌ప్రిట్స్‌గా ప్రూవ్ అయిదే పనిష్ చేయండి· జైలునుండి ఎట్లా వెళ్ళాలి?

6·10 సా·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– నష్టపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఎనౌన్స్ చేయడం జరిగింది· 302 కేసులు ఏమీ లేవు· ఒక్క 120 (బి) మాత్రమే వున్నాయి· విచారణలో ప్రూవ్ కాకపోతే అవి కూడా ఎత్తివేస్తాం· మీరడిగినవన్నీ ఒప్పుకున్నాం·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– కేసులు విత్‌డ్రా చేసి ప్రివెంటివ్ డిటెన్షన్ పెట్టండి· మా పార్టీ కార్యకర్తలను చాలా మందిని అరెస్టు చేశారు·

شری اے۔ مادھو ریڈی :۔ ہم بالریڈی صاحب نہیں ڈر رہے ہیں پھر امان اللہ خان صاحب آپ کیوں ڈر رہے ہیں۔

شری اسدالدین اویسی :۔ یہاں پر ڈرنے کا کوئی سوال نہیں ہے۔

That remarks should be taken back, Sir. How can he say that? We are not afraid. We are against injustice, Sir. How can he say we are afraid of things, Sir? That remark should be expunged.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్.- హోం మినిస్టరుగారు మేము భయపడుతున్నామని చెప్పారు 19 సంవత్సరాలనుంచి ఈ హౌస్‌లో వున్నాను ఎప్పుడూ క్రిమినల్ కేసులు పెట్టబడలేదు మా హక్కుల గురించి పోరాటం చేస్తున్నాం. భయపడేవాళ్ళం కాదు మీరు డిటెన్షన్‌లో పెట్టండి కానీ యిలా రౌడీస్‌లాగా పట్టుకుని క్రిమినల్ కేసులు వేసి చేయడం మంచిది కాదు దీనినుంచి బైటపడటానికి చూస్తున్నాం.

శ్రీ ఎం. కోదండరెడ్డి:-కాంగ్రెస్ పార్టీతో సహా ప్రతిపక్షాల వారం వారి వారి అభిప్రాయాలు చెప్పి బయటకు పోయాం అధ్యక్షా మళ్ళీ మాకు మాట్లాడే హక్కు లేదు. 304 నిబంధన క్రింద మాట్లాడటానికి పదే పదే రిక్వెస్టు చేస్తున్నాం. ప్రభుత్వంలో ఉన్న మంత్రులు నిమ్మకు నీరెత్తినట్లు వారివారి స్థానాలలో కూర్చున్నారు. ఇది మంచిది కాదు రాజేశ్వరరావుగారు చెప్పారు. బిజినెస్ నడపాలి. రెండు రోజులుగా మేము సహకరిస్తున్నప్పటికీ ప్రజా సమస్యలు చర్చించడానికి చూస్తున్నప్పటికీ ఏ విధమైన చర్య తీసుకోవాలో వారికి తెలియకపోతే ఎట్లా? ఈ సభలో ఫైనాన్సు మినిస్టరుగారు, హోం మినిస్టరుగారూ వున్నారు ఇంటి తగాదాలుగా మాట్లాడితే కాదు గౌరవ సభ్యులు వారి ఆవేదన చెబుతున్నారు. మళ్ళీ మేము చర్చలో పాల్గొనే వీలులేదు. మేము నిరసన తెలిపాము. నెక్స్టు ఐటంకు పోవాల్సివుంది. వ్యవసాయదారులకు సంబంధించిన సమస్య ఉంది. కొన్ని కోట్ల రూపాయలు చెల్లించాల్సిన అవసరం వుంది స్పీకరుగారిని ఇబ్బంది పెట్టకూడదు. నెక్స్టు కార్యక్రమం చేపట్టండి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, through you I want to make a request to the whole House. The stand of the Government has been mad fairly clear without any ambiguity by the Home Minister. There is no doubt about it. There are lot of subjects to be discussed. Every issue has a finality. Cutting across party lines I request all the Members of the House to cooperate. Let us go ahead with the business. We have

lot of business to be transacted. We have very short time. Kindly cooperate with us and let us transact the business so that the people of our State are benefited. This is my appeal to the House, Sir.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రవీంద్రారెడ్డిగారూ, అమానుల్లాఖాన్‌గారూ దయచేసి మీరైనా కోఆపరేట్ చేయండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– మేము భయపడే అవసరం లేదండి. మేము భయ పడతామా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అమానుల్లాఖాన్‌గారూ ప్లీజ్.

(గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ మరియు శ్రీ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, నాలుగైదు నెలలుగా రైతులకు బకాయిలు యివ్వలేదు. అధ్యక్షా, సభను ముందు ఆర్డరులో పెట్టండి. మాకు మాట్లాడే అవకాశం యివ్వండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, definitely the House is not in order as pointed out by the Hon'ble Member. My appeal to the House is that let us transact the business which will benefit the people. If they are not interested in running the business, what can I do, Sir?

Sri Asaduddin Owaisi:- We want the mistakes to come out in open.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్ మా 304 వుంది. వారి సమస్య ముందు పరిష్క రించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నా ఉద్దేశం కూడా అదే. అది సీరియస్ ఇష్యూ.

రూలు-304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు
(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీ ద్వారా మనవిచేసేది, 304 లో మతకల్లోలం గురించి చర్చ జరిగింది. మేము వాకౌట్ చేశాము. రవీంద్రారెడ్డిగారి పేరు పిలిస్తే మేము రావడం జరిగింది వారి సమస్య పరిష్కారం కాలేదని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది. ఎట్లా మాట్లాడతారు హౌసు ఆర్డరులో లేనపుడు? వారి సమస్య పరిష్కరించండి. పరిష్కారం కాకపోతే ఎట్లా? రైతుల గురించి చర్చించాలి. రాష్ట్రం మొత్తం మీద షుగర్ కేన్ రైతులు ఎంతో బాధపడుతున్నారు. చెరకు రైతులు యిబ్బందులు పడుతున్నారు. అది యింపార్టెంట్ ఇష్యూ.

Mr. Deputy Speaker:- You appeal to the Hon'ble Members also.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రులు చేతకానట్లు కూర్చున్నారు. ముఖ్యమంత్రిగారు పొద్దున్నుండి రాలేదు. ఇంతపెద్ద యిష్యూ వున్నా ముఖ్యమంత్రిగారు పట్టనట్లు ఎక్కడో కూర్చున్నారు. మంత్రులలో కాకపోతే ముఖ్యమంత్రిని పిలిపించండి. మేము చెప్పే సమస్య మీకు అర్థంకావడం లేదు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, these are very uncharitable remarks from the leader of the Congress Party. We are less than none in our intention to run this House, Sir. Whenever the House had gone into disorder, the Floor Leaders used to make suggestions. Now together we have to run the House. But now they are just trying to put blame on the Government. This is very uncharitable. I most humbly request all the Members to cooperate in running the House. I am not questioning the importance of the agenda. We are all aware that it has to be completed. It requires the cooperation of all Sections of the House. I again appeal to the Hon. Members to kindly resume their seats and allow this august House to transact some useful business, which is useful for the people of the State, Sir.

Sri Asaduddin Owaisi:- Judicial enquiry is also useful. It is beneficial to the common man. Let the facts come out.

(1) హైదరాబాద్ నగరంలో 8.9.1995వ తేదీనుండి
సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి,
ఎం.ఎల్.ఏ.లను అరెస్టు చేయుటను గూర్చి.

Sri P. Ashok Gajapathi Raju:- In any parliamentary democracy the opposition always has its say and the Government has its way, Sir. So the Government of the day is clearly stating unambiguously what they are going to do.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, హౌసును నడిపించాల్సిన బాధ్యత మీది. హౌసులో అంతరాయం జరిగితే మీరు ప్రభుత్వానికి ఆదేశాలు యివ్వండి. మీరు ప్రభుత్వానికి ఆదేశాలివ్వగలరు. మీ ఆదేశాలను ప్రభుత్వం అమలు చేయాల్సిన బాధ్యత వుంది. అశోకగజపతిరాజుగారు అనేకసార్లు రిక్వెస్టు చేసినా వారు వినడం లేదు. బ్రతిమలాడారు.

6.20 సా.

(పోడియం వద్ద కూర్చున్న గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ మరియు శ్రీ మహమ్మద్ ముంతాజ్ ఖాన్‌లను తమ సీట్లవద్దకు వెళ్లవలసిందిగా శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ పి. అశోక గజపతిరాజు అభ్యర్థించారు. అయినా వారు అభ్యర్థనను త్రోసిపుచ్చి పోడియం వద్దనే కూర్చున్నారు)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు కొందరు షేమ్ షేమ్ అని అన్నారు)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్, ఇది ఎట్లా వుందంటే, స్పీకర్‌గారిని ఉద్దేశ్యపూర్వకంగా శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి, హోం మినిస్టరుగారు ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని అనుమానం కలుగుతోంది. మీరు చాలా సహనంతో ఈ సమస్య పరిష్కారం కావాలని చాలా ప్రయత్నం చేశారు. అందుకోసం తరువాత అంశం గురించి మావైపునుండి రవీంద్రారెడ్డిని పిలిచారు. అయితే ఇంతకుముందు చర్చ జరిగిన సమస్య పరిష్కారం కాలేదు. ఇద్దరు శాసనసభ్యులు అక్కడ బైఠాయించారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి చాలా అనుభవం కలవారు. వారు ఎప్పుడూ రూల్స్ కోట్‌చేసి, చాలా సందర్భాలలో శాసనసభ వ్యవహారాలు చర్చించేప్పుడు, అవసరం అయితే మామీద కొన్నికొన్నిసార్లు ప్రయోగం చేసిన సందర్భాలు ఎందుకు మర్చిపోయారో, ఎందుకు మెత్తబడ్డారో మాకు అర్థం కావడంలేదు. ఈ రెండు రోజులు శాసనసభ నడిపదానికి మీ ప్రభుత్వం తయారుగా లేక పోవడమా?

(అంతరాయం)

సమావేశానికి సహకరించడానికి మేము తయారుగా వున్నాము. రూల్స్ వున్నాయి. శాసనసభను ఏవిధంగా నడిపించాలో మంత్రిగారికి బాగా తెలుసు. మరి ఇక్కడ సీన్ చూస్తుంటే సభ్యులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అందువలన నేను మనవిచేసేది ఏమిటంటే ఈ సమస్య పరిష్కారం చేయండి. తరువాత అంశానికి రండి, ఇది ఇంపార్టెంట్ ఇస్యూ. వ్యవసాయదారులకు సంబంధించిన ఇస్యూ. అశోక్ గజపతిరాజుగారు పట్టించుకోవడం లేదు. హోం

మినిస్టరుగారు కూడా పట్టించుకోవడం లేదు. నాలుగురోజుల క్రితం ఏర్పడిన ప్రభుత్వం మీది. ఎందుకు మెత్తదనం చూపిస్తున్నారు? ఎందుకు ఊరుకుంటున్నారు? రెండు రోజుల సభా వ్యవహారాలు జరిపించడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? గతంలో ఇటువంటి సందర్భం వస్తే మీరు ఎంతో చాకచక్యంగా యాక్టు చేశారు. మిమ్మల్ని చూస్తుంటే మాకే జాలిగా వుంది. మీరు సభ నడపించడానికి తయారుగా వున్నారని మేము నమ్ముతున్నాము. మీరు రవీంద్రారెడ్డిగారిని అనుమతించారు గానీ సభ ఆర్డర్‌లో లేదు. మీరు వెంటనే సమస్య పరిష్కారం చేయండి. లేకపోతే చేతగాదు అని చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, నేను ఒకటి కోరుతున్నాను. కేవలం ప్రతిపక్షం చెబితే వారు ఏది డిమాండ్ చేస్తే అది ప్రభుత్వం అంగీకరించాలని లేదు. నా సహచర మంత్రి వర్యులు చెప్పినట్లు ప్రతిపక్షాలకు అడిగే అధికారం ఉంది. పరిపాలించేది, నిర్ణయం తీసు కొనేది ప్రభుత్వం మాత్రమే. ప్రభుత్వాన్ని సక్రమంగా నడపించవలసిన బాధ్యత అన్ని పక్షాలకు ఉంది. రెండు రోజుల ఎజెండాలోనూ మీరు కోరిన అంశాలు చేపట్టడం జరిగింది. దానిపై మీ అభిప్రాయం వ్యక్తపరచండి. ప్రభుత్వం ఏ విధంగా నడపాలో మాకు తెలియక కాదు. అందరినీ వెంట తీసుకోవాలనే అభిప్రాయంతో ప్రవర్తిస్తున్నాము తప్ప, దానిని మీరు అర్థం చేసుకోకపోతే ఎట్లా? రైతాంగానికి ఏది ఎప్పుడు చేయాలో ప్రభుత్వానికి తెలుసు. వారి సమస్యలను పరిష్కారం చేస్తాము. ఇప్పుడు జరుగుతున్న ఈ ఇస్యూమీద సమస్య పరిష్కారం చేయండి గానీ జుడిషియల్ ఎంక్వయిరీ కావాలని డిమాండ్ చేయడం సరైనది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):– అధ్యక్షా, విద్యాధరరావుగారు ఎందుకు లేచారు? ఏమి చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు మీ పర్మిషన్ అడిగారో, ఏమి చెప్ప దలుకున్నారో, ఏమి చెప్పాను అనుకొని కూర్చున్నారో మాకు అర్థంకావ్లేదు. నేను ఇప్పుడు చెప్పాను. గత శాసనసభలో కూడా చెప్పాను. అమెరికా ట్రైనింగ్‌కు నువ్వు వెళ్ళినా, ఐదేండ్లు మంత్రిగా వుంటావు, కనీసం సంవత్సరం అగ్రికల్చర్ మంత్రిగా వుంటే వెళ్ళిన ఖర్చు కలిసివస్తుంది అని చెప్పినా వినలేదు. టైమ్ వేస్టు చేయక సి.ఎం.గారిని పిలిచి పరిష్కారం చేయి నువ్వు లేవకు కూర్చో. పంచాయతీరాజ్ మంచి పోర్ట్‌ఫోలియే వచ్చింది. చాలా సంతోష పడుతున్నాను. అక్కడ గ్రామాలకు వెళ్ళి వాళ్ళకు మంచినీరు సప్లయి చేయి.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– అధ్యక్షా, ఇప్పటికి చాలా సమయం వేస్టు అయింది. అమానుల్లాఖాన్‌గారిని మాపార్టీ తరఫున రిక్వెస్టు చేస్తున్నాను. ముఖ్యమయిన సమస్యలు వుంటే దయచేసి స్పీకర్‌గారి ఛాంబర్‌లో కూర్చొని మాట్లాడుకొని పరిష్కారం చేసు కోండి. అధ్యక్షా, సభను ఆర్డర్‌లో వుంచడం మీమీద వుంది. ఏదన్నా నిర్ణయం తీసుకొని

సభను నడిపించండి. మీరు నిర్ణయం తీసుకొని సభను నడిపిస్తారా లేక వాయిదా వేస్తారా చెప్పండి. ఏమీ చెప్పకుండా టైమ్ వేస్ట్ చేస్తే చాలా ఇస్యూలు వున్నాయి. మీరు డైరెక్షన్ ఇచ్చి ఏదన్నా నిర్ణయం తీసుకోండి.

Mr. Deputy Speaker:- The House is adjourned for 15 minutes.

(The House then adjourned at 6.27 PM for 15 minutes)

(సా. 6.54 గం కు తిరిగి సభ సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(గౌరవ శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్ స్పీకర్ పోడియం నుంచి వచ్చి తమ తమ స్థానాలలో కూర్చున్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, జైళ్లలో ఉన్న రాజకీయ నాయకులను రిలీజ్ చేయడానికి రేపు డి.జి.పి.గారు శాసన సభ్యులతో కలిపి ఒక సమావేశం ఏర్పాటు చేయమని మీరు హోం మంత్రిగారికి ఒక డైరక్షన్ ఇవ్వండి.

**(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ వారు చెరకు రైతులకు బకాయిలను చెల్లించకుండుట గూర్చి.**

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- 1977వ సంవత్సరంలో కడప జిల్లాలో 1,62,500 టన్నుల సామర్థ్యం గల చక్కెర ఫ్యాక్టరీ సహకారరంగంలో స్థాపించడం జరిగింది. 1977వ సంవత్సరం నుంచి ఇంతవరకు ఒకసారి మాత్రమే క్రషింగ్ జరగలేదు. మిగతా ప్రతి సంవత్సరం క్రషింగ్ జరుగుతూ వచ్చింది. ఒకసారి 'కేన్' లేక క్రషింగ్ జరగలేదు. నేను ఎక్కువ సమయాన్ని తీసుకోకుండా దీని గురించి చెబుతాను.

గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ షుగర్ ఫ్యాక్టరీలకు నష్టాలు వస్తున్నాయో, వాటిని ప్రైవేటుపరం చేయాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పుడు తెలుగు దేశం పార్టీ ప్రతిపక్షంలో ఉంది. ఆ నిర్ణయం తీసుకున్నప్పుడు సమావేశానికి వారు కూడా వచ్చారు. కాని దానిని ఇంతవరకు ఆచరణలో పెట్టలేదు. ఏది ఏమైనా, 1994-95లో ఆ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన శాసనసభ్యులము అందరమూ కలిసి ...

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి – అధ్యక్షా, నేను ఇంతకు ముందే గౌరవ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశాను. బి.జె.పి. , ఎం.బి.టి. ఎం.ఐ.ఎం. పార్టీలకు చెందిన శాసన సభ్యులపై ఉన్న కేసులను రిలీజ్ చేయమని అన్నారు. 2 రోజులు టైమ్ ఇవ్వండి, డి జి.పి గారితో డిస్కస్ చేసి నిర్ణయం తీసుకుంటాము. హైదరాబాదు పట్టణంలో మత సామరస్యం కాపాడడానికి మీరు పూర్తిగా సహకరించాలని నేను కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మనం ఇప్పటికే చాలా కాలం వృధా చేశాము. మళ్లీ నేను వృదా చెయదలచుకోలేదు. మా కడప జిల్లా షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన రైతుల సమస్య ఇది–ఇది చాలా బర్నింగ్ ప్రాబ్లమ్. రాజకీయాలకు అతీతంగా, పట్టుదలకు పోకుండా ప్రభుత్వం కూడా స్పందించాలి. రైతులు కడప సహకార చక్కెర ఫ్యాక్టరీకి చెరకు సప్లయి చేశారు. సప్లయి చేసిన రైతులకు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. మొత్తం దాదాపు రు. 1,31,00,000 రైతులకు బకాయిలు ఉన్నాయి. ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేదు. 1977 లో స్థాపించబడి ఎన్నో ఒడిదుడుకులకు లోనై ఫ్యాక్టరీని నడిపించడం జరిగింది. 1994–95 క్రషింగ్ సీజన్ వచ్చింది. మేము శాసనసభ్యులము, రైతులు కలసి 'అయ్యా, ఈ షుగర్ ఫ్యాక్టరీని మీరు ఆడించడంవల్ల రూ.2.00 కోట్లు నష్టం వస్తుంది, చెరకును నంద్యాల షుగర్ ఫ్యాక్టరీకి తీసుకువెళ్లడానికి మీరు రైతులకు పర్మిషన్ ఇవ్వండి" అని రిక్వస్టు చేశాము. సహకార చక్కెర కర్మాగారం ఇటువంటి సంక్షోభంలో ఉన్నప్పుడు తమ పరిధిలో ఉన్న చెరకును బయటకు తీసుకు వెళ్లడానికి ఆ ఫ్యాక్టరీ వారు రైతులకు పర్మిషన్ ఇవ్వాలి. దీనికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వు కూడా ఉంది. పర్మిషన్ ఇవ్వమంటే అధికారులు తిరస్కరించారు. మేము ఫ్యాక్టరీని నడుపుతున్నాము, లాసులు వచ్చినా ఫరవాలేదు, ప్రభుత్వం అనుమతించిందని క్రష్ చేయడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, ఏప్రిల్ 22 వరకు కొంత మంది రైతులకు కొంత డబ్బులు పే చేశారు. 22వ తారీఖు తరువాత టన్నుకు ఒక్క రూపాయి కూడా పే చేయలేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:– అధ్యక్షా, మత కల్లోలాల విషయం మాట్లాడినా మంత్రులెవరూ సీరియస్‌గా పట్టించుకోలేదు, రైతుల విషయం మాట్లాడినప్పుడు కూడా సరిగా వినడంలేదు.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, విద్యాధరరావుగారికి ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. The statement given by the government is far from

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ వారు చెరకు రైతులకు బకాయిలను చెల్లించకుండుట గూర్చి.

the truth. అసలు ఆ స్టేట్‌మెంట్‌లో ఏమి ఇచ్చారో, ఆ సమస్య గురించి మీకు తెలుసా లేక అధికారులు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారా అనేది నాకు అర్థం కావడంలేదు. క్రషింగ్ జరిగింది. జరిగిన తరువాత రైతులకు డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉందా లేదా? ఏప్రిల్ 22 వరకు పార్శియల్‌గా డబ్బు ఇచ్చారు. 22వ తారీఖు తరువాత రైతులకు ఒక్క టన్నుకూ డబ్బులు ఇవ్వలేదు. ఈ సమస్యను ఈ అసెంబ్లీ సమావేశాలలోనే 304 క్రింద రెయిజ్ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు అది చర్చకు రాలేదు.

7.00 నేను, కడప ఎం.ఎల్.ఎ. వరదరాజులురెడ్డిగారు కలిసి అప్పటి ముఖ్యమంత్రి రా.. రామారావుగారిని కలిసాము. మా బాధలన్నీ చెప్పుకున్నాము. పరిస్థితి చెప్పాము. ఎవరూ స్పందించలేదు. నేను కోరేదేమంటే, ఈ ఫ్యాక్టరీ (1994-95 సీజన్‌కి) నడిపే విషయంలో ఎందుకు తప్పులు జరిగాయి. షేర్ హోల్డర్స్ అభీష్టానికి వ్యతిరేకంగా షుగర్ ఫ్యాక్టరీని ఆడించారు. నష్టాలు వచ్చాయి, రైతులకు డబ్బులు ఇవ్వలేదు. ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడం లేదు. ఇప్పుడు లే-ఆఫ్ చేశారు. అస్తవ్యస్థ పరిస్థితులు ఏర్పడినాయి. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో రైతులకు రు. 1,31,00,000/- బకాయి ఉంది. ఉద్యోగస్తులకు బకాయిలు ఇవ్వాలని ఉంది. ఈ ఫ్యాక్టరీ ఉంటుందా లేదా అనే దాని మీద వారి స్టేట్‌మెంట్ - as a matter of policy the government is seriously examining the future strategy for cooperative sugar factories keeping in view the financial performance, overall dues and also with reference to the recommendations of the high level committee chaired by Sri K. Subrahmanyam అంటున్నారు. డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం రిపోర్టు ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారో, ఎప్పుడు రైతులకు డబ్బులు ఇస్తారో నాకు అర్థం కావడం లేదు. నేను మూడు ప్రశ్నలు అడగదలచాను. (1) ఎప్పటిలోపు రైతులకు బకాయిలు చెల్లిస్తారు (2) ఈ ఫ్యాక్టరీ లే-ఆఫ్ చేయడంవల్ల లాభ నష్టాలు బేరీజు వేసుకొని చేశారా? (3) ఇంకో కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లే-ఆఫ్ చేశారు, దాని మీద హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. 50 శాతం ఉద్యోగస్తుల జీతాలకు ఇవ్వమని ఇంటరిమ్ ఆర్డర్ వచ్చింది. అలా ఇచ్చినప్పుడు లే-ఆఫ్ చేయడం వల్ల ఉపయోగం ఉందా, లేదా. ఈ ఫ్యాక్టరీని తిరిగి ఈ సంవత్సరం ఆడిస్తారా లేదా, ఈ సీజన్ అంటే 1995-96కి చెరకు వేసిన రైతుల పరిస్థితి ఏమిటి? ఈ ప్రశ్నలకు జవాబు కావాలని తమ ద్వారా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రజా సమస్యల మీద స్పందిస్తాను, ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటాను, క్లియర్-కట్ పాలసీస్ ఉన్నాయని చెబుతున్నారు. దయచేసి కనీసం ఈ ఒక్క ఫ్యాక్టరీ మీద క్లియర్ స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. Let them make a clear statement so that atleast right signal will go to the people. నా ఆవేదనను వ్యక్తపరుస్తున్నాను. ఈ షుగర్ ఫ్యాక్టరీని ఆడిస్తున్నారా లేదా లేదంటే ఈ షుగర్ కేన్ ఎక్కడికి ట్రాన్స్‌ఫోర్టు చేస్తారు? ప్రభుత్వ పాలసీ ఏమిటి అనేది

నిర్ణయించాలి ఎందుకంటే మినిస్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ వేగ్‌గా ఉంది. కాంట్రాడిక్టరీగా ఉంది ఏదో బ్రీఫ్ హిస్టరీ చెప్పారు. డబ్బులు ఎవరు ఇస్తారు. ఈ ఫ్యాక్టరీ భవిష్యత్తు, ప్రభుత్వ పాలసీ గురించి ఎక్కడా చెప్పలేదు. దయచేసి క్లియర్ స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఎంత లోపు రైతుల బకాయిలు చెల్లిస్తారు ఉద్యోగస్తుల బకాయిలు చెల్లిస్తారో తెలపమనండి. ఈ ఫ్యాక్టరీ భవిష్యత్తు ఏమిటో చెప్పమనండి, ప్రైవేట్ పరం చేస్తారా లేదా సహకార రంగంలో దీనిని నడిపిస్తారా? ఏమి చేస్తారో చెప్పమనండి గత అసెంబ్లీ సమావేశంలో ప్రైవేట్ పార్టిసిపేషన్ ఇన్ కో-ఆపరేటివ్ షుగర్స్ అండ్ స్పిన్నింగ్ మిల్స్ అనే బిల్లును పాస్ చేసుకున్నాము. ఆ బిల్లు ఏమి అయ్యిందో తెలియడం లేదు. వీటన్నింటినీ ఇలాగే ఉంచుకొని మనం ఖచ్చితమయిన నిర్ణయం తీసుకోకుండా రైతులకు ఇబ్బందిపెట్టే నిర్ణయం తీసుకోకూడదని మనవిచేస్తున్నాను Let the Government come out clearly when they are going to pay dues to the farmers and wages to the employees and what is the fate of the sugar factory. మంత్రిగారు జవాబు చెప్పిన తరువాత నేను క్లారిఫికేషన్ అడుగుతాను

శ్రీ. కె రామకృష్ణ (అనంతపురం).- అధ్యక్షా, ఈ కడప సహకార చక్కెర ఫ్యాక్టరీకి సంబంధించినంతవరకు మొదటినుండి పూర్తి సామర్థ్యంతో అది నడవడం లేదు. 1,62,000 మెట్రిక్ టన్నుల చెరకు అవసరమయితే 38 శాతం సామర్థ్యం మాత్రమే వినియోగిస్తున్నారని చెబుతున్నారు 1994-95 సంవత్సరంలో 75,000 మెట్రిక్ టన్నుల షుగర్‌కేన్ మాత్రం అక్కడ వినియోగించడం జరిగిందని చెబుతున్నారు. దీని ఫలితంగా 195 లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని చెబుతున్నారు ఇంతకుముందు గౌరవ శాసనసభ్యులు రవీంద్రారెడ్డిగారు రైతుల గురించి మాట్లాడడం జరిగింది. రు. 1,30,000.00 వరకు వారికి బకాయిలు ఉన్నాయి. అంతేకాకుండా వందలాదిమంది కార్మికులు ఏప్రిల్ నెల నుండి జీతాలు లేక వేధన పడినారు. ఈ రోజు కడప పట్టణంలో వందలాది వర్కర్స్ సంఘీభావంగా ధర్నాచేస్తున్నారు. జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడం లేదో తెలియడం లేదు. విచారంగా ఉంది. ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో రిటైర్డ్ ఐ.ఏ ఎస్. అధికారి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ఉన్నతస్థాయి సంఘం సిఫారసు అనుసరించి ఈ ఫ్యాక్టరీ భవిష్యత్తు కార్యక్రమం గురించి ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని వ్రాశారు సుబ్రహ్మణ్యం కమిటీ సిఫారసు అంటే చక్కెర ఫ్యాక్టరీని మూసి వేస్తారనే అనుమానం మాకు ఉంది. ఎందుకంటే ఈ రోజు గుంతకల్ స్పిన్నింగ్ మిల్ సహకార రంగంలో ఉంది. 4 సంవత్సరాలుగా మూత పడి ఉంది. తెలుగుదేశం పార్టీవారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాతో కలిసి దాన్ని తెరవవలసిందిగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. వారు అధికారంలోకి వచ్చి ఈనాటికి 8 నెలలు గడిచినా ఇంతవరకూ తెరిపించలేదు. దానిలాగా దీనిని కూడా మూసి వేస్తారనే అనుమానం మాకు కలుగుతోంది. ఈ బకాయిలన్నీ చెల్లించాలి. సహకార రంగంలో 1977

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ వారు
చెరకు రైతులకు బకాయిలను చెల్లించకుండుట
గూర్చి.

నుండి నడుస్తున్న సహకార చక్కెర ఫ్యాక్టరీని నడపించడానికి ఎఫిషియంట్ ఐ.ఏ.ఎస్. అధికారిని సమర్థుడు. నిజాయితీపరుడయిన వారిని నియమించి నడిపించవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. సుబ్రహ్మణ్యం కమిటీ సిఫారసులు అన్నీ ఆలోచించి అడుగు వేస్తామని అన్నారు, కాని ఇక్కడ ఇచ్చిన నోట్‌లో వివరంగా పరిశీలిస్తాము అని అన్నారు. అంటే దాదాపు రు. 190 లక్షల నష్టం ఉంది కాబట్టి దీనిని మూసివేస్తామని రికమెండ్ చేసే ప్రమాదం ఉంది. సహకార రంగంలో ఉన్నవాటికి నష్టం కలుగకుండా ఉండాలంటే చిత్తశుద్ధిగల అధికారులను అక్కడ ఎం.డి.లుగా నియమించి వాటిని నడిపింపవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. వెంటనే రైతుల, ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కోరుతున్నాను. వర్కర్స్ అంతా వీధిపాలయినారు. వారు కలెక్టర్ ఆఫీసువద్ద ధర్నాలు చేస్తున్నారు. ఈ బాధ్యత అంతా ప్రభుత్వం తీసుకొని న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఖలీల్ భాషాగారూ, మాట్లాడండి.

(అంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మా బాధలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఎక్కువ చర్చకన్నా ప్రభుత్వం ఏమి చేస్తుంది అనేది చెప్పమనండి. ఇచ్చిన క్లారిఫికేషన్‌లో there is no mention about the payment of dues to the farmers and payment of wages to the employeesసుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్ట్ ఇంప్లిమెంట్ ఎప్పుడు చేస్తారో చెప్పమనండి. రైతులు ఈ రోజో రేపో చనిపోయే పరిస్థితిలో ఉన్నారు. దయచేసి దీనిమీద ప్రభుత్వం ఏమి చెబుతుందో చెప్పమనండి. దాని తరువాత కావలసి ఉంటే క్లారిఫికేషన్స్ అడగమనండి దయచేసి చర్చను ప్రొలాంగ్ చేయకుండా రైతుల ప్రాణాలను కాపాడమనండి.

7.10 రా. శ్రీ ఎస్.ఎ. ఖలీల్ భాషా (కడప):- కడప సహకార చక్కెర ఫ్యాక్టరీ సహకార రంగంలో 1977వ సంవత్సరంలో స్థాపించబడింది.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఎవరిని మాట్లాడించినా మాకు అభ్యంతరం లేదు. 304 నిబంధన ప్రకారం ఇచ్చే నోటీస్‌కి ఎవరైతే పేర్లు ఇస్తారో వారి పేర్లే మీ దగ్గరకు వస్తాయి. వారినే మాట్లాడించాలి. ప్రస్తుతం మీరు పాటిస్తున్న ఆనవాయితీ (నోటీస్‌లో పేర్లు లేని వారిని) భవిష్యత్తులో కూడా పాటించాల్సి ఉంటుంది. ఏ సమస్యపై సభ్యులు శ్రీ రవీంద్రారెడ్డిగారు నోటీస్ ఇచ్చారో దానిపై మంత్రిగారి దగ్గర నుంచి

సమాధానం రానీయండి. ప్రభుత్వపక్షంలో ఉన్న శాసనసభ్యుడు మాట్లాడితే ఏమౌతుంది. ప్రతిపక్షం వైపే మాట్లాడతారు.

(అంతరాయం)

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మా బాధ అర్థము చేసుకోండి. గతంలో ముఖ్యమంత్రిగారు కర్షకపరిషత్ ఛైర్మన్‌గా పనిచేశారు. వారికి కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీల పరిస్థితులన్నీ బాగా తెలుసు. కాబట్టి ఈ షుగర్ ఫ్యాక్టరీ విషయమై ఒక స్టేట్‌మెంట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, సభ్యులు శ్రీ రవీంద్రారెడ్డిగారికి మరియు ఇతర సభ్యులందరికీ ఈ విషయాలన్నీ బాగా తెలుసు. కడప జిల్లాలోని వారందరికీ అవగాహన ఉంది. కడప షుగర్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ గవర్నమెంటు ఉన్నప్పటినుంచి సిక్‌లో ఉంది. ఈ రోజు 16 కోట్ల 50 లక్షల రూపాయల నష్టంతో నడుస్తోంది. గత సంవత్సరంలో రెండుకోట్ల రూపాయల నష్టం వచ్చింది. నేటివరకు రైతులకు ఇవ్వవలసినది ఒక కోటి 30 లక్షల రూపాయలు. ఈ డబ్బు చెల్లించినప్పటికీ మళ్లీ కేన్ వేస్తారన్న నమ్మకం లేదు. కె.సి.కెనాల్‌కి టేల్ ఎండ్ ప్రాబ్లం ఉంది. ఇన్ని సమస్యలు ఉన్నాయి. ఇదే కాకుండా పాలకొల్లు,గురజాల, కడప ఈ మూడు చాలా 'బ్యాడ్' కండిషన్‌లో ఉన్నాయి. మిగిలినవి అన్నీ 'గుడ్' కండిషన్‌లో ఉన్నాయని చెప్పడం లేదు. కానీ ఈ మూడు చాలా బ్యాడ్ కండిషన్‌లో ఉన్నాయని తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా 'డెయిరీ' పరిశ్రమ గురించి ఆలోచిస్తే ఒక చోట రైతుకి ఇస్తే అన్ని చోట్లా రైతులకు ఇవ్వాల్సి వస్తుంది. అందువల్లనే కో–ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, డెయిరీ, స్పిన్‌ఫెడ్ ఇవన్నీ చాలా ఉన్నాయి. నేను ఓపెన్‌మైండ్‌తో ఉన్నాను. సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు ఇచ్చారు. మేమందరము క్యాబినేట్‌లో డిస్కస్ చేస్తున్నాము. అవసరమైతే ఒక క్యాబినెట్ సబ్ కమిటీని కానిస్టిట్యూట్ చేసి ఏవైతే గవర్నమెంటు రివ్యూ చేయడానికి అవకాశం ఉంటుందో వాటి గురించి ఆలోచిస్తాము. ఏవైతే రివ్యూ చేయలేమో, హ్యూజ్ లాసెస్ వస్తున్నాయో వాటన్నిటి గురించి మీతో ఆలోచించి ఒక డెసిషన్ తీసుకొంటామని తెలియజేస్తున్నాను. మీ అందరితో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం కనుక్కొంటామని తెలియజేస్తున్నాను.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అన్నీ వాస్తవమైన విషయాలే చెప్పారు. నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కడప చక్కెర ఫ్యాక్టరీ గురించి నాకు బాగా తెలుసు. ఎన్ని అవకతవకలు జరిగాయన్న చర్చలోకి నేను పోవడం లేదు. మీరు ఏదో క్యాబినేట్ డెసిషన్ తీసుకొనే వరకు రైతులను ఆగమనడం న్యాయం కాదు. ఈ ఫ్యాక్టరీకి రెండు కోట్ల రూపాయల వరకు నష్టం వస్తోంది. మీరు ఆడించ వద్దు, మేము నంద్యాలకు తోలుకొంటామని మేనేజ్‌మెంట్‌ని రిక్వెస్టు చేసుకొన్నాము.

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ వారు
చెరకు రైతులకు బకాయిలను చెల్లించకుండుట
గూర్చి.

కనీసం షుగర్ కంట్రోల్ ఆర్డర్ రిలాక్స్ చేయండని, మాకు పర్మిషన్ ఇవ్వండని మేము రిక్వెస్ట్ చేసినప్పటికీ అప్పటి ఎం.డి. యాజమాన్యం ఖాతరు చేయలేదు. ఇప్పుడు సుబ్రహ్మణ్యం కమిటీ అనే, ఇంకోటని తప్పించుకోవద్దు. ఇప్పటికైనా ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వండి. ఏప్రియల్ ఒకటి నుంచి వారికి కట్టిన కూలీ ఇవ్వలేదు. డబ్బు ఇవ్వకుండా సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్ట్‌తో ఏదో చేస్తామంటే బాగుండదు. దయచేసి రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే ఇప్పించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను సుబ్రహ్మణ్యం కమిటీతో లింక్ పెట్టడం లేదు. ఒక చోట ఇస్తే అన్నిచోట్లా ఇవ్వాల్సి ఉంటుంది. కడప షుగర్ ఫ్యాక్టరీకి ఒక కోటి 30 లక్షల బకాయిలు ఉన్నాయి. అదే మాదిరిగా మరికొన్ని షుగర్ ఫ్యాక్టరీలు, డెయిరీలు ఉన్నాయి. చాలా పెవీగా బకాయిలు ఉన్నాయి. ఇవన్నీ క్లియర్ చేయాలి కాబట్టి రేపు మిమ్మలను పిలుస్తాను. మనం మాట్లాడుకొని ఏదో ఒక పరిష్కారం చేద్దాము.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ముఖ్యమంత్రిగారు రేపు మీటింగ్ పెడతాం అంటున్నారు, బాగానే ఉంది. షుగర్ ఫ్యాక్టరీలు, పాల ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్స్ అన్నిటినీ కలిపితే ఈ రైతులకు డబ్బు రాదు. దయచేసి షుగర్ ఫ్యాక్టరీల వారికి పర్చేజ్ టాక్స్ పెంచినప్పుడు దేర్ ఈజ్ ఎ ప్రొవిజన్ సెవన్ టు ఎయిట్ పర్సెంట్. ఆ డబ్బు రెండు కోట్ల వరకు ఉంటుంది. గతంలో కూడా మంత్రులను, ముఖ్యమంత్రులను కలిసి, కలిసి, రైతులు విసుగెత్తారు. ఆ ఫైల్ రెడీగా ఉంది. ఆ అమౌంట్ రిలీజ్ చేయండి. దయచేసి వారి బాధను అర్థము చేసుకోండి. కనీసం ఈ షుగర్ ఫ్యాక్టరీ కోసం అయినా ఉన్న ఈ ఫైల్‌ని రిలీజ్ చేయాలని కోరుతున్నాను. రేపు మీరు ఏర్పాటు చేయబోయే మీటంగ్‌లో సలహాలు ఇస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మా సభ్యులు కూడా ఇదే విషయం చెప్పారు. మొత్తం మీద ఒకటొకటిగా తీసుకొని, మూడు షుగర్ ఫ్యాక్టరీలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీని విషయంలో పర్మనెంట్ సొల్యూషన్ ఆలోచించాల్సి ఉంది. మీరంతా సజెషన్స్ ఇవ్వండి. ఏ మాదిరిగా చేయాలంటే ఆ విధంగా చేద్దాము.

శ్రీ ఎస్. వరదరాజుల రెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాతో మాట్లాడతాం అన్నారు, బాగానే ఉంది. ఈ ఫ్యాక్టరీల అభివృద్ధి గురించి ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొన్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ రైతులకు చెల్లించాల్సిన బకాయిలు మాత్రం ముఖ్యంగా చెల్లించాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు బకాయిలు ఉన్న రైతులకు వెంటనే చెల్లిస్తామని ప్రకటించాలి. దాని గురించి పాలసీ తీసుకోవడం ఏమీ లేదు. రైతులు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉన్నారు. ఒక సంవత్సరకాలం

రైతులు ప్పైరుని సాకి, పెట్టుబడి పెట్టి చెరకు అమ్ముకొని ఇంతవరకు సొమ్ము రాలేదంటే రైతులలో ఎంత దీనావస్థ పరిస్థితులు ఉన్నాయో అర్థమౌతుంది వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తానని వెంటనే ఈ సభలో ఎనౌన్స్ చేయాలని కోర్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఖాయిలా పడిన పరిశ్రమల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నిజమే పరిష్కారం చేయండి. చెరకు పండించే రైతులు చాలా బాధ పడుతున్నారు. ఫ్యాక్టరీలను నడిపించడానికి, పునర్జీవింప చేయడానికి కల అవకాశాలన్నీ ఎగ్జాస్ట్ అయిన తరువాత అసంభవమైతే చేస్తామన్నారు. చేయండి. మా సహకారం ఉంటుంది. కానీ రైతులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తుందని మీరు అస్యూరెన్స్ ఇవ్వాలి. అప్పుడే రైతులకు సంతృప్తి కల్గుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రాజేశ్వరరావుగారు చెప్పిన విషయం బాగానే ఉంది. అందుకని రేపు మీటింగ్ ఏర్పాటు చేస్తాను. రైతులకు బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం వెనుకకు పోవడం లేదు. బకాయిలు ప్రభుత్వం చేసినవి కావు సహకార చక్కెర కర్మాగారాలు సరిగా రన్ కాకపోవడం వల్ల బకాయిలు పడ్డాయి. ఒక షుగర్ ఫ్యాక్టరీనే కాదు, చాలా ఉన్నాయి. మేము కూడా చాలా కీన్‌గా ఉన్నాము. మనకు ఉన్న డబ్బులను అన్ని విధాల సర్దుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయం గుర్తుంచుకోవాలి. మాకు ఏదో చిత్తశుద్ధి లేదని మీరు మాట్లాడకూడదు. నేను మీతో మాట్లాడి ఏ విధంగా సమస్య పరిష్కారం చేయాలా అని సిన్సియర్‌గా ఉన్నాను. మేము తప్పక చేస్తాము

7 20 రా. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. మమ్ములను పిలిపించి ఏదో మాట్లాడుతామని. పాల ఉత్పత్తిదారులకు కూడా..

(అంతరాయం)

అధ్యక్షా, ప్రభుత్వం అన్నది కంటిన్యూవస్‌గా ఉంటుంది. అయితే ఆయన మా అందరి సలహాలను తీసుకుంటామంటున్నారు. అయినా అసెంబ్లీలో 304 యిచ్చిన తరువాత మేమందరం యిచ్చిన సలహాలు వున్నాయి. అక్కడ కడప జిల్లాలో చెఱకు రైతులకు చాలా బాకీలు చెల్లించాల్సినవి వున్నాయి వీటిని మీరు చెల్లించండి అంటే మళ్ళీ మళ్ళీ మాట్లాడుతాము అనడం సమంజసం కాదు. పాల ఉత్పత్తిదారులకు కూడా బకాయీలు చెల్లించవలసినవి ఉన్నాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు యిక్కడ వున్నప్పుడు 12 కోట్లో, 14 కోట్లో రూపాయలు రైతులకు యివ్వాల్సివుందని మేము రోజూ

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ వారు
చెరకు రైతులకు బకాయిలను చెల్లించకుండుట
గూర్చి.

యాజిటేట్ చేసేవారం, అయినా మీరు ఒక్క పైస కూడా యివ్వలేదు. వాస్తవం ఆలోచిస్తే ప్రభుత్వం చాలా యిబ్బందుల్లో ఉంది. అయినా నేను ప్రభుత్వానికి వచ్చి 12 రోజులయింది. ఇంతలోనే యివ్వలేదంటూ ఏవేవో అంటే ఎలా? కానీ ఒక విషయం ఈ రోజు మొత్తం షుగర్ ఫ్యాక్టరీలకు కాకపోయినా, 2 షుగర్ ఫ్యాక్టరీలకు అయినా మనం పే చేయవలసి ఉంది. అందులో ఒకటి కడప షుగర్ ఫ్యాక్టరీ. దానికి 1.30 కోట్ల రూపాయలు, రెండోది గురజాల దానికి 15 లక్షల రూపాయల బకాయి పడ్డాము. మొత్తం కోటి 45 లక్షల రూపాయలు. వాటిని పే చేయాలని మేము డిసైడ్ చేశాము. మేము పే చేస్తున్నామని, తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, . .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జనార్ధన్‌రెడ్డిగారూ, అవసరం లేదు.

(అంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా మంచి పని చేశారు. వాళ్ళ మామ చేయలేని పని వారు చేశారు. అందుకు మా కృతజ్ఞతలు. రైతుల ధన్యవాదాలు కూడా వారి తరఫున నేను తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సభ రేపు ఉదయం 8.30లకు వాయిదా వేస్తున్నాను.

(రాత్రి 7.24 నిముషములకు సభ మరునాడు ఉదయం 8.30 ని.లకు

పేజి·నెం·

5· సభా కార్యక్రమము .. 135

6· సభా సమక్షములో ఉంచిన పత్రాలు .. 145

7· ప్రభుత్వ బిల్లులు: .. 145

1· 1995, ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధం (సవరణ) బిల్లు·
(ప్రవేశపెట్టబడినది)

2· 1995, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (మూడవ సవరణ) బిల్లు
(ప్రవేశపెట్టబడినది)

8· అర్జీల సమర్పణ .. 146

9· రూలు – 304 క్రింది సభ దృష్టికి తెచ్చిన విషయములు: .. 147

1· హైదరాబాద్ నగరంలో 8–9–1995 తేదీ నుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం·ఎల్·ఎ·లను అరెస్టు చేయుటను గూర్చి·

10· ప్రకటనలు: .. 194

1· ఎమినిటీస్ కమిటీ ఏర్పాటు .. 194

2· శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను రికార్డునుంచి తొలగించుట

11· రూలు – 304 క్రింద సభ దృష్టికి తెచ్చిన విషయములు: .. 195

1· హైదరాబాద్ నగరంలో 8–9–1995 తేదీ నుండి సంభవించిన అవాంఛనీయ సంఘటనలను గూర్చి, ఎం·ఎల్·ఏ·లను అరెస్టు చేయుటను గూర్చి·

2· కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్‌వారు చెరకు రైతులకు బకాయిలను చెల్లించకుండుట గూర్చి·